RNI No.: TELTEL2015/62825

# తెలంగాణ సేన

TELANGANA SENA TELUGU DAILY

తెలుగు దినపత్రిక

విలేకరులు కావలెను

తెలంగాణ,ఆంధ్రప్రదేశ్ రాష్ట్రాలలో

తెలంగాణ సేన దినపత్రికలో పనిచేయుటకు

విలేకరులు కావలెను

జిల్లా రిపోర్టర్ లు, నియోజకవర్గ రిపోర్టర్ లు, మార్కెటింగ్ ఎగ్జిక్యూటివ్ లు కావలెను.

9959236324 9951247932

PUBLISHED FROM : HYDERABAD సంపుటి : 10 సంచిక : 251 గురువారం 10 - 04 - 2025 ఎడిటర్ : బొమ్మరబోయున వెంకన్న ముదిరాజ్ అసోసియేట్ ఎడిటర్ : కే రాజేంద్ర ప్రసాద్ పేజీలు : 08 వెల : 2 రూ/-

## 'కేసీఆర్‌ది సాగు భాష.. రేవంత్‌ది చావు భాష'



- దేవుని మీద ఒట్టు పెట్టి.. దేవుణ్నే మోసం చేసిన ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి
- ఎల్కతుర్తిలో నిర్వహించనున్న బీఆర్ఎస్ రజతోత్సవ సభను విజయవంతం చేయాల
- సంగారెడ్డిలో బీఆర్ఎస్ కార్యకర్తలకు హరీష్ రావు

## తెలంగాణలో బీజేపీని అధికారంలోకి రానివ్వం



- భారత దేశంలో బ్రిటిషర్ల కంటే బీజేపీ నాయకులు ప్రమాదం
- అహ్మదాబాద్ ఏఐసీసీ విస్తృత స్థాయి సమావేశంలో సీఎం రేవంత్ రెడ్డి ప్రసంగం
- తెలంగాణలో బీజేపీని అడ్డుకునేందుకు, ఆ పార్టీని ఓడించే బాధ్యతను ప్రతి కాంగ్రెస్ కార్యకర్త తీసుకోవాలి

## ఏపీ సీఎం అమరావతిలో కొత్త ఇల్లు

- భూమి పూజ చేసిన ఏపీ సీఎం చంద్రబాబు
- ఏపీ సీఎం, తెలుగుదేశం పార్టీ అధినేత చంద్రబాబు అమరావతిలో సొంతింటి నిర్మాణానికి సిద్ధమయ్యారు



## దెబ్బకు దెబ్బ కొట్టిన చైనా.. అగ్రరాజ్యంతో ఢీ అంటే ఢీ.



అసలు తగ్గేదే లేదంటూ అగ్ర రాజ్యంకు షాకు మీద షాకులిస్తోంది డ్రాగన్ కంట్రీ చైనా నువ్వెంతంటే, నువ్వెంతంటూ అమెరికా, చైనాలు ట్రేడ్ టారిఫ్స్ పోటీ పోటీ

అమెరికా 104 శాతం సుంకం విధించగా, అమెరికా ఉత్పత్తులపై చైనా 84 శాతం సుంకం

## రాష్ట్రంలో ఆక్వా కల్చర్ అడ్వైజరీ కమిటీ ఏర్పాటు






## పన్ను ఎగవేతకు ఏఐతో చెక్ పెట్టండి

- రాష్ట్రంలో సంక్షేమం- అభివృద్ధి కార్యక్రమాలు చేపట్టేలా సొంతంగా ఆదాయం
- తప్పనిసరిగా జీఎస్టీ రిజిస్ట్రేషన్ చేసుకున్న వారికే ప్రభుత్వం ఎటువంటి ఆమోదాలైనా
- రాష్ట్ర సొంత ఆదాయ వనరులు పెరిగితేనే అసలైన వృద్ధి
- ఆదాయార్జన శాఖలపై ముఖ్యమంత్రి చంద్రబాబు సమీక్ష

## తిరుపతి-పాకాల-కాట్పాడి రైల్వే డబ్లింగ్ పనులు



- కేంద్ర కేబినెట్ ఆమోదం
- తిరుపతి నుంచి కాట్పాడి వరకు రూ.1,332 కోట్లతో డబ్లింగ్ పనులు
- తిరుపతి-పాకాల-కాట్పాడి డబ్లింగ్ పనులతో 35 లక్షల పనిదినాలు కల్పన
- 400 గ్రామాల్లోని 14 లక్షల మంది జనాభా లబ్ధి

తిరుపతి-పాకాల-కాట్పాడి మధ్య 104 కిలోమీటర్ల మేర డబ్లింగ్ పనులకు కేంద్ర కేబినెట్ ఆమోదం తెలిపింది. దీనికి సంబంధించిన వివరాలను కేంద్ర రైల్వే శాఖ మంత్రి అశ్వినీ వైష్ణవ్ వెల్లడించారు. రూ.1332 కోట్లతో ఈ పనులు చేపట్టనున్నట్లు చెప్పారు. దిల్లీలో ఏర్పాటు చేసిన ఓ మీడియా సమావేశంలో ఆయన పాల్గొని మాట్లాడారు.తిరుపతి-పాకాల-కాట్పాడి డబ్లింగ్ పనులతో 35 లక్షల పనిదినాలు కల్పించే అవకాశం ఉందని అశ్వినీ వైష్ణవ్ తెలిపారు. ఈ పనుల ద్వారా 400 గ్రామాల్లోని 14 లక్షల మంది జనాభా లబ్ధి పొందుతారని చెప్పారు. మరోవైపు పర్యాటకంగా ఎంతో అభివృద్ధి జరిగేందుకు ఆస్కారం ఉంటుందన్నారు. లక్షల సంఖ్యలో సందర్శకులు వస్తారని పేర్కొన్నారు. ఈ డబ్లింగ్ ప్రాంతంలోనే తిరుపతి, శ్రీకాళహస్తి, చంద్రగిరి కోట ఉన్నాయని ఆయన వివరించారు.'అదేవిధంగా తిరుపతి, వెల్లూరు ప్రాంతాలు వైద్య, విద్య హబ్‌లుగా ఉన్నాయి. ఈ ప్రాజెక్టు ద్వారా రాయలసీమ రీజియన్‌కు లబ్ధి చేకూరుతుంది. ఎలక్ట్రానిక్స్, సిమెంట్, స్టీల్ తయారీ కంపెనీలు లబ్ధి పొందనున్నాయి. - మిగతా 2 లో

# మొదటిపేజీ తరువాయి

## తిరుపతి-పాకాల-కాట్పాడి రైల్వే డబ్లింగ్ పనులు



ప్రాజెక్టు ద్వారా చిత్తూరు, తిరుపతి, వెల్లూరు జిల్లాకు లబ్ధి చేకూరుతుంది. ఇందులో భాగంగా 17 మేజర్, 327 మైనర్ వంతెనలు వస్తున్నాయి. అదేవిధంగా 7 పైవంతెనలు, 30 అండర్ పాస్ బ్రిడ్జిలు రానున్నాయని' అశ్వినీ వైష్ణవ్ పేర్కొన్నారు.తద్వారా 104 కిలోమీటర్ల మార్గం రోడ్డుకు బదులు రైలు మార్గానికి రద్దీ మళ్లుతుందని అశ్వినీ వైష్ణవ్ పేర్కొన్నారు. 20 కోట్ల కిలోల కార్బన్‌డయాక్సైడ్ తగ్గుతుందన్నారు. అదేవిధంగా 4 కోట్ల లీటర్ల డీజిల్ పొదుపు అవుతుందని చెప్పారు. ఏడాదికి 4 మిలియన్ టన్నుల సరుకు రవాణాకు అవకాశం ఉంటుందని తెలిపారు.

## ఏపీ సీఎం అమరావతిలో కొత్త ఇల్లు



ఈ క్రమంలోనే వెలగపూడి సచివాలయం వెనుక ఈ9 రహదారి పక్కనే ఇంటి నిర్మాణం చేపట్టారు. బుధవారం నాడు ఇంటి నిర్మాణానికి శంకుస్థాపన కూడా చేశారు.వెలగపూడి రెవెన్యూ పరిధిలోని సచివాలయం వెనుక, ఎమ్మెల్యే క్వార్టర్ల సమీపంలో ఐదెకరాల విస్తీర్ణంలోని నివాస ఫ్లాట్‌ను అదే గ్రామానికి చెందిన ఓ రైతు కుటుంబం నుంచి గత ఏడాది డిసెంబర్‌లో చంద్రబాబు కొనుగోలు చేశారు. ఆ ఫ్లాట్ రిజిస్ట్రేషన్ ప్రక్రియ ఇటీవల పూర్తయ్యింది. దీంతో ఐదెకరాల స్థలంలోని 1455 చదరపు గజాలలో జీప్లస్ వన్ ఇంటిని నిర్మించనున్నారు. నిర్మాణ పనులను వీలైనంత తొందరగా పూర్తి చేసి ఏడాదిలోపు గృహప్రవేశం చేయాలని చంద్రబాబు భావిస్తున్నారు.బుధవారం నాడు జరిగిన గృహ శంకుస్థాపన మహోత్సవంలో కుటుంబసభ్యులు మినహా పార్టీ నేతలు ఎవరికీ ఆహ్వానం అందలేదు. అంతేకాదు.. ఆ స్థలం వైపు ఎవరూ వెళ్లకుండా అధికారులు ఏర్పాట్లు కూడా చేశారు. గ్రీన్ పరదాల మధ్య భూమి పూజ ముగిసింది.

## రాష్ట్రంలో ఆక్వా కల్చర్ అడ్వైజరీ కమిటీ ఏర్పాటు




ట్రంప్ టారిఫ్‌పై రాష్ట్ర ప్రభుత్వం ఆక్వా కల్చర్ అడ్వైజరీ కమిటీని ఏర్పాటు చేసింది. ఆక్వా ఎగుమతులపై అమెరికా టారిఫ్ సవాళ్లు అధిగమించే చర్యలపై కమిటీ అధ్యయనం చేయనుంది. ఆక్వా ఎగుమతిదారులు, రైతులు, ఫీడ్ కంపెనీ ప్రతినిధులు, హేచరీలు, ఎంపెడాకు చెందిన మొత్తం 16 మంది సభ్యులతో అడ్వైజరీ కమిటీ ఏర్పాటు చేస్తూ ప్రభుత్వం ఉత్తర్వులు జారీ చేసింది.ఇదే విషయంపై ఇటీవల కేంద్ర వాణిజ్య శాఖ మంత్రి పీయూష్ గోయెల్‌కు సీఎం చంద్రబాబు లేఖ రాసిన విషయం తెలిసిందే. అమెరికా సుంకాలతో నష్టపోతున్న ఆక్వా రంగాన్ని ఆదుకోవాలని, సుంకాల నుంచి ఆక్వా ఉత్పత్తులు మినహాయింపు పొందేలా యూఎస్ ప్రభుత్వంతో చర్చలు జరపాలని సీఎం చంద్రబాబు కోరారు.

## కేంద్ర మంత్రి మనవరాలు మృతి- కాల్చి చంపిన భర్త!



కేంద్ర మంత్రి జితన్ రామ్ మాంఝీ మనవరాలు సుష్మా దేవి (32) బుధవారం హత్యకు గురయ్యారు. ఆమెను తన భర్త రమేశ్ సింగ్? కాల్చి చంపాడు. బిహార్?లోని? గయా జిల్లా టెటువా గ్రామం అటారీ పోలీస్ స్టేషన్ పరిధిలో ఈ ఘటన జరిగింది. కేసు నమోదు చేసుకున్న అటారీ పోలీసులు విచారణ ప్రారంభించారు. నిందింతుడు రమేశ్ సింగ్ ప్రస్తుతం పరారీలో ఉన్నట్లు పోలీసులు తెలిపారు.పోలీసుల కథనం ప్రకారం, మృతురాలు సుష్మా దేవి అటారీ బ్లాక్‌లో వికాస్ మిత్రాగా పనిచేస్తున్నారు. కొన్నాళ్లుగా ఆమెపై రమేశ్ కోపం పెంచుకున్నాడు. ఈ నేపథ్యంలోనే బుధవారం ఆమెను బలవంతంగా గదిలోకి తీసుకెళ్లి బంధించాడు. ఆ తర్వాత ఆమె ఛాతి భాగంలో కాల్చి పారిపోయాడు. దీంతో సుష్మా అక్కడికక్కడే మృతి చెందారు. సమాచారం అందుకున్న స్థానిక పోలీసులు ఘటనా స్థలానికి చేరుకొని ఆధారాలు సేకరిస్తున్నారు. మృతదేహాన్ని పోస్ట్ మార్టం నిమిత్తం మగధ్ ఆసుపత్రికి తరలించారు. 'సుష్మను ఆమె భర్తే కాల్చి చంపాడు. ఈ కేసులో ఇప్పటికే దర్యాప్తు ప్రారంభించాం. ఫోరెన్సిక్ టీమ్?, టెక్నికల్ సెల్? సహాయంతో ఆధారాలు సేకరిస్తున్నాం. నిందితుడిని వీలైనంత త్వరలోనే పట్టుకుంటాం' అని గయా ఎస్?ఎస్?పీ ఆనంద్ కుమార్ తెలిపారు.

# తెలంగాణలో బీజేపీని అధికారంలోకి రానివ్వం

మొదటిపేజీ తరువాయి



పేదలు, బలహీన వర్గాల అభివృద్ధికి రాహుల్ గాంధీ చూపిన బాటలోనే తాము నడుస్తున్నామని తెలంగాణ ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి అన్నారు. రాహుల్ గాంధీ సూచించిన విధంగా తాము తెలంగాణలో కుల గణన చేసి చూపించామని, దీనిపై ఆయన లోక్‌సభలో మాట్లాడాతారనే భయంతో ఆయనకు మోదీ మైక్ ఇవ్వ లేదని రేవంత్ రెడ్డి ఆరోపించారు. అహ్మదాబాద్ ఏఐసీసీ విస్తృత స్థాయి సమావేశంలోఆయన ప్రసగిస్తూ బీజేపీ తీరుపై ఆగ్రహం వ్యక్తం చేశారు.తెలంగాణలో తాము బీజేపీకి అవకాశం ఇవ్వమని, వల్లభాయ్ పటేల్ పుట్టిన గుజరాత్ గడ్డపై నుంచి తాను చెబుతున్నానని తెలిపారు. తాము నిజాం ప్రభుత్వం కింద ఉన్నప్పుడు జవహర్‌లాల్ నెహ్రూ నాయకత్వంలో వల్లభభాయ్ పటేల్ నేతృత్వంలో తమకు స్వాతంత్ర్యం వచ్చిందని, అందుకే గుజరాత్ ప్రజలతో, వల్లభాయ్ పటేల్ వారసులతో తెలంగాణ ప్రజలకు అనుబంధం ఉందని వెల్లడించారు.బీజేపీని ఓడించే బాధ్యత ప్రతి కాంగ్రెస్ కార్యకర్తది వా: తమకు వల్లభాయ్ పటేల్ స్వాతంత్ర్యం ఇచ్చారని, సోనియా గాంధీ తమకు తెలంగాణ అందించించారని అన్నారు. సోనియా గాంధీ నాయకత్వంలో తాము బీజేపీని తెలంగాణలో అడుగుపెట్టనివ్వమని, బీజేపీని అడ్డుకుంటామని పేర్కొన్నారు. తెలంగాణలో బీజేపీని అడ్డుకునేందుకు, ఓడించేందుకు తాను ఇక్కడి నుంచి ఆశను, ఆదేశాలను తీసుకొని వెళుతున్నామని, రానున్న రోజుల్లో బీజేపీని ఓడించే బాధ్యతను ప్రతి కాంగ్రెస్ కార్యకర్త, గాంధీ వారసులు ఇక్కడి నుంచి తీసుకొని వెళ్లాలని విజ్ఞప్తి చేశారు.గాడ్సే వారసుల ఆలోచన ధోరణిని అడ్డుకోవాలి : భారత దేశంలో బ్రిటిషర్ల కంటే బీజేపీ నాయకులు ప్రమాదకారులని ఆరోపించిన రేవంత్ రెడ్డి నాడు బ్రిటిషర్లను దేశం నుంచి తరిమికొట్టినట్లే రాహుల్ గాంధీ నాయకత్వంలో మనమంతా బీజేపీని దేశం నుంచి తరిమికొట్టాలని పిలుపునిచ్చారు. మోదీకి వ్యతిరేకంగా పోరాడేందుకు మనమంతా సిద్ధపడాలని సూచించారు. మోదీ విభజన రాజకీయాలకు వ్యతిరేకంగా సమావేశమయ్యామని, గాంధీజీ ఆలోచనలకు అనుగుణంగా దేశాన్ని ముందుకు తీసుకెళ్లాలని రేవంత్ తెలిపారు. గాడ్సే ఆలోచన విధానాన్ని వ్యాపింపజేసేందుకు మోదీ ప్రయత్నిస్తున్నారని విమర్శించారు. గాడ్సే వారసుల ఆలోచన ధోరణిని అడ్డుకోవాలని అన్నారు.గాడ్సే వారసుల ఆలోచన ధోరణిని అడ్డుకునేందుకు గాంధీ కుటుంబ సభ్యులు, రాహుల్ గాంధీ మిత్రులు, దేశ నలుమూలల ఉన్న ప్రతి ఒక్కరూ మోదీకి వ్యతిరేకంగా పోరాడాలని, రైతులకు వ్యతిరేకంగా నల్ల చట్టాలు తెచ్చారని, అందుకు వ్యతిరేకంగా రైతులు 14 నెలలు ధర్నా చేసినా చర్చలకు పిలవలేదని ఎద్దేవా చేశారు. మోదీ మణిపూర్‌లో మంటలు రాజేసి దేశ నలు మూలల జీవన హక్కును కాలరాసే ప్రయత్నం మోదీ చేశారని ధ్వజమెత్తారు."మాకు వల్లభాయ్ పటేల్ స్వాతంత్ర్యం ఇచ్చారు. సోనియా గాంధీ మాకు తెలంగాణ అందించారు. మోదీకి వ్యతిరేకంగా పోరాడేందుకు మనమంతా సిద్ధంగా ఉండాలి. సోనియా గాంధీ నాయకత్వంలో మేము బీజేపీని తెలంగాణలో అడుగుపెట్టనివ్వం. బీజేపీని అడ్డుకుంటాం. రాహుల్ హామీ మేరకు 25 లక్షల కుటుంబాలకు రుణమాఫీ చేశాం. సుమారు రూ.21 వేలకోట్ల రుణమాఫీ చేశాం. తెలంగాణలో కులగణన చేసి చూపించాం." –

# 'కేసీఆర్‌ది సాగు భాష..రేవంత్‌ది చావు భాష'



మొదటిపేజీ తరువాయి

దేవుని మీద ఒట్టు పెట్టి.. దేవుణ్నే మోసం చేసిన ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి అని మాజీ మంత్రి హరీష్ రావు విమర్శలు గుప్పించారు. ఈనెల 27న ఎల్కతుర్తిలో నిర్వహించనున్న బీఆర్ఎస్ రజతోత్సవ సభను విజయంతం చేయాలని సంగారెడ్డిలో బీఆర్ఎస్ కార్యకర్తలకు హరీష్ రావు పిలుపునిచ్చారు. బుధవారం సంగారెడ్డిలో బీఆర్ఎస్ సమావేశం జరిగింది.ఈ సందర్భంగా హరీష్ రావు మాట్లాడుతూ.. "తెలంగాణ రాష్ట్రం మొత్తం ప్రస్తుతం కేసీఆర్ వైపు చూస్తోంది. రేవంత్ రెడ్డి పాలన గురించి ప్రజలకు అర్థమైంది. ఎల్ఆర్ఎస్ పేరుతో వసూళ్లు చేస్తున్నారు. జీవో 58,59ను కాంగ్రెస్ ప్రభుత్వం బొంద పెట్టింది. రైతు రుణమాఫీ, 4వేల ఫించను సహా సంక్షేమ పథకాలన్నీ మూలన పడ్డాయి.13 లక్షల పేదల పిల్లలకు కళ్యాణ లక్ష్మీ ఇచ్చిన ఘనత కేసీఆర్‌ది. రేవంత్ మాయ మాటలతో మోసం చేశారు. కేసీఆర్ తెలంగాణను నిలబెడితే.. రేవంత్ పడగొట్టారు. తెలంగాణ రాష్ట్రంలో జీఎస్టీ గ్రోత్, స్టాంప్ అండ్ రిజిస్ట్రేషన్,ఇతర ఆదాయాలు తగ్గిపోయాయి.కేసీఆర్ చెట్టు పెడితే రేవంత్ రెడ్డి చెట్లు నరికాడు. చివరికి హైదరాబాద్ సెంట్రల్ యూనివర్సిటీలో 4వందల ఎకరాల భూమిని స్వాధీనం చేసుకుని, అడవిలోని మూగజీవులను చంపిన శాపం రేవంత్‌దే.

**రేవంత్ రెడ్డి పాలన గురించి ప్రజలకు అర్థమైంది: హరీశ్**

కేసీఆర్‌ది సాగు భాష..రేవంత్ రెడ్డిది చావు భాష.ఢిల్లీలో ధర్నా,సమావేశం పెడితే రేవంత్ రెడ్డి పిలిస్తే రాహుల్ గాంధీ రాలేదు.రేవంత్ పాలన ఆగమాగం అయ్యింది.. మంత్రులే ఆయన మాట వినే పరిస్థితి లేదు.దేవుని మీద ఒట్టు పెట్టి.. దేవున్నే మోసం చేసిన ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి. రియల్ ఎస్టేట్ వ్యాపారం మొత్తం కునారిల్లిపోయింది. అన్ని వర్గాలు దివాళా తీశారు.మెట్రో రైలు, ఫార్మా ప్రాజెక్టులు ముందుకు సాగటం లేదు.కాంగ్రెస్ పాలనలో తాగునీరు, కరెంటు కష్టాలు మొదలయ్యాయి.ఏడాది తిరగకుండానే లక్షా 50 వేల కోట్ల రూపాయల అప్పు తీసుకొచ్చారు. తెలంగాణను అభివృద్ధి చేసిన ఘనత కేసీఆర్‌ది. పదేళ్ల కేసీఆర్ పాలన దేశంలో నంబర్ వన్ గా మారింది ధాన్యాగారంగా మారింది.ప్రజలు ప్రస్తుతం కేసీఆర్‌ను కోరుకుంటున్నారు.వరంగల్ జరిగే బీఆర్ఎస్ రజతోత్సవ సభను విజయవంతం చేయాలి' అని పిలుపు నిచ్చారు.

# దెబ్బకు దెబ్బ కొట్టిన చైనా.. అగ్రరాజ్యంతో ఢీ అంటే ఢీ

మొదటిపేజీ తరువాయి



నువ్వెంతంటే, నువ్వెంతంటూ అమెరికా, చైనాలు ట్రేడ్ టారిఫ్స్ పోటీ పోటీగా పెంచుకుపోతున్నాయి. తాజాగా చైనా మరోసారి సుంకం పెంచడంతో ఇక వచ్చేయండంటూ ట్రంప్.. కంపెనీలకు గ్రాండ్ వెల్ కం చెబుతున్నారు.అసలు తగ్గేదే లేదంటూ అగ్ర రాజ్యంకు షాకు మీద షాకులిస్తోంది డ్రాగన్ కంట్రీ చైనా. తమ దేశ ఉత్పత్తులపై అమెరికా మరింత ఎక్కువగా 104 శాతం టారిఫ్స్ విధిస్తూ ప్రకటన చేసిన వేళ చైనా మరో సారి తన సుంకాల్ని పెంచుతున్నట్టు ప్రకటించింది. ఇకపై మరింత ఎక్కువగా అమెరికా ఉత్పత్తులపై 84 శాతం సుంకాలు విధిస్తామని ప్రకటించింది. దీంతో అమెరికా అధ్యక్షుడు డొనాల్డ్ ట్రంప్ మొదలు పెట్టిన సుంకాల యుద్ధాన్ని చైనా కూడా అదే స్థాయిలో ప్రతిఘటిస్తున్నట్లైంది.తాజా సుంకాల లెక్కల ప్రకారం చైనా నుంచి వచ్చే వస్తువులపై ట్రంప్ ప్రభుత్వం 104 శాతం సుంకం విధించగా, అమెరికా ఉత్పత్తులపై చైనా 84 శాతం సుంకం విధిస్తుంది. ఏప్రిల్ 10వ తేదీ నుంచి ఈ సుంకాలు అమల్లోకి వస్తాయని కూడా చైనా ఆర్థిక మంత్రిత్వ శాఖ ప్రకటించింది. కాగా, ప్రపంచ దేశాలన్నింటిపై ట్రంప్ మొదటిసారి విధించిన సుంకాలు చైనాకు ఆగ్రహాన్ని రప్పించాయి. దీంతో అమెరికా నుంచి దిగుమతి అయ్యే వస్తువులపై 34 శాతం అదనపు సుంకం విధించాలని చైనా నిర్ణయించింది.దీంతో ఖంగుతిన్న ట్రంప్, ఏప్రిల్ 8లోగా చైనా తన నిర్ణయాన్ని ఉపసంహరించుకోవాలన్నారు. లేకుంటే అదనంగా మరో 50 శాతం ప్రతీకార సుంకం విధిస్తానన్నారు. అయితే, చైనా అమెరికాను కేర్ చేయకపోవడంతో ట్రంప్.. తాను చెప్పినట్లుగానే చేశారు. గతంలో విధించిన 54 శాతానికి అదనంగా 50 శాతం అంటే మొత్తంగా 104 శాతం సుంకం విధించారు. దీంతో చైనా ప్రతిగా మరో 50 శాతం సుంకాలను పెంచుతున్నట్లు ప్రకటించడంతో అది ఇప్పుడు 84 శాతమైంది. ఈ సుంకాల అంకెలు ఇంకెక్కడికి వెళతాయో చూడాలి.

# పన్ను ఎగవేతకు ఏఐతో చెక్ పెట్టండి సీఎం చంద్రబాబు



మొదటిపేజీ తరువాయి

రాష్ట్రంలో సంక్షేమం– అభివృద్ధి కార్యక్రమాలు చేపట్టేలా సొంతంగా ఆదాయం పెంచుకునేలా, పన్నుల వసూళ్లు పెరిగేలా ఆదాయార్జన శాఖలన్నీ పని చేయాలని ముఖ్యమంత్రి చంద్రబాబు ఆదేశించారు. సొంత ఆదాయం గణనీయంగా పెంచుకునేలా చూడాలని సూచించారు. మున్సిపల్ శాఖ ఇచ్చిన ఆక్యుపెన్సీ సర్టిఫికెట్ల ద్వారా రాష్ట్రంలో వెయ్యి మందికి పైగా బిల్డర్లు అసలు రిజిస్టర్ కాలేదని ఏఐ గుర్తించిందన్నారు.అయితే తప్పనిసరిగా జీఎస్టీ రిజిస్ట్రేషన్ చేసుకున్న వారికే ప్రభుత్వం ఎటువంటి ఆమోదాలైనా తెలపాలని చంద్రబాబు అధికారులకు సూచించారు. పన్ను ఎగవేతదారులను పసిగట్టేందుకు ఏఐని వినియోగించుకోవాలని చెప్పారు. అన్ని ఆదాయార్జన శాఖల్లోనూ ఇదే తరహా ప్రక్రియ అమలు చేసి పకడ్బందీగా పన్ను వసూళ్లు చేయాలని తెలిపారు. టెక్నాలజీని వినియోగించుకోవడం ద్వారా వ్యాపారులకు ట్యాక్స్ చెల్లింపులు, అనుమతులు వంటివి సులభతరవుతున్నాయనే విషయాన్ని వారికి తెలియజేయాలన్నారు.గత ప్రభుత్వం మాదిరిగా వ్యాపారులను వేధించడం కూటమి ప్రభుత్వ విధానం కాదని చంద్రబాబు స్పష్టం చేశారు. వారితో సమన్వయం చేసుకుంటూ నిబంధనల ప్రకారం రావాల్సిన పన్నులన్నీ చెల్లించేలా చూడాలన్నారు. ట్యాక్స్ చెల్లింపుదారులు, జీఎస్టీ పోర్టల్, ఏపీ రాష్ట్ర డేటా సెంటర్, ఏపీసీటీడీ, ఇలా మొత్తం శాఖల సమాచారాన్ని ఏఐతో అనుసంధానించాలని చెప్పారు. వారికి సంబంధించి నోటీసుల జారీకి, గ్రీవెన్స్‌లు స్వీకరించడానికి ఆర్టిఫిషియల్ ఇంటెలిజెన్స్?ని వినియోగించాలన్నారు. తద్వారా ప్రభుత్వ యంత్రాంగంలో మరింతం వేగం పెంచవచ్చని సూచించారు. ఈ ఆర్థిక సంవత్సరంలో నిర్దేశించుకున్న రాష్ట్ర సొంత ఆదాయ లక్ష్యం రూ.1,37,412 కోట్లను 100 శాతం ఆర్జించేలా అన్ని శాఖలు కృషి చేయాలని చంద్రబాబు పేర్కొన్నారు.'2023–2024 ఆర్థిక ఏడాదితో పోల్చుకుంటే 2024–2025కి గాను ఏపీకి సొంతంగా ఆదాయంలో 2.2 శాతం వృద్ధి నమోదైంది. రాష్ట్ర ప్రభుత్వానికి పన్నుల రూపంలో వచ్చే ఆదాయంలో వృద్ధి 4.1 శాతం పెరగ్గా, పన్నేతర ఆదాయం మాత్రం ఆశించిన స్థాయిలో రాలేదు. జీఎస్టీలో 4.9 శాతం వృద్ధి, ప్రొఫెషనల్ ట్యాక్స్‌లో 15.2శాతం వృద్ధి, ఎక్సైజ్ ఆదాయంలో 24.3 శాతం వృద్ధి నమోదైంది. కొత్త ఎక్సైజ్ పాలసీ ప్రకటించిన దగ్గర నుంచి ఆదాయాన్ని పరిశీలిస్తే సర్కార్?కి వచ్చే ఆదాయం గతం కన్నా మెరుగుపడింది. అక్టోబర్ 2024 నుంచి మార్చి 2025 వరకు రూ. 4,330 కోట్ల ఆదాయం వచ్చింది. అంటే దాదాపు 33 శాతం ఎక్సైజ్ ఆదాయం పెరిగింది.అలాగే మున్సిపల్ శాఖలో 2023–2024 కంటే 2024–2025లో రూ.500 కోట్లకు పైగా ఆదాయం అదనంగా వచ్చింది. పన్నులకు సంబంధించి ఇంకా సుమారు రూ.2500 కోట్లు పెండిగ్?లో ఉన్నాయి. వీటిలో అత్యధికంగా కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాల ఆస్తులకు సంబంధించిన పన్నులు, అలాగే, ఖాళీ స్థలాల పన్నులు అధికంగా వసూలు కావాల్సి ఉన్నాయి. మార్చి నెలలో ప్రకటించిన 50 శాతం వడ్డీ రాయితీ ప్రకటించడంతో కేవలం 6 రోజుల్లోనే మొత్తం ఆస్తిపన్నులు రూ.240 కోట్లు వసూలైనట్లు' అధికారులు చంద్రబాబుకు తెలిపారు.


# కుప్పకూలిన నైట్‌క్లబ్ పైకప్పు

### 98 మంది మృతి, 160 మందికి గాయాలు
### కుప్పకూలిన జెట్ సెట్ నైట్‌క్లబ్ పైకప్పు
### 98కి చేరిన మృతుల సంఖ్య

డొమినికన్ రిపబ్లిక్‌లోని ఓ నైట్‌క్లబ్ పైకప్పు కూలిన ఘటనలో మరణించిన వారి సంఖ్య 98కి పెరిగింది. మరో 160 మంది గాయపడ్డారు. రాజధాని శాంటో డొమింగోలోస్థానికంగా ఉన్న జెట్ సెట్ నైట్‌క్లబ్‌లో వేడుక జరుగుతుండగా పైకప్పు కూలింది. వెంటనే సంఘటనా స్థలానికి చేరుకున్న సహాయక సిబ్బంది హుటాహుటిన ఘటనాస్థలికి చేరుకుని శిథిలాల కింద చిక్కుకున్న బయటకు తీసి సమీప ఆస్పత్రి తరలించారు. ఈ ప్రమాదానికి గల కారణాలు తెలియాల్సి ఉందని అధికారులు తెలిపారు.

**బాధిత కుటుంబాలకు పరామర్శ**

ప్రమాద సమయంలో ప్రదర్శన ఇస్తున్న మెరాంగే సింగర్ రూబీ పెరెజ్ గాయపడినట్లు అధికారులు వెల్లడించారు. ఈ విషాదంపై తీవ్రంగా చింతిస్తున్నట్లు ఆ దేశ అధ్యక్షుడు లూయిస్ ఎక్స్ వేదికగా స్పందించారు. ఘటనా స్థలంలో రెస్క్యూ బృందాలు అవిశ్రాంతంగా సహాయక చర్యలు అందించినట్లు వెల్లడించారు. పైకప్పు కూలిన జెట్ సెట్ నైట్‌క్లబ్ వద్దకు వెళ్లిన లూయిస్ బాధిత కుటుంబాలను పరామర్శించారు.



**700 మంది సమాధి**

గత వారం మయన్మార్, థాయ్‌లాండ్‌లో సంభవించిన భారీ భూకంపాలు పెను విషాదాన్ని మిగిల్చాయి. ప్రకంపనల ధాటికి మయన్మార్‌లో భారీగా ప్రాణనష్టం సంభవించింది. రంజాన్ శుక్రవారం వేళ ముస్లింలు ప్రార్థనలు చేస్తుండగా ఈ విపత్తు చోటుచేసుకోవడం వల్ల దేశవ్యాప్తంగా 700 మంది శిథిలాల కింద సజీవ సమాధి అయినట్లు తెలుస్తోంది.మయన్మార్‌లోని రెండో పెద్ద నగరమైన మాండలేలో 7.7 తీవ్రతతో గత వారం భారీ భూకంపం సంభవించింది. దీంతో నగర వ్యాప్తంగా వందల సంఖ్యలో భవనాలు నేలమట్టమయ్యాయి. ఈ ప్రకంపనల ధాటికి 60 మసీదులు తీవ్రంగా ధ్వంసమయ్యాయని స్ప్రింగ్ రివల్యూషన్ మయన్మార్ ముస్లిం నెట్‌వర్క్ కమిటీ సభ్యుడు టున్ కీ వెల్లడించారు. మధ్యాహ్నం సమయంలో ప్రార్థనలు చేస్తుండగా ఈ విపత్తు రావడం వల్ల శిథిలాల కిందే 700 మందికి పైగా ప్రాణాలు కోల్పోయినట్లు తెలిపారు. అయితే, వీరి మరణాలను మయన్మార్ మిలిటరీ ప్రభుత్వం వెల్లడించిన మృతుల సంఖ్యలో చేర్చారా లేదా? అనేదానిపై ఇప్పటికీ స్పష్టత లేదు.

తెలంగాణ సేన
TELANGANA SENA TELUGU DAILY
తెలుగు దినపత్రిక

గురువారం 10 - 04 - 2025

# నిర్మల్ లో రాంజీ గోండు మ్యూజియం ఏర్పాటు చేయాలి: తుడుం దెబ్బ డిమాండ్

**నిర్మల్ : ఏప్రిల్09:తెలంగాణ సేన న్యూస్ :** బ్రిటిష్, నిజం ప్రభుత్వాన్ని గడకడలాడిచ్చిన ఆదివాసి వీరుడు రాంజీ గోండు చరిత్రను నేటితరం ఆదివాసులకు తెలియాలంటే నిర్మల్ జిల్లా కేంద్రంలో మ్యూజియం ఏర్పాటు చేయాలని తుడుం దెబ్బ రాష్ట్ర నాయకులు వెంక గారి భూమయ్య డిమాండ్ చేశారు. తుడుం దెబ్బ ఆధ్వర్యంలో 165వ వర్ధంతి నిర్వహించి ఘనంగా నివాళు లర్పించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఎన్నికల ముందు నిర్మల్ జిల్లాకు పర్యటనకు వచ్చిన కేంద్రమంత్రులు రాష్ట్ర మంత్రులు ఇచ్చిన హామీని నిలబెట్టుకోవాలని కోరారు. ఆదివాసులపై కృషి వేసే కుట్ట చేస్తున్న కేంద్ర ప్రభుత్వ నిర్ణయాన్ని వెనక్కి తీసుకోవాలన్నారు. ఏజెన్సీలో ఆదివాసులు బిక్కుబిక్కుమని బతుకుతున్నారని, ఎప్పుడు ఎక్కడినుండో ప్రమాదం పొంచి వస్తుందని భయంతో బతుకుతున్నారన్నారు. ఆదివాసులకు ఇంటి స్థలం తో పాటు ఇలా నిర్మాణాలు చేసి ఇవ్వాలని, పోడు భూములకు వెంటనే పట్టాలు ఇవ్వాలని డిమాండ్ చేశారు, జిల్లా కేంద్రంలో 200



ఎకరాలలో రాంజీ గోండు మ్యూజియం ఏర్పాటు ఏర్పాటు చేస్తామని ఆదివాసుల హక్కులు, చట్టాలను రక్షిస్తామన్న నాయకులు ఇప్పుడు ఆదివాసులకు వ్యతిరేకంగా ప్రభుత్వాలు నడుచుకుంటు న్నాయనన్నారు. మహారాష్ట్ర నుండి వచ్చిన వలస లంబాడాలను వెంటనే తొలగించి ఆదివాసులకు న్యాయం చేయాలని డిమాండ్ చేశారు. జిల్లా కేంద్రంలో ఆదివాసులకు మినీ ఐటిడిఏ ను ఏర్పాటు చేయాలని, సబ్సిడీ రుణాలను బ్యాంకు కన్సల్టెంట్ లేకుండానే ఆదివాసులకు అందించాలన్నారు. రాంజీ గోండు సహా వెయ్యి మంది అమరుల ప్రాణ త్యాగాలను గుర్తించి, స్మారకార్థం ఎలాంటి నిర్మాణాలు చేపట్టలేదు, చరిత్ర పుట్టాలలో పాఠ పుస్తకాలలో ఎక్కడ వారికి చోటు ఇవ్వకపోవడం శోచనీయమన్నారు. కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు ఇప్పటికైనా స్పందించి మర్సకోల రాంజీ గోండు వర్ధంతిని ప్రభుత్వం అధికారికంగా జరపాలని డిమాండ్ చేశారు. ఆదివాసి పోరాట యోధుల చరిత్రను పాట పుస్తకాలలో పొందుపరిచి నేటితరం ప్రజలకు గుర్తుండేలా భారీ ప్రపంచానికి తెలియజేయాలని అన్నారు. ఈ కార్యక్రమంలో ఉమ్మడి జిల్లా కార్యదర్శి మంద మల్లేష్, తుడుం దెబ్బ జిల్లా ఉపాధ్యక్షులు సుంచు శ్రీనివాస్, తోడుసం గోవర్ధన్, భీమ్రావు, శంకర్, భోజన్న, జిల్లాలో తుడుం దెబ్బ నాయకులు ,ఆదివాసులు పెద్ద ఎత్తున పాల్గొన్నారు.

# 13వ వార్డులో ఘనంగా జై బాపు జై భీమ్ జై సంవిధాన్ రాజ్యాంగ పరిరక్షణ పాదయాత్ర



**తెలంగాణ సేన న్యూస్ :** సిద్దిపేట జిల్లా గజ్వేల్ ప్రజ్ఞాపూర్ మున్సిపల్ పరిధిలోని 13వ వార్డులో బుధవారం జై బాపు జై భీమ్ జై సంవిధాన్ రాజ్యాంగ పరిరక్షణ పాదయాత్ర స్థానిక తాజా మాజీ కౌన్సిలర్ సహనాజ్ సమీర్ ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించారు ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా మాజీ శాసనసభ్యులు డిసిసి అధ్యక్షులు తూంకుంట నర్సారెడ్డి, యూత్ కాంగ్రెస్ రాష్ట్ర ఉపాధ్యక్షురాలు తూంకుంట ఆంక్ష రెడ్డి, మార్కెట్ కమిటీ చైర్మన్ నరేందర్ రెడ్డి, పాల్గొన్నారు,ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ కేంద్ర ప్రభుత్వం రాజ్యాంగంపై చేస్తున్న దాడిని ఖండిస్తూ అఖిలభారత కాంగ్రెస్ దేశవ్యాప్తంగా చేపట్టిన ఈ కార్యక్రమంలో మహాత్మా గాంధీ శాంతియుత బాటలో బాబా సాహెబ్ అంబేద్కర్ చెప్పినట్టుగా అందరూ ఒక్కటే అందరికీ సమాన హక్కులు ఉండాలి అందరికీ స్వతంత్రంగా జీవించే హక్కు ఉంది అని చెప్పే రాజ్యాంగం యొక్క ఔన్నత్యం గురించి అందరికీ తెలియజేయాలని మతాల పేరున మనుషులను విడగొట్టకుండా అందరిని ప్రేమపూర్వకంగా కలిపే విధంగా రాహుల్ గాంధీ భారత్ జోడో యాత్రను కూడా చేపట్టారని ఆ యాత్రస్ఫూర్తిగానే ఈరోజు గజ్వేల్ మున్సిపల్ లోని 13వ వార్డులో రాజ్యాంగ పరిరక్షణ యాత్రను చేయడం జరిగిందని కాంగ్రెస్ పార్టీ ప్రభుత్వం పేద ప్రజలకు ఎన్నో విధాలుగా ఆదుకుంటుందని ఎన్నో సంక్షేమ పథకాలను తీసుకువచ్చి ఇచ్చిన మాటను మన రేవంత్ రెడ్డి సర్కార్ నిలబెట్టుకుంటుందని పేదవాడి ఆకలికి ఆత్మగౌరవ ప్రతీకగా ఈరోజు సన్న బియ్యం పంపిణీ కార్యక్రమం చేపట్టారని రాబోయే రోజుల్లో ప్రజా సంక్షేమ పథకాలతో స్థానిక సంస్థల ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీ సత్తా చాటుతుందని తెలిపారు ఈ కార్యక్రమంలో మార్కెట్ కమిటీ డైరెక్టర్ భానుప్రియ, కరుణాకర్ రెడ్డి,పట్టణ అధ్యక్షులు మోనగారి రాజు మండల అధ్యక్షులు సుఖేందర్ రెడ్డి యూత్ కాంగ్రెస్ అసెంబ్లీ ప్రెసిడెంట్ అజహర్, టౌన్ ప్రెసిడెంట్ నేత నాగరాజు, గాడిపల్లి శ్రీనివాస్, కన్నా యాదవ్, పంజాల రాజు గౌడ్, సయ్యద్ షాహిద్, ఉడేమ్ శ్రీనివాస్ చెప్యాల శేఖర్ ,కొండల్ రెడ్డి, జహంగీర్ , ఆంజనేయులు,వార్డు సభ్యులు మొహమ్మద్ ఉస్మాన్, చారి, నర్సింలు, కంశెట్టి కిషన్, సతీష్, బాబు జానీ ఉపేందర్, జమీల్, సమీర్, గుల్లపల్లి ప్రవీణ్, బాబా గౌడ్, జంగం గణేష్ గౌడ్, సాయి సంతోష్, మహేష్, బాలు, ఖాజా, లక్ష్మణ్ తో పాటు వార్డ్ ప్రజలు తదితరులు పాల్గొన్నారు.

# రూ.100 కోట్లతో జడ్చర్ల పట్టణ సమగ్రాభివృద్ధి

ఒక ఏడాదిలోనే ఈ నిధులు తీసుకొస్తా

అభివృద్ధి కోసం ఎవరితోనైనా కొట్లాడుతా

రాజకీయాలకు కాదు అభివృద్ధికే ప్రాధాన్యతనిస్తా

టియుఎఫ్ఐడిసి నిధుల్లో బీఆర్ఎస్ వార్డుకే ఎక్కువ నిధులిచ్చా

జడ్చర్ల ఎమ్మెల్యే అనిరుధ్ రెడ్డి స్పష్టీకరణ

**తెలంగాణ సేన : జడ్చర్ల, ఏప్రిల్ 9:** ఒక ఏడాదిలోపుగా జడ్చర్ల పట్టణ సమగ్రాభివృద్ధి కోసం రూ.100 కోట్ల నిధులను తీసుకొస్తామని, పార్టీలకు అతీతంగా అన్ని మున్సిపల్ వార్డులను అభివృద్ధి చేస్తామని జడ్చర్ల ఎమ్మెల్యే జనంపల్లి అనిరుధ్ రెడ్డి హామీ ఇచ్చారు. రాజకీయాలు చేయడం కంటే ఎక్కువగా తాను సమస్యల పరిష్కారానికి, సమగ్రాభివృద్ధికే ప్రాధాన్యత నిస్తానని టియుఎఫ్ఐడిసి నిధులతో ప్రస్తుతం చేపడుతున్న పనుల్లో ఎక్కువ నిధులను బీఆర్ఎస్ కౌన్సిలర్ ప్రాతినిధ్యం వహిస్తున్న వార్డుకే కేటాయించడం దీనికి నిదర్శనమని వివరించారు. తెలంగాణ పట్టణ ఆర్థిక వనరులు, మౌలిక సదుపాయాల అభివృద్ధి సంస్థ(టియుఎఫ్ఐడిసి) నిధులతో జడ్చర్ల మున్సిపాలిటీలోని 27 వార్డులలో రూ.7.44 కోట్ల వ్యయంతో చేపడుతున్న సీసీ రోడ్లు, డ్రైన్ల నిర్మాణ పనులకు అనిరుధ్ రెడ్డి బుధవారం శంకుస్థాపనలు చేసారు. ఈ సందర్భంగానే అనిరుధ్ రెడ్డి మాట్లాడుతూ, ప్రస్తుతం రూ.7.44 కోట్ల నిదులతో జడ్చర్ల పట్టనంలో 5.70 కి.మీ.ల సీసీ రోడ్లు, 3.50 కి.మీ.ల సీసీ డ్రైన్లు నిర్మించనున్నారని, ఈ పనులు వెంటనే ప్రారంభమౌతాయని చెప్పారు. అలాగే పట్టణంలోని రోడ్లలో వర్షపు నీళ్లు నిలిచిపోకుండా రూ.14 కోట్లతో స్ట్రామ్ వాటర్ డ్రైన్ల నిర్మాణాలను మంజూరు చేయించామని, దీనికి సంబంధించిన టెండర్ ప్రక్రియ మరో 15 రోజుల్లో పూర్తవుతుందని, ఆ తర్వాత వీటి నిర్మాణాలకు కూడా తాను శంకుస్థాపన చేస్తానని తెలిపారు. పనులు నిధులు మంజూరు కాకుండానే శంకుస్థాపనలు చేయనని, నిధులు మంజూరైన పనులకు మాత్రమే శంకుస్థాపనలు చేస్తానని స్పష్టం చేసారు. ప్రస్తుతం టియుఎఫ్ఐడిసి నిధులతో చేపట్టిన పనుల్లో ఎక్కువగా కాంగ్రెస్ వార్డులకే ప్రాధాన్యత ఇచ్చారని, తమ వార్డులను పట్టించుకోలేదని బీఆర్ఎస్ కౌన్సిలర్లు బాధపడుతున్నారని తనతో మున్సిపల్ ఛైర్



పర్సన్ చెప్పారని ప్రస్తావించారు. అయితే అలాంటిదేమీ లేదని, సమస్యలను పరిష్కరించడానికి తాను ప్రాధాన్యత ఇస్తానని చెప్పారు. ప్రస్తుతం రూ.7.44 కోట్లతో చేపడుతున్న పనులకు సంబంధించిన నిధుల్లో అన్ని వార్డుల కంటే అత్యధికంగా బీఆర్ఎస్ కౌన్సిలర్ ప్రాతినిధ్యం వహిస్తున్న 3 వ వార్డుకు రూ.1.14 కోట్లు కేటాయించామని అనిరుధ్ రెడ్డి చెప్పారు. ఒక వార్డుకు కేవలం ఐదు, పది లక్షల రుపాయలు ఇచ్చినంతమాత్రాన ఆయా వార్డులు పూర్తిగా అభివృద్ధి చెందవని, ఒక్కో వార్డు అభివృద్ధి కోసం కనీసం కోటి రుపాయలు కావాల్సి ఉంటుందని అభిప్రాయపడ్డారు. ప్రస్తుతం మున్సిపాల్టీకి వచ్చిన టియుఎఫ్ఐడిసి నిధులు కాకుండా అదనంగా రూ.70 కోట్లు జడ్చర్ల మున్సిపాలిటీకి ఇవ్వాలని తాను ప్రభుత్వాన్ని కోరానని, ఈ విషయంగా ఆర్థిక శాఖామంత్రి భట్టి విక్రమార్కతో కూడా మాట్లాడానని ఈ ఏడాదిలో రూ.70 కోట్లు మున్సిపాలిటీకి వస్తాయని వెల్లడించారు. ఇది కాకుండా ఎల్ఆర్ఎస్ స్కీమ్ కు సంబంధించి రూ.5 కోట్లు వచ్చాయని, ఎల్ఆర్ఎస్ లో ఇంకా 17 వేల దరఖాస్తులు పరిశీలనలో ఉండగా వాటికి సంబంధించిన నిధులకు కూడా మున్సిపాలిటీకి వస్తాయని చెప్పారు. 2వ వార్డు పరిధిలోని కావేరమ్మపేటలో ఉన్న డబుల్ బెడ్రూం ఇళ్ల వద్ద డ్రైనేజీ సమస్యను తీర్చడానికి ముడా నిధులను కేటాయిస్తామని హామీ ఇచ్చారు. ఈ ఏడాది తాను కొట్లాడి ముడా నుంచి కూడా జడ్చర్లకు రూ.10 కోట్ల నిధులను తీసుకొచ్చానని తెలిపారు. వీటిలో కూడా రూ.2 కోట్లు జడ్చర్ల మున్సిపాలిటీకి కేటాయించామని తెలిపారు. మిగిలిన నిధులను గ్రామీణ ప్రాంతాలకు ఇచ్చామన్నారు. అయితే



గతంలో ఎమ్మెల్యేగా ఉన్న లక్ష్మారెడ్డి జడ్చర్లకు ముడా నుంచి రూ.30 కోట్లు రావాల్సి ఉండగా అసెంబ్లీ ఎన్నికలకు 2 నెలల ముందు ఆ నిధులన్నింటినీ మహబూబ్ నగర్ మున్సిపాలిటీకి వాడుకోవచ్చునంటూ సంతకం చేసి జడ్చర్లకు అన్యాయం చేసారని అనిరుధ్ రెడ్డి పునరుద్ఘాటించారు. మొత్తం మీద తాను జడ్చర్ల పట్టణాభివృద్ధి కోసం రాబోయే ఏడాది కాలంలో రూ.100 కోట్ల నిధులను తీసుకొస్తామని ప్రకటించారు. ఈ నిధులను పార్టీలకు అతీతంగా అన్ని వార్డుల అభివృద్ధికి కేటాయిస్తామన్నారు. ఒక ఏడాది లోపుగా ఈ నిధులను తీసుకొచ్చి జడ్చర్లలో అభివృద్ధి పనులను చేపడుతామన్నారు. టియుఎఫ్ఐడిసి నిధులతో చేపట్టిన పనుల్లో ప్రస్తుతం పనులు పెద్దగా కేటాయించని అన్ని వార్డులకు కూడా నిధులను కేటాయించి, అన్ని ప్రాంతాలు సమానంగా అభివృద్ధి చెందేలా చూస్తామని హామీ ఇచ్చారు. జడ్చర్ల నియోజకవర్గం అభివృద్ధికి తాను కట్టుబడి ఉన్నానని చెప్పారు. రాజకీయాలు చేయడం తన అభిమతంకాదని, తప్పును తప్పంటానని, అభివృద్ధి కోసం ఎవరితోనైనా కొట్లాడుతానని అనిరుధ్ రెడ్డి స్పష్టం చేసారు. కాగా ఈ కార్యక్రమంలో భాగంగా పట్టణంలోని నాగర్ కర్నూల్ రోడ్, శ్రీరామ్ నగర్, పాతబజారు, కల్వకుర్తి రోడ్డు, ఇందిరానగర్ కాలనీ, కావేరమ్మ పేట, నేషనల్ హైవే, విజయనగర్ కాలనీల్లో ఏర్పాటు చేసిన శిలాఫలకాలను అనిరుధ్ రెడ్డి ఆవిష్కరించారు. జడ్చర్ల పట్టణ, గ్రామీణ ప్రాంతాలకు చెందిన లబ్ధిదారులకు సీఎంఆర్ఎఫ్ చెక్కులను ఎమ్మెల్యే పంపిణీ చేసారు.

# మహిళల భద్రతకై షీ టీం బంధాలు

జిల్లాలో మరింత పటిష్టమైన షీ టీం బృందం

మహిళలు చిన్నారుల సమస్యలపై షీ టీం అదిలాబాద్ 8712659953 నంబర్ను సంప్రదించండి.

మహిళలపై, చిన్నారులపై వేధింపులు, సోషల్ మీడియా వేధింపులు, ఈవ్ టీజింగ్, పని ప్రదేశాలలో వేధింపులపై ఆదిలాబాద్ షీ టీం బృందాన్ని సంప్రదించండి.

ఆదిలాబాద్ షీ టీం తో సమీక్ష సమావేశం.

జిల్లా ఎస్పీ అఖిల్ మహాజన్ ఐపిఎస్.

**ఆదిలాబాద్ జిల్లా ఏప్రిల్ 09 (తెలంగాణ సేన) :** జిల్లా వ్యాప్తంగా ఉన్న మహిళలు చిన్నారులు ఎలాంటి భయాందోళనలు లేకుండా, ఎలాంటి సమస్యలు ఉన్న ఆదిలాబాద్ షీ టీం బృందాన్ని సంప్రదించాలని జిల్లా ఎస్పీ అఖిల్ మహాజన్ ఐపిఎస్ తెలియజేశారు. బుధవారం స్థానిక పోలీస్ ముఖ్య కార్యాలయం నందు షీ టీం బృందంచే సమీక్ష సమావేశం నిర్వహించిన జిల్లా ఎస్పీ సిబ్బందికి పలు సూచనలు చేశారు. ఇదివరకే ఉన్న షీ టీం బృందాన్ని ప్రస్తుతం మరింత పటిష్టంగా ఏర్పాటు చేసి, సిబ్బందిని మరింత కేటాయించడం జరిగిందని తెలిపారు. ముఖ్యంగా మహిళలు విద్యార్థిని విద్యార్థులు



కళాశాల నందు పాఠశాలలందు ఎలాంటి వేధింపులకు గురైన వెంటనే ఆదిలాబాద్ షీ టీం ను సంప్రదించాలని సూచించారు. సంప్రదించవలసిన నెంబర్ 8712659953 . అదేవిధంగా మహిళలు ముఖ్యంగా ఫోన్ ద్వారా, సోషల్ మీడియా ద్వారా వేధింపులకు గురైనట్లయితే, లేదా పని ప్రదేశాలలో అధికారులచే వేధింపులకు గురైనట్లు అయిన ఆదిలాబాద్ షీ టీం బృందాలను సంప్రదించాలని తెలిపారు. ప్రస్తుత ఆదిలాబాద్ షీ టీం బృందం నిరంతరం కళాశాలలో పాఠశాలలను సందర్శిస్తూ బాలికలపై జరుగు నేరాలపై అవగాహన కార్యక్రమాలు నిర్వహిస్తూ చైతన్య పరిచయం జరుగుతుందని తెలిపారు. ముఖ్యంగా విద్యార్థులకు ఈవ్ టీజింగ్ జరిగిన వెంటనే జిల్లా పోలీసు యంత్రాంగం మాత్రమే తగు చర్యలను తీసుకుంటుందని సూచించారు.

# అడ్డుకునేదేవరు?



**మహబుబాబాద్ జిల్లా తెలంగాణ సేన ఎప్రిల్ :** ఇసుక అక్రమ రవాణా జోరుగా సాగుతోంది అడిగే వారే మాములుగా తిసుకున్నాడోం తో అక్రమ దందా ముడు పూవులు ఆరు కాయలుగా నడుస్తుంది వాగులు వంకలు నుంచి పగలు రాత్రి అని తేడా లేకుండా అక్రమార్కులు ఇసుక ను తరలిస్తూ సోమ్ము చేసుకుంటున్నారు ప్రధానంగా మహబుబాబాద్ జిల్లా వ్యాప్తంగా చిన్నగుదురు మండలం నర్సింహులపేట మండలంలో వివిధ గ్రామాల లో పరిధి లో ఈ దందా కొనసాగుతోంది జిల్లా కేంద్రానికి వివిధ గ్రామాలకు ఇసుక యథేచ్ఛగా సరఫరా జరుగుతోంది రెవిన్యు అధికారులు కనుసన్నలలో దందా నడుస్తున్నాట్లు విమర్శలు బహిరంగంగానే వినిపిస్తున్నాయి.


**నెంబర్ ప్లేట్లు ఉండదు నెమ్మదిగా వెళ్లారు**

ఇసుక రవాణా చేసే వ్యక్తిలు వారి వారి ఎ ఒక్క ట్రాక్టరికి సరిగా నెంబర్ ప్లేట్లు ఉండదు రోజుకు పందులు సంఖ్యలో ఇసుక రవాణా ఊళ్ళో మధ్యలోంచి రాయ్ రాయ్ మంటూ వేళ్తుంటాయి ప్రధానంగా రాత్రి నుండి తెలవారి జమున వరకు ట్రాక్టర్ల మెతతో ప్రజాలు ఇబ్బందులు పడుతున్నారు ఇసుక తరలింపు చేస్తున్నా వాహనాలను మైనర్లు నడుపుతున్నారు ఓవర్ స్పీడ్ తో వెళుతూ ఇతర వాహనాలకు ప్రజలకు భయందోనాలకు గురి చేస్తున్నట్లు ప్రజాలు వాపోతున్నారు.

**ఇక్కడ నుంచే సరపార**

ఇసుక అక్రమ రవాణా రోజు రోజుకు విస్తరిస్తుంది మహబూబాద్ జిల్లా చిన్నగూడూరు మండల కేంద్రం నరసింహులపేట మండల కేంద్రం నుండి ఆకేరు వాగు నుండి ఇసుక తరలింపు జోరుగా సాగుతోంది ఇసుక దందా సాగించేందుకు అధికారులు చేతులు తడపాల్సిందేనని ఇసుక మాఫియా దారులు బహిరంగంగానే చెబుతున్నారు.

# ఆర్యవైశ్య నాయకుడు అయిత సత్యనారాయణ కు ఘన సన్మానం



**తెలంగాణ సేన న్యూస్ :** సేవకు ప్రతిరూపం అయిత సత్యనారాయణ అని లయన్స్ క్లబ్ రీజియన్ చైర్మన్ గోలి సంతోష్ అన్నారు ఆర్యవైశ్య మహాసభ గజ్వేల్ పట్టణ ఉపాధ్యక్షుడు అయిత సత్యనారాయణ జన్మదినం సందర్భంగా శ్రీ వెంకటేశ్వర రైతు సేవా కేంద్రంలో లయన్స్ క్లబ్ రీజియన్ చైర్మన్ గోలి సంతోష్ ఆర్యవైశ్య యువ నాయకుడు సురేష్ ఆధ్వర్యంలో అయిత సత్యనారాయణ కు శాలువాతో సత్కరించి జన్మదిన శుభాకాంక్షలు తెలిపారు అనంతరం గోలి సంతోష్ మాట్లాడుతూ అయిత సత్యనారాయణ సమాజ సేవలో ముందు వరుసలో ఉంటూ ఆర్యవైశ్య సమాజానికి అండగా నిలుస్తూ అందరి ఆత్మీయులుగా పేరు తెచ్చుకున్నారని, గజ్వేల్ లో అయ్యప్ప దేవాలయం నిర్మాణ సమయంలో వారి పాత్ర మరువలేనిదని, దైవభక్తి, సేవ నిరతి కలిగిన అయిత సత్యనారాయణ కరోనా క్లిష్ట సమయంలో పోలీస్ స్టేషన్లో దాతల సహకారంతో ఏర్పాటు చేసిన అన్నదాన కార్యక్రమంలో ముఖ్య భూమిక పోషించి సమాజంలో మంచి పేరు తెచ్చుకున్న అయిత సత్యనారాయణ అన్నదాన ప్రభుగా అందరి మన్నన పొందుతూ ముందుకు సాగుతున్న అయిత సత్యనారాయణ ఇలాంటి పుట్టినరోజు వేడుకలు మరెన్నో జరుపుకోవాలని ఆకాంక్షించారు.

# గౌడ ప్రభంజనం జాతీయ మాసపత్రిక డైరీ,క్యాలెండర్ ఆవిష్కరించిన నూతి శ్రీకాంత్ గౌడ్





**హైదరాబాద్, తెలంగాణ సేన న్యూస్ :** గౌడ కులస్తుల హక్కులు సమస్యలపై చైతన్య పరుస్తూ గౌడ కులాలు బీసిల ఐక్యతకు కృషి చేస్తున్న గౌడ ప్రభంజనం జాతీయ మాసపత్రిక ఉగాది తెలుగు నూతన సంవత్సర క్యాలెండర్,డైరీ ని బీసి ఫైనాన్స్ కమీషన్ కార్పోరేషన్ రాష్ట్ర చైర్మన్ నూతి శ్రీకాంత్ గౌడ్,బీసి కమీషన్ కార్పోరేషన్ సభ్యులు బాల లక్ష్మి గౌడ్ గారితో హైదరాబాద్ లోని తన బీసి ఫైనాన్స్ కమీషన్ కార్పోరేషన్ రాష్ట్ర కార్యాలయంలో మంగళవారం ఆవిష్కరణ చేశారు.ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ గౌడ కులస్తుల సమస్యలు మాస పత్రిక ద్వారా వెలుగులోకి తెస్తున్నందుకు గౌడ ప్రభంజనం జాతీయ మాసపత్రిక చీఫ్ ఎడిటర్ మంద వేణుగోపాల్ గౌడ్ ను అభినందిస్తున్నట్లు తెలిపారు. త్వరలో గౌడ ప్రభంజనం సేవా చారిటబుల్ ట్రస్ట్ ద్వారా గౌండ్ల ఆడబిడ్డ శ్రీ రేణుకా ఎల్లమ్మ తల్లి నిత్యాన్నదాన సత్రం కొండగట్టులో ఏర్పాటు చేస్తున్నందుకు ఆనందంగా ఉందని గౌడ్ ల కొరకు చేస్తున్న కృషి అభినందనీయం అని అన్నారు. గౌడ ప్రభంజనం సేవా చారిటబుల్ ట్రస్ట్ అభివృద్ధికి తమ వంతు సహాయ సహకారాలు అందజేస్తామని తెలిపారు.ఈ కార్యక్రమంలో ఆదర్శ మాట్రిమోని ఫౌండర్స్ ఆదర్శ కిరణం మాస పత్రిక సంపాదకులు వంగాల బాల రాజ్ గౌడ్, మంజుల గౌడ్,గౌడ ప్రభంజనం సేవా చారిటబుల్ ట్రస్ట్ సభ్యులు మడ్డి శ్రీనివాస్ గౌడ్,మంద సాగర్ గౌడ్, మడ్డి సాయి గౌడ్, రాజేంద్ర ప్రసాద్, రవి, రాజేంద్ర ప్రసాద్ పలువురు గౌడ సంఘం నాయకులు,బీసి నాయకులు పాల్గొన్నారు.

# "మెసేజ్ యువర్ ఎస్పి" కార్యక్రమం ప్రారంభం

జిల్లా ఎస్పీ అఖిల్ మహాజన్ ఐపిఎస్



**ఆదిలాబాద్ జిల్లా ఏప్రిల్ 09 (తెలంగాణ సేన) :** సాంకేతిక పరిజ్ఞానం, మొబైల్ ఫోన్ వినియోగం యువత చేతుల్లోకి మరింత అందుబాటులోకి రావడం వల్ల, జిల్లా అధికారులను సులువుగా సంప్రదించాలని వినుత్త ఆలోచనతో జిల్లా ఎస్పీ అఖిల్ మహాజన్ ఐపిఎస్ ప్రజలకు మరింత చేరువ కావాలని ఉద్దేశంతో మెసేజ్ యువర్ ఎస్పి పేరుతో నూతన కార్యక్రమాన్ని ప్రారంభించడం జరుగుతుంది. శాంతి భద్రతల పరిరక్షణ నే ధ్యేయంగా, జిల్లా ప్రజలకు మరింత వేగవంతమైన పారదర్శకమైన సేవలను అందించాలని ఈ మెసేజ్ యువర్ ఎస్పి కార్యక్రమం. ఈ సందర్భంగా జిల్లా వ్యాప్తంగా ఉన్న ప్రజలు, సుదూర ప్రాంతాలలో ఉన్న ప్రజలు, ఎలాంటి సమస్యలున్న, ఎలాంటి సమాచారాన్ని అందించాలన్న జిల్లా ఎస్పీ గారికి నేరుగా సమాచారాన్ని అందించవచ్చు. సమాచారాన్ని అందించవలసిన పద్ధతి మీ ఇరు మీ వాట్సాప్ ద్వారా జిల్లా పోలీసు వాట్సప్ నంబర్ 8712659973 కు సంప్రదించాలని తెలియజేశారు. సమస్యలపై పూర్తి వివరాలను రాసి వాట్సాప్ ద్వారా తెలియజేయాలన్నారు. లేదా జిల్లాలో ఎలాంటి అసాంఘిక కార్యకలాపాలు జరిగిన సంఘవిద్రోహ కార్యకలాపాలు నిర్వహించిన సమాచారం మీకు అందించాలనిపిస్తే ఈ నెంబర్ కి వాట్సాప్ ద్వారా మెసేజ్ చేయాలని సూచించారు. సమాచారం అందించిన వారి వివరాలు గోప్యంగా ఉంచబడతాయని సూచించారు. వేగవంతమైన పరిష్కారాల కోసం ఈ వాట్సాప్ సేవలు తన పర్యవేక్షణలోనే ఉంటుందని జిల్లా ఎస్పీ తెలిపారు.

# వడగళ్ల వర్షంతో చేతికి వచ్చిన పంట నేలమట్టం

**కొత్తగూడ తెలంగాణ సేన :** మండలంలోని కోనాపూర్ సాదిరెడ్డిపల్లి ఎంచగూడ ఓటాయి అంకన్న గూడెం , రెన్య తండా,జంగవాని గూడెం ( రాంపూర్ ) పరిసర ప్రాంతంలో తేదీ 8 , మంగళవారం రాత్రి 9 గంటలకు భారీ వడగళ్ల వర్షం చేతికి వచ్చిన వందల ఎకరాల పంట పొలం నేలమట్టం పంట పొలాలను పరిశీలించిన కాంగ్రెస్ పార్టీ రాష్ట్ర నాయకులు చల్ల నారాయణరెడ్డి ఎక్స్ పి ఎ సి ఎస్ చైర్మన్ వారు మాట్లాడుతూ ప్రకృతి విపత్తు భారీ వడగళ్ల వర్షం పడటం వలన వందల ఎకరాలు పంట పొలాలు నేలమట్టమయ్యాయి జరిగిన విపత్తును అధికారులకు మరియు రాష్ట్ర మంత్రివర్యులు సీతక్క గారికి తెలియజేస్తామని తెలిపారు.

# కాంగ్రెస్ పార్టీది అభయ హస్తం కాదు భస్మాసుర హస్తం- పిన్నింటి నరేందర్ రెడ్డి



**చండూరు, ఏప్రిల్ 9, తెలంగాణ సేన:** ప్రజలను నమ్మించి మోసం చేయడంలో కాంగ్రెస్ పార్టీ దిట్ట అని, అందుకే కాంగ్రెస్ పార్టీది ఉపయోగపడే అభయ హస్తం కాదని అది ప్రజలను సర్వనాశనం చేసే భస్మాసుర హస్తమని బీజేవైఎం రాష్ట్ర నాయకులు పిన్నింటి నరేందర్ రెడ్డి అన్నారు. బుధవారం మునుగోడు నియోజకవర్గం చండూర్ మండలంలోని నేర్మట గ్రామంలో కాంగ్రెస్ పార్టీ ఎన్నికల్లో అధికారం కోసం చేయూత పథకము ద్వారా పెన్షన్ ప్రతి నెలకు రూ. 2000 నుండి 4000 ఇస్తామని మరియు మహాలక్ష్మి పథకం ద్వారా ప్రతి గృహిణికి ప్రతి నెల 2500/- అందజేస్తామని ప్రజలకు శాసనసభ ఎన్నికల ముందు తెలంగాణ ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ఇచ్చిన హామీలను నెరవేర్చలేదనీ ప్రజలకు ఇచ్చిన హామీలను నిలబెట్టుకోవాలని భారతీయ జనతా పార్టీ తరుపున ప్రజల నుండి దరఖాస్తులు స్వీకరిస్తున్నట్లు ఆయన తెలిపారు. ఈ కార్యక్రమంలో మండల నాయకులు నారపాక మహేందర్ , నందికొండ శ్రీపాల్ రెడ్డి , దాసరి శంకర్ , బండమీది వెంకన్న , నాగరాజు, గిరి తదితరులు పాల్గొన్నారు.

# అంబేద్కర్ నగర్ లోనిగరీ బస్తి మౌలిక సౌకర్యాలు ఏర్పాటు చేయాలి



సోమ రామ్మూర్తి

**నర్సంపేట, తెలంగాణ సేన :** టౌన్ పాత ఎమ్మార్వో ఆఫీస్ ఆవరణలోనేటికీ 16వరోజుల దీక్షలను ప్రారంభించారు. నేతలు.దీక్షలకు సభాధ్యక్షులుగా దళిత రత్న కళ్ళే పెల్లి ప్రణయ్ దీప్ మహాజన సోషలిస్టు పార్టీ వరంగల్ జిల్లా అధ్యక్షులు వ్యవహరించగా ముఖ్య అతిథులుగ సోమ రామ్మూర్తి తెలంగాణ ఉద్యమ వేదిక రాష్ట్ర కన్వీనర్.సోమిరెడ్డి శ్రీనివాస్ తెలంగాణ రైతు సంఘం రాష్ట్ర కార్యదర్శి నాగేశ్వర్ బిఎల్ఎఫ్ వరంగల్ జిల్లా నాయకుల బొజ్జ రాజన్న తెలంగాణ రైతు సంఘం జిల్లా జిల్లా కార్యదర్శి బట్టు సాంబయ్య విద్యావంతుల వేదిక రాష్ట్ర కార్యదర్శి దీక్షలను ఉద్దేశించి మాట్లాడుతూ గడిచిన నాలుగు సంవత్సరాలు సుదీర్ఘ భూ పోరాటం గుడిసెల ప్రజల పక్షాన ఉద్యమం కొనసాగుతుంది. నర్సంపేట పట్టణంవరంగల్ రోడ్ లోని 813 సర్వేనెంబర్ ప్రభుత్వ భూమిలో పార్టీ ఆధ్వర్యంలోనిలువ నీడలేనినర్సంపేట నియోజకవర్గంలోని. ఎస్సీ ఎస్టీ బీసీ మైనార్టీ అగ్రకుల నిరుపేదలు గూడు లేని వారికి గూడు కోసం 813 సర్వే నెంబర్లు ప్రభుత్వ భూమిలో గుడిసెలు వేస్తున్నారు వారికి మౌలిక వసతులు ఏర్పాటు చేసే బాధ్యత రాజ్యాంగబద్ధంగా మున్సిపాలిటీ అధికారులు కానీ స్పష్టం చేశారు.చేస్తున్న ఉద్యమానికి మా సంపూర్ణ మద్దతు తెలియజేస్తున్నాం.అంబేద్కర్ నగరంలోనిగరీబబస్తీకి కరెంటు ఇంటి నెంబర్లు రోడ్డు సౌకర్యాలు ఇండ్లకు పట్టాలు ఇస్తారని వారిని మేమంతా డిమాండ్ చేస్తున్నాం.దీక్షలో పాల్గొన్న ఉద్యమ ప్రతినిధి జనగాం రమేష్ వరంగల్ జిల్లా అధ్యక్షుడు సుధాకర్ చారి ప్రమీల సమ్మక్కసారమ్మ సూరత్రయాజమండ్రి సుధారాణి స్వరూప రాములు రాంజీ స్వామి మల్లయ్య కుమార్ రవి యాకోబు తదితరులు పాల్గొన్నారు.

# ఘనంగా 55 వ ఆవిర్భావ దినోత్సవ వేడుకలు



**నర్సంపేట డివిజన్ తెలంగాణ సేన :** పట్టణంలోని కాంగ్రెస్ పార్టీ కార్యాలయంలో నర్సంపేట నియోజకవర్గ అధ్యక్షులు బేతి భరత్ గారి ఆధ్వర్యంలో 55 వ ఆవిర్భావ దినోత్సవ వేడుకలు నిర్వహించగా ఈ కార్యక్రమానికి జిల్లా అధ్యక్షులు జయ్యరపు అఖిల్ ముఖ్య అతిథిగా హాజరై కేక్ కట్ చేయడం జరిగింది.అనంతరం పట్టణంలోని ప్రభుత్వ ఆసుపత్రిలో వృద్దులకు మరియు రోగులకు పండ్లు పంపిణీ చేయడం జరిగింది.ఈ కార్యక్రమంలో పట్టణ అధ్యక్షుడు కటారి ఉత్తమ్ కుమార్, నల్లబెల్లి అధ్యక్షులు మంద శివ , బిట్స్ కళాశాల అధ్యక్షులు ఇమ్మడి రంజిత్ కుమార్, బిట్టు , వెంకటేష్ ,నాయకులు పాల్గొన్నారు.

తెలంగాణ సేన
TELANGANA SENA TELUGU DAILY
తెలుగు దినపత్రిక

గురువారం 10 - 04 - 2025

## విగ్రహాల ఆవిష్కరణకు ఎమ్మెల్యే రామారావు పటేల్ కు ఆహ్వానం



**ముధోల్:09ఏప్రిల్(తెలంగాణసేన న్యూస్)** : ఈనెల 11వ తేదీన మహాత్మ జ్యోతి బాపూలే - సావిత్రిబాయిపూలే దంపతు ల విగ్రహ ఆవిష్కరణకు ముధోల్ ఎ మ్మెల్యే పవార్ రామారావు పటేల్ హా జరుకావాలని మహాత్మాజ్యోతిబా పూ లే కమిటీ సభ్యులు బుధవారం ఎమ్మె ల్యేను తన నివాసంలో కలిసి ఆహ్వా నించారు. మండల కేంద్రమైన ముధోల్ లో మహాత్మ జ్యోతిబాపూలే జయంతి సందర్భంగా నూతన విగ్ర హాలను ఆవి ష్కరించడం జరుగుతుం దన్నారు. దీం తో సానుకూలంగా స్పం దించిన ఎమ్మె ల్యే విగ్రహాల ఆవిష్కరణ కు తప్పకుం డా హాజరవుతానని తెలియజేశారు. ఈ కార్యక్రమంలో మహాత్మ జ్యోతిబా పూలే కమిటీ అధ్యక్షులు పోతన్న యాదవ్,కార్యదర్శి తాటివార్ రమేష్ , విడిసి అధ్యక్షులు విట్టల్,సభ్యులు సా యన్న టీచర్, నారాయణ, భూమేష్, సుదర్శన్ తో పాటు తదితరులున్నారు.

## జాతీయ స్థాయి యోగాలో సత్తాచాటిన రబింద్ర విద్యార్థులు



**ముధోల్, ఏప్రిల్ 9(తెలంగాణ సేన న్యూస్ )** : మండల కేంద్రమైన ముధోల్లోని రబింద్ర ఉన్నత పాఠశాలకు చెందిన విద్యార్థులు యోగాసన స్పోర్ట్స్ ఫెడరేషన్ ఆఫ్ ఇండియా పంజాబ్ లుదియానాకు చెందిన వారు నిర్వహించిన 16వ జాతీయ స్థాయి యోగా పోటీలకు ఎంపికయ్యారు. బాలికలు అండర్-14 విభాగంలో జె.నమ్రత, జి.మధుప్రియలు, బాలుర విభాగంలో జె. మహేష్ బంగారు పతకాలు సాధించారు. అండర్-12 విభాగంలో ఫమన్, జీయాలు, బాలుర విభాగంలో మద్నేష్, మాణికంఠ, యోగేష్ లు, అండర్-08 విభాగంలో అఖిలేష్ పతకాలు సాధించారు. ఈ సందర్భంగా పాఠశాల ప్రిన్సిపల్ అసంవార్ సాయినాథ్ మాట్లాడుతూ విద్యార్థులు జాతీయస్థాయి యోగా పోటీల్లో పతకాలు సాధించడం చాలా గర్వించదగ్గ విషయమని, యోగా శారీరకంగా, మానసికంగా ఉత్సాహన్ని అందిస్తాయని ఇందుకు ప్రోత్సాహించిన యోగా గురువు ఉప్పు రవిందర్ కి కృతజ్ఞతలు తెలిపారు. ఈ పోటీలు గతనెలలో 21న జరిగాయి. ఈ కార్యక్రమంలో పాఠశాల కరస్పాండెంట్ రాంజేందర్, డైరెక్టర్, చైర్మన్లు. భీంరావ్ దేశాయి, పోతన్నయాదవ్, ఉపాధ్యాయులు, విద్యార్థులు, తదితరులు పాల్గొన్నారు.

## గౌడ ప్రభంజనం జాతీయ మాసపత్రిక డైరీ,క్యాలెండర్ ఆవిష్కరించిన నూతి శ్రీకాంత్ గౌడ్



**హైదరాబాద్, తెలంగాణ సేన న్యూస్ :** గౌడ కులస్తుల హక్కులు సమస్యలపై చైతన్య పరుస్తూ గౌడ కులాలు బీసిల ఐక్యతకు కృషి చేస్తున్న గౌడ ప్రభంజనం జాతీయ మాసపత్రిక ఉగాది తెలుగు నూతన సంవత్సర క్యాలెండర్,డైరీ ని బీసి ఫైనాన్స్ కమీషన్ కార్పోరేషన్ రాష్ట్ర చైర్మన్ నూతి శ్రీకాంత్ గౌడ్,బీసి కమీషన్ కార్పోరేషన్ సభ్యులు బాల లక్ష్మి గౌడ్ గారితో హైదరాబాద్ లోని తన బీసి ఫైనాన్స్ కమీషన్ కార్పోరేషన్ రాష్ట్ర కార్యాలయంలో మంగళవారం ఆవిష్కరణ చేశారు.ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ గౌడ కులస్తుల సమస్యలు మాస పత్రిక ద్వారా వెలుగులోకి తెస్తున్నందుకు గౌడ ప్రభంజనం జాతీయ మాసపత్రిక చీఫ్ ఎడిటర్ మంద వేణుగోపాల్ గౌడ్ ను అభినందిస్తున్నట్లు తెలిపారు. త్వరలో గౌడ ప్రభంజనం సేవా చారిటబుల్ ట్రస్ట్ ద్వారా గౌండ్ల ఆడబిడ్డ శ్రీ రేణుకా ఎల్లమ్మ తల్లి నిత్యాన్నదాన సత్రం కొండగట్టులో ఏర్పాటు చేస్తున్నందుకు ఆనందంగా ఉందని గౌడ్ ల కొరకు చేస్తున్న కృషి అభినందనీయం అని అన్నారు. గౌడ ప్రభంజనం సేవా చారిటబుల్ ట్రస్ట్ అభివృద్ధికి తమ వంతు సహాయ సహకారాలు అందజేస్తామని తెలిపారు.ఈ కార్యక్రమంలో ఆదర్శ మాట్రిమోని ఫౌండర్స్ ఆదర్.

## వరి కొనుగోలు కేంద్రం ప్రారంభం



**ముధోల్:09ఏప్రిల్(తెలంగాణ సేన న్యూస్) :** వరి కొనుగోలు కేంద్రాలను రైతులు సద్వినియోగం చేసుకోవాలని ఆర్డీవో కోమల్ రెడ్డి అన్నారు. బుధవారం మండలంలోని అష్ట గ్రామంలో ఐకెపి ఆధ్వర్యంలో వరి కొనుగోలు కేంద్రాన్ని ఆయన ప్రారంభిం చారు. ఈ సంద ర్భంగా ఏర్పాటు చేసి న సమావేశంలో మాట్లాడుతూ రైతు లు ప్రభుత్వం ఏర్పాటు చేసిన కొనుగో లు కేంద్రాల్లోనే వరి ధాన్యాన్ని విక్రయించాలన్నారు. రైతులకు నేరుగా తమ ఖాతాల్లో వరి డబ్బులను జమ చేయడం జరుగు తుందన్నారు. ఏ గ్రేడ్ రకం వరి ధాన్యా నికి రూ.2320బి గ్రేడ్ వరి ధాన్యానికి రూ.2300 ధరను చెల్లించడం జరిగిం దన్నారు. ఈ కార్యక్రమంలో బైంసా మార్కెట్ కమిటీ చైర్మన్ ఆనందరావు పటేల్,తహసిల్దా ర్ శ్రీకాంత్ ఎంపీడీవో శివకుమార్ ఏపీఎం గురుచరణ్ అధ్యక్షురాలు లోలం కవిత, వీడిసి సభ్యులుశ్రీనివాస్, ముత్యం, ఆకుల కిషన్ సాయరెడ్డి, తదితరులున్నారు.

## పేదవారి ఇంట్లో సన్న బియ్యంతో భోజనం స్వీకరించిన మంత్రి వేణుగోపాల్ చారి



**బాసర :తెలంగాణ సేన న్యూస్ :** బాసర మండల కేంద్రంలో తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం సన్న బియ్యం అమలు చేసిన కార్యక్రమాన్ని పేదవారి కడుపు నింపడం కోసమే లక్ష్యం ప్రతి ఒక్క లబ్ధిదారికి 6 కిలోల చొప్పున సన్నబియ్యం అందాలని ప్రభుత్వం లక్ష్యం గతంలో ఏ ప్రభుత్వం ఇయ్యంది సన్న బియ్యం ఈ ప్రభుత్వం అందిస్తుంది. రవీంద్రాపూర్ కాలనీలో గల సంతోష్ ఇంట్లో మాజీ కేంద్రమంత్రి వేణుగోపాల చారి సన్నబియ్యం భోజనాన్ని ఆరగించి ప్రజలకు వివరాలు అడిగి తెలుసుకున్నారు... ప్రజలు సంతోషంగా ఉన్నారని ప్రతిపక్ష పార్టీలు లేని పోనీ ఆరోపణలు చేసి ప్రజల్ని మభ్య పెట్టే ప్రయత్నం చేస్తున్నారని అన్నారు ఈ కార్యక్రమంలో బైంసా మార్కెట్ కమిటీ చైర్మన్ ఆనందరావు పటేల్ బాసర మాజీ సర్పంచ్ మమ్మాయి రమేష్ ఇతర నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు.

## ప్రజాస్వామిక హక్కుల పరిరక్షణకే రాజ్యాంగ పరిరక్షణ యాత్ర

### బోథ్ వ్యవసాయ మార్కెట్ కమిటీ చైర్మన్ భోద్దు గంగారెడ్డి



**ఆదిలాబాద్ జిల్లా ఏప్రిల్ 09 (తెలంగాణ సేన న్యూస్) :** గడిచిన 11 సంవత్సరాల నుండి భారత రాజ్యాంగంపై వివిధ రూపాలలో దాడి జరుగుతూ రాజ్యాంగ హక్కులు హరించే విధంగా కేంద్రంలో అధికారంలో ఉన్న మోడీ ప్రభుత్వం కృషి చేస్తుందని, రాజ్యాంగాన్ని మార్చి గుత్తాధిపత్యం ప్రదర్శించాలని మానవ హక్కులను హరించి వేస్తుందని బోథ్ వ్యవసాయ మార్కెట్ కమిటీ చైర్మన్ భోద్దు గంగారెడ్డి అన్నారు.బోథ్ మండల కేంద్రంలో గల డాక్టర్ బాబాసాహెబ్ అంబేద్కర్ విగ్రహానికి, మహాత్మా గాంధీ పూలమాలలు అర్పించి, జై బాపు, జై భీమ్, జై సంవిధాన్ పాదయాత్రను ప్రారంభించారు.ఈ సందర్భంగా మాట్లాడుతూ మోడీ సర్కారు ప్రజా వ్యతిరేక విధానాలను, సంస్కరణల పేరిట చట్ట సవరణలు చేసి హక్కులను పొందకుండా ఉంచుతూ దేశాన్ని కులం పేరిట మతం పేరిట విభజించే విధంగా రాజకీయ ప్రేరేపిత ఉద్యమాలు చేస్తోందని దానికి వ్యతిరేకంగా భారత రాజ్యాంగ మూల సూత్రాలను కాపాడుతూ దేశ సార్వభౌమత్వాన్ని కాపాడటానికి ఈ పాదయాత్ర చేస్తున్నామని, ఒకే దేశం ఓకే ఎన్నిక, ఒకే దేశం ఒకే చట్టం అని పేరుతో విభజన రాజకీయాలు చేస్తుందని ఎద్దేవా చేశారు రాజ్యాంగ రక్షణకు కాంగ్రెస్ పార్టీ కృషి చేస్తుందని, సంఘ్ పరివార్ విద్వేష రాజకీయాలను ప్రజలకు విడమర్చి చెబుతామని తెలిపారు.ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ జిల్లా అధికార ప్రతినిధి పసుల చంటి, మాజీ మార్కెట్ కమిటీ చైర్మన్ గోర్ల రాజు యాదవ్, షేక్ నాజర్ అహ్మద్ , చెట్ల ఉమేష్, షేక్ షాకీర్, సుద్దుల అరుణ్, గూడూరు వంశీ రెడ్డి, రవి, గంగారెడ్డి, వి రాజశేఖర్, బండారి గంగాధర్, అశోక్,తదితరులు పాల్గొన్నారు.

## ఎన్ ఎస్ యు ఐ 55వ ఆవిర్భావ దినోత్సవ వేడుకలు

### జెండా ఆవిష్కరించిన ఎమ్మెల్యే కుంభం అనిల్ కుమార్ రెడ్డి



**భువనగిరి ప్రతినిధి, తెలంగాణ సేన న్యూస్, ఏప్రిల్ 9 :** ఎన్ ఎస్ యు ఐ 55వ ఆవిర్భావ దినోత్సవ వేడుకలు ఘనంగా నిర్వహించారు. ముఖ్యఅతిథిగా, భువనగిరి ఎమ్మెల్యే కుంభ అనిల్ కుమార్ రెడ్డి జెండా ఆవిష్కరణ భావించారు.జిల్లా ప్రధాన కార్యదర్శి సురుపంగ చందు ఆధ్వర్యంలో ఏర్పాటుచేసిన కార్యక్రమంలో పాల్గొన్నారు.ఎన్ ఎస్ యు ఐ స్థాపనకు కృషి చేసిన ఇందిరా గాంధీ చిత్రపటానికి పూలమాలవేసి నివాళులు అర్పించారు.సందర్భంగా విద్యార్థి సంఘు నాయకులకు కార్యకర్తలకు స్వీట్లు తినిపిస్తూ ఆవిర్భావ దినోత్సవ శుభాకాంక్షలు తెలిపారు.

## బిందెశ్వర్ ప్రసాద్ మండల్ కమిషన్ చైర్మన్ బీసీల ఆరాధ్య దైవం జ్ఞాపకార్థం అవార్డుల



**తెలంగాణ సేన న్యూస్ :** హైదరాబాద్ గౌలిగూడ.. హైదరాబాద్ పార్లమెంట్ ఎంపీ కాంటెస్టెండు అభ్యర్థి ప్రముఖ బీసీ నాయకులు గడ్డం శ్రీనివాస్ యాదవ్‌ను ఆహ్వా నించిన బీసీ ఐక్యవేదిక తెలంగాణ రాష్ట్ర అధ్యక్షులు బేరి రామచంద్ర యాదవ్ బృందం.బషీర్బాగ్ ప్రెస్ క్లబ్ లో బిందెశ్వర్ ప్రసాద్ మండల్ బీసీల ఆరాధ్య దైవం జ్ఞాపకార్థం మండల్ అవార్డుల ఫంక్షన్ తేదీ 13 ఏప్రిల్ 2025 ఆదివారం ఏర్పాటు చేయడం జరిగింది. అవార్డుల ఫంక్షన్ సమావేశానికి ప్రముఖ బీసీ ఎస్సీ ఎస్టీ మరియు మైనార్టీ నాయకులను పెద్దలను ఆహ్వానించడం జరిగింది ఇందులో భాగంగా హైదరాబాద్ నుండి ఎంపీగా పోటీ చేసిన హైందవి డిగ్రీ పీజీ కాలేజ్ విద్యాసంస్థల అధినేత గడ్డం గంగాధర్ ట్రస్ట్ చైర్మన్ ఎంతోమంది పేద విద్యార్థులకు ఉచితంగా విద్య అందిస్తున్న గడ్డం శ్రీనివాస్ యాదవ్ గారిని మర్యాదపూర్వకంగా ఆహ్వానించడం జరిగింది.శ్రీనివాస్ యాదవ్ గారు కూడా గౌరవప్రదంతో తప్పకుండా అవార్డు ఫంక్షన్కు మిత్రులు నా కార్యకర్తలతో సహా వచ్చి అవార్డు ఫంక్షన్ విజయవంతం చేస్తానని బేరి రామచంద్ర యాదవ్ తో చెప్పడం జరిగింది. బేరి రామచంద్ర యాదవ్.

## ఘనంగా ఎన్ ఎస్‌యుఐ 54వ ఆవిర్భవ వేడుకలు నిర్వహించిన జంగం శశిధర్ నిర్మల్ జిల్లా నాయకులు



**బాసర తెలంగాణ సేన ఏప్రిల్ 09 :** నిర్మల్ జిల్లా బాసర మండల కేంద్రంలో ఎన్ ఎస్ వి ఐ 54వ ఆవిర్భవ దినోత్సవాన్ని నిర్మల్ జిల్లా నాయకులు జంగం శశిధర్ బాసర మండల కేంద్రంలోని బాలికల ప్రభుత్వ పాఠశాలలో నిర్వహించారు. అనంతరం స్థానిక ప్రభుత్వ పాఠశాలలో జంగం శశిధర్ మరియు వారి బృందం విద్యార్థులకు పుస్తకాలు పంపిణీ చేశారు అలాగే పాఠశాల సిబ్బందితో కలిసి పలు మొక్కలను నాటారు.ఈ సందర్భంగా జంగం శశిధర్ మాట్లాడుతూ ఎన్ ఎస్ యు ఐ 55వ ఏళ్ల చరిత్రలో విద్యార్థుల హక్కుల కోసం సామాజిక సేవల కోసం ఎన్నో పోరాటాలు చేసింది ఈ తత్వాన్ని అనుసరిస్తూ మనం యువత సమాజం లో మార్పు తీసుకురావాలని అన్నారు అలాగే విద్యారంగంలో విద్యార్థుల సమస్యలను పరిష్కరినికి ఎల్లప్పుడూ ముందుంటుందని, నిరుద్యోగ సమస్యలు ఫీజుల భారం, విద్యా నాణ్యత వంటి అంశాలపై పోరాటం జంగం శశిధర్ తెలిపారు. ఈ కార్యక్రమంలో బాసర మండల ఎన్ ఎస్ యు ఐ నాయకులు గుడ్డోళ్ల సాయి, ఎర్రం అఖిల్, సజ్జాద్, తోఫిక్ అర్సలాన్, మౌలా, అన్సార్, మరియు బాసర కాంగ్రెస్ పార్టీ నాయకులు కృష్ణ గారు,ఆత్మ రామ్ మరియు బాసర ప్రభుత్వ బాలికల పాఠశాల ఉపాధ్యాయులు తదితరులు పాల్గొన్నారు.

## అయిత సత్యనారాయణ కు ఘన సన్మానం



**తెలంగాణ సేన న్యూస్ :** సిద్దిపేట జిల్లా గజ్వేల్ పట్టణ ఆర్యవైశ్య మహాసభ పట్టణ అధ్యక్షుడు అయిత సత్యనారాయణ కు శాలువాతో సత్కరించి అభినందనలు తెలిపిన గజ్వేల్ రైస్ మిల్లర్స్ అసోసియేషన్ అధ్యక్షుడు ఎన్ బి ప్రభాకర్ మాట్లాడుతూ అయిత సత్యనారాయణ సమాజ సేవలో ముందు వరుసలో ఉంటూ మంచి గుర్తింపు తెచ్చుకున్న అయిత సత్యనారాయణ జన్మదినం సందర్భంగా వారికి సన్మానం చేసి జన్మదిన శుభాకాంక్షలు తెలపడం జరిగిందని అన్నారు ఈ కార్యక్రమంలో ఆర్యవైశ మహాసభ సిద్దిపేట జిల్లా ఉపాధ్యక్షుడు మల్యాల భద్రయ్య, ఉత్తునూరి సంపత్,సామాజిక కార్యకర్త తాండా బాలకృష్ణ గౌడ్, తదితరులు పాల్గొన్నారు.

## బీర్ల శివమణికి జన్మదిన శుభాకాంక్షలు తెలిపిన అభిమానులు



**భువనగిరి ప్రతినిధి, తెలంగాణ సేన న్యూస్, ఏప్రిల్ 9 :** ప్రభుత్వ విప్ ఆలేరు ఎమ్మెల్యే బీర్ల ఐలయ్య, బిర్లా ఫౌండేషన్ చైర్మన్ అనిత దంపతుల కుమారుడు శివమణి జన్మదినం సందర్భంగా పలువురు అభిమానులు శుభాకాంక్షలు తెలిపారు. యాదగిరిగుట్ట లోని బిర్లా నిలయంలో జరిగిన వేడుకలలో యువజన కాంగ్రెస్ రాష్ట్ర కార్యదర్శి ఎనగండ్ల సుధాకర్, తుర్కపల్లి మండల కాంగ్రెస్ పార్టీ వర్కింగ్ ప్రెసిడెంట్ ఎరుకల వెంకటేష్ గౌడ్, దత్తాయపల్లి గ్రామ శాఖ అధ్యక్షుడు దేవరపల్లి మల్లేశం, నాయకులు జేరిపోతుల నరేందర్, కోట కరుణాకర్, పల్లె పార్టీ మాతయ్య తదితరులు పాల్గొన్నారు.

## యాసంగి వడ్ల కొనుగోలు కేంద్రం ప్రారంభం



**తెలంగాణ సేన న్యూస్ ఏప్రిల్09 :** బాసర నిర్మల్ జిల్లా:- బాసర మండల కేంద్రంలో యాసంగి వడ్ల కొనుగోల కేంద్రాన్ని ప్రారంభం రైతుల పండించిన వరి ధాన్యాన్ని మద్దతు ధరకు కొనుగోలు చేసేందుకు రైతుల సౌకర్యార్థం ప్రభుత్వం అందుబాటులో కొనుగోలు కేంద్రాలను ఏర్పాటు చేసినట్లు భైంసా మార్కెట్ కమిటీ చైర్మన్ అనంతరావు పటేల్ ప్రారంభించారు బుధవారం బాసర మండల కేంద్రంతో పాటు. కీర్గుల్.కె గ్రామం ప్రారంభించారు బాసర పి ఏ సి ఎస్ కీర్గుల్ కె ఐకెపి ఆధ్వర్యంలో ఏర్పాటుచేసిన వరి ధాన్యం కొనుగోలు కేంద్రాలను ప్రారంభించారు . ఈ సందర్భంగా మార్కెట్ కమిటీ చైర్మన్ ఆనందరావు పటేల్ మాట్లాడుతూ ఏ గ్రేడ్ వరి ధాన్యాన్ని క్వింటాళ్లు రూ 2230. బి గ్రేడ్ 2180 చొప్పున కొనుగోలు చేస్తున్నట్లు తెలిపారు. ధాన్యం 14 శాతం తేమ ఉండే విధంగా ఆరబెట్టాలని సూచించారు ధాన్యం విక్రయ డబ్బులు నేరుగా రైతుల ఖాతాల్లో జమ కానున్నట్లు తెలిపారు రైతులు పండించిన వడ్లు పంట ఒక్క గింజ ఉన్న ప్రభుత్వం తీసుకుంటున్నదని తెలియజేశారు రైతులు పండించిన పంట దళారులకు అమ్మకుండా ప్రభుత్వానికి అన్ని సద్వినియోగం చేసుకోవాలని బాసర మండల అధ్యక్షుడు మమ్మాయి రమేష్ వెల్లడించారు. కార్యక్రమంలో మాజీ కేంద్రమంత్రి వేణుగోపాల్ చారి. భైంసా ఆర్డీవో . బాసర మండల తాసిల్దార్ పవన్ చంద్ర. పి ఏ సి ఎస్ చైర్మన్ వెంకటేష్ గౌడ్. మాజీ సర్పంచులు మమ్మాయి రమేష్. మాజీ సర్పంచ్ లక్ష్మణరావు . తదితరులు పాల్గొన్నారు.

## చలివేంద్రాలను ప్రజలు సద్వినియోగం చేసుకోవాలి

### నల్గొండ ఆర్ డి ఓ అశోక్ రెడ్డి



**శాలిగౌరారం ఏప్రిల్ 9,తెలంగాణ సేన :** మండుతున్న ఎండలకు స్వచ్ఛంద సేవలు ఏర్పాటు చేసిన చలి వేంద్రాలను ప్రజలు సద్వినియోగం చేసుకోవాలని నల్లగొండ ఆర్ డి ఓ యానాల అశోక్ రెడ్డి కోరారు. బుధవారం శాలిగౌరారం లోని స్టేట్ బ్యాంక్ ఎదురుగా చైత్ర ఫౌండేషన్ చైర్మన్ యంగలి రామకృష్ణ గౌడ్ ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన చలివేంద్రాన్ని ఆర్ డి ఓ అశోక్ రెడ్డి ప్రారంభించారు. ఈ సందర్భంగా అశోక్ రెడ్డి మాట్లాడుతూ వివిధ గ్రామాల ప్రజలు మండల కేంద్రానికి వస్తుంటారని వారికి మండు వేసవిలో దాహార్తి తీర్చడానికి చలి వేంద్రకేంద్రాలు ఎంతో ఉపశమనం కలిగిస్తాయన్నారు. చైత్ర ఫౌండేషన్ ఆధ్వర్యంలో జిల్లా వ్యాప్తంగాఎన్నో సేవా కార్యక్రమాలను నిర్వహించడం అభినందనీయమన్నారు. ఈ కార్యక్రమం లో శాలిగౌరారం తహసీల్దార్ పి. యాదగిరి, శాలిగౌరారం స్టేట్ బ్యాంక్ మేనేజర్ వై. శ్రీనివాసరావు, తెలంగాణ గ్రామీణ బ్యాంక్ బ్యాంక్ మేనేజర్ జామ్లా నాయక్, లయన్స్ క్లబ్ చార్టర్ ప్రెసిడెంట్ బుడిగె శ్రీనివాసులు, లయన్స్ క్లబ్ అధ్యక్షులు డెంకల సత్యనారాయణ, ఉపాధ్యక్షులు సీఎం రెడ్డి,మారం వేణుగోపాల్ రెడ్డి,ప్రతినిధులు దునక వెంకన్న, రామడుగు వెంకట్రామశర్మ,శేఖర్ బాబు గుండ్ల రామ్మూర్తి, జోగు శ్రీనివాస్,దాచవరం జగదీష్ బాబు,బట్ట చిన సైదులు, కప్పల శ్రీకాంత్,యూత్ కాంగ్రెస్ మండల అధ్యక్షులు బొల్లికొండ గణేష్,నాయకులు బాకీ వెంకన్న, మాగి రవి, ఆర్ ఐ అజారుద్దీన్ తదితరులు పాల్గొన్నారు.

## మార్కెట్ డిమాండ్ ఉన్న పంటల సాగుపై అవగాహన కార్యక్రమం



**మహబూబాబాద్, తెలంగాణ సేన ఏప్రిల్.09 :** మార్కెట్ డిమాండ్ ఉన్న పంటల సాగు అవగాహనలో భాగంగా బుధవారం కేసముద్రం, ఇనుగుర్తి, నెల్లికుదురు, తొర్రూరు, డోర్నకల్, తదితర మండలాల్లో మల్బరీ సాగు పై పట్టు పరిశ్రమ శాఖ ఉప సంచాలకులు ముత్యాల రావు అధ్యక్షతన అవగాహన కార్యక్రమం,నిర్వహించారు.ఈ సందర్భంగా జిల్లా ఉద్యాన వన మరియు పట్టు పరిశ్రమ శాఖ అధికారి జీనుగు మరియన్న మాట్లాడుతూ ప్రస్తుతం రైతులు సాగు చేస్తున్న వరి, పత్తి, మొక్కజొన్న, మిరప పంటల,కు,ప్రత్యామ్నాయంగా మార్కెట్ డిమాండ్ ఉన్న మల్బరీ సాగు చేయాలని రైతులందరితో అన్నారు. మల్బరీ సాగు చేస్తూ రైతులకు 2 ఎకరాలకు 3 లక్షలు రూపాయల నికర ఆదాయం,పొందుతున్నారన్నారు. మల్బరీ సాగు కు మొక్కల పై, పట్టు పురుగుల పెంపకం షెడ్ నిర్మాణం కు, స్టాండులు, మెటీరియల్ మొదలైన వాటికి 4 లక్షల వరకు రాయితీ ప్రభుత్వం కల్పిస్తుంది అని తెలిపినారు. మొక్క నాటిన నుండి పట్టు గూళ్ళు మార్కెటింగ్ వరకు రైతు లు పాటించవలసిన పలు మేలైన యాజమాన్య పద్ధతులు ను రైతులకు తెలిపినారు. రైతులు బోర్లు, బావులు క్రింద ఆయిల్ పామ్, పండ్ల తోటలు, కూరగాయలు, ఆకు కూరలు, పుదీనా,పూలు, సుగంధ ద్రవ్యాలు, మల్బరీ, మునగ, వెదురు, ఔషద పంటలు, తదితర మార్కెట్ డిమాండ్ ఉన్న పంటలు సాగు చేసి ఎకరానికి లక్ష రూపాయలు ఆదాయాన్ని పొందాలని తెలిపినారు. ఈ సందర్భంగా మల్బరీ విజయ గాథల కరపత్రాలను ఈ కార్యక్రమంలో ఆవిష్కరించారు. ఈ కార్యక్రమంలో జిల్లా ఉద్యాన మరియు పట్టు పరిశ్రమ శాఖ అధికారి జీనుగు మరియన్న, ఖమ్మం మరియు మహబూబాద్ జిల్లా పట్టు పరిశ్రమ శాఖ అధికారులు సురేష్, బి.వెంకన్న, రాజయ్య పలువురు అభ్యుదయ రైతులు పాల్గొన్నారు.

## ఎమ్మార్వో కార్యాలయంలో అవినీతిపై ఆర్డిఓకు ఫిర్యాదు చేసిన కాంగ్రెస్ నాయకులు



**హైదరాబాద్, తెలంగాణ సేన న్యూస్, ఏప్రిల్ 9 :** సికింద్రాబాద్ తాసిల్దార్ కార్యాలయంలో అవినీతిని నిర్మూలించాలని కోరుతూ కాంగ్రెస్ పార్టీ నాయకులు బుధవారం సికింద్రాబాద్ ఆర్డీవో పి. సాయిరాం కు వినతిపత్రం చేశారు. కాంగ్రెస్ పార్టీ బన్సీలాల్ పేట్ డివిజన్ అధ్యక్షుడు ఐతా చిరంజీవి మాట్లాడుతూ నిరుద్యోగులకు ఉపాధి కల్పించడానికి సీఎం రేవంత్ రెడ్డి ప్రవేశపెట్టిన రాజీవ్ యువ వికాసం పథకానికి తప్పనిసరిగా కుల, ఆదాయ ధ్రువీకరణ పత్రాలు అవసరమని అన్నారు. ఇందుకోసం ఎస్సీ, బీసీ, మైనార్టీ వర్గాల ప్రజలు ఎమ్మార్వో కార్యాలయంలో ఆన్ లైన్ ద్వారా దరఖాస్తు చేసుకుంటే, సరిగ్గా క్షేత్ర స్థాయిలో పరిశీలన చేయకుండా సికింద్రాబాద్ మండల రెవెన్యూ కార్యాలయానికి వచ్చి లంచం ఇచ్చిన వారికి ధృవీకరణ పత్రాలు మంజూరు చేస్తున్నారని ఆయన ఫిర్యాదుల పేర్కొన్నారు. లంచం ఇవ్వని వారికి రెండు లక్షలకు పైగా ఆదాయం ఉన్నట్లు ఇన్ కం సర్టిఫికెట్ జారీ చేయడం వల్ల వారు రాజు యువ వికాసం పథకంలో రుణం తీసుకోవడానికి అనర్హులుగా మారుతున్నారని చిరంజీవి అన్నారు. దీనిపై సికింద్రాబాద్ ఆర్డీవో వెంటనే తాసిల్దార్ కార్యాలయాన్ని సందర్శించి అక్కడ జరుగుతున్న అవినీతిని నిర్మూలించాలని, పేదలకు న్యాయం చేయాలని ఆయన కోరారు. ఎమ్మార్వో కార్యాలయంలోని సిబ్బందికి ఫోన్ పే, గూగుల్ పే ద్వారా రూ. 500 చొప్పున చెల్లించిన రసీదులను వారు ఆర్డీవోకు చూపించారు.

## ఈ నెల 27 వ తేదీన జరిగే రజతోత్సవ సభకు గద్వాల నియోజకవర్గం నుంచి పెద్ద ఎత్తున తరలి రావాలి




**తెలంగాణ సేన న్యూస్, ఏప్రిల్ 9 :** బాసు హనుమంతు నాయుడు గారి ఆధ్వర్యంలో బిఆర్ఎస్ రజతోత్సవ సన్నాహక సమావేశానికి ముఖ్య అతిథిగా హాజరైన మాజీ మంత్రివర్యులు సింగిరెడ్డి నిరంజన్ రెడ్డి కెసిఆర్ గారి నాయకత్వములో ఏప్రిల్ 27న వరంగల్ నందు జరగనున్న బిఆర్ఎస్ పార్టీ రజతోత్సవ సభను విజయవంతం చేయాలని మాజీ మంత్రి సింగిరెడ్డి నిరంజన్ రెడ్డి అన్నారు...బుధవారం గద్వాల నియోజకవర్గం బిఆర్ఎస్ పార్టీ ఇంచార్జి బాసు హనుమంతు నాయుడు గారి అధ్యక్షతన జిల్లా పార్టీ కార్యాలయంలో జరిగిన సన్నాహక సమావేశానికి ముఖ్య అతిథిగా మాజీ వ్యవసాయ శాఖ మంత్రివర్యులు సింగిరెడ్డి నిరంజన్ రెడ్డి గారు హాజరయ్యారు.... గద్వాల నియోజకవర్గం నుంచి తరలివచ్చిన కార్యకర్తలకు నిరంజన్ రెడ్డి గారు దిశ నిర్దేశం చేశారు.

**ఈ సందర్భంగా మాజీ మంత్రి మాట్లాడుతూ**

18 రోజులలో నాయకులు మండల,గ్రామ సమావేశాలు పార్టీ పతాక ఆవిష్కరణ చేసి సభ విజయవంతం చేయుటకు కృషి చేయాలని,రజతోత్సవ సభను విజయవంతం చేయుటకు గ్రామగ్రామాన సమావేశాలు సోషల్ మీడియా వేదికగా ప్రచారం నిర్వహించి కార్యకర్తలను,ప్రజలను సమాయత్తం చేయాలని పిలుపునిచ్చారు.25ఏండ్ల బిఆర్ఎస్ ప్రస్థానాన్ని రజతోత్సవ సభ ద్వారా భావితరాలకు స్పూర్తి కలిగించాలని కోరారు.తెలంగాణ ఆస్తి కెసిఆర్ అని 14ఏండ్ల ఉద్యమ చరిత్ర,10ఏండ్ల అధికారంలో తెలంగాణ కెసిఆర్ నాయకత్వములో సుభిక్షంగా మారిందని కొంతమది కుట్రలు కుతంత్రాల వల్ల అధికారం కోల్పోయిన ప్రజలలో అభిమానం తగ్గలేదని,అధికార కాంగ్రెస్ పార్టీ సంక్షేమ పథకాలు అమలు చేయడంలో ఘోరంగా విఫలమైందని కెసిఆర్ విలువ బిఆర్ఎస్ పార్టీ అవసరం ప్రజలకు తెలిసివచ్చింది అని అన్నారు.నియోజకవర్గ వ్యాప్తంగా పెద్ద ఎత్తున పార్టీ శ్రేణులు తరలివచ్చి సభను విజయవంతం చేయాలని మాజీ మంత్రి సింగిరెడ్డి నిరంజన్ రెడ్డి గారు పిలుపునిచ్చారు.ఈ కార్యక్రమంలో మాజీ జడ్పీటీసీ, బాసు శ్యామల హనుమంతు నాయుడు,మాజీ ఎంపీపీ మనోరమ్మ,మాజీ గ్రంథాలయ చైర్మన్ పటేల్ విష్ణువర్ధన్ రెడ్డి,బిఆర్ఎస్ పార్టీ రాష్ట్ర నాయకులు నాగర్ దొడ్డి వెంకట రాములు,విజయ్ కుమార్,పార్టీ సీనియర్ నాయకులు చక్రధర్ రావు,మోనేష్,ఆతుకూరి రెహమాన్,డి.శేఖర్ నాయుడు,గంజిపేట రాజు,మాజీ ఎంపీటీసీలు బీచుపల్లి,ఎస్.రాము నాయుడు,కురవ పల్లయ్య, వెంకటేష్, వెంకటేష్ నాయుడు,ఎండి.మాజ్,బిఆర్ఎస్ పార్టీ ఉద్యమ నాయకులు టవర్ ముక్బాల్,శ్రీ రాములు, కృష్ణ రెడ్డి,తిరుమలేష్, బాసు గోపాల్,సామెలు,కంగారు తిమ్మప్ప, రాజు, వాల్మీకి నాగరాజు,మద్దిలేటి,నరసింహులు, మాజీ సర్పంచ్,ఎంపీటీసీ లు,వార్డ్ మెంబర్లు,పార్టీ సీనియర్ నాయకులు,కార్యకర్తలు, యూత్ సభ్యులు,మరియు తదితరులు పాల్గొన్నారు.

# జాయ సేనాపతి

చారిత్రక కాల్పనిక నవల



నీలాంబ ఉరివేసుకుని చనిపోయిన మరునాడే.. కళామందిరానికి వచ్చింది లలితాంబ. వెళ్లి దూరంగా కొందరు మహిళా కవయిత్రుల మధ్య కూర్చుంది. ఎక్కడో ఇద్దరి చూపులూ కలుసుకున్నాయి.. విడిపోయాయి. ఇద్దరి మధ్య పూర్తి నిశ్శబ్దం! అదొక నృత్త విన్యాసం.. దాని అర్థం ఆ పరమేష్టికే తెలియాలి!! జీవితం.. కనీసపు శారీరకతృష్ణ కూడా తీరని ఓ ఎండిన మోడుగానే బతుకు ముగిసిపోతుందా!? నీలాంబక్కను తల్పంపై అలా చూసేసరికి ఆరోజు లలితాంబ చేతిని తన గుండెకు తాకించడం తప్పయిందా?.. అప్పటికే తమమధ్య ఆమె కోరుకున్న భోగినీ పండుగ జరిగినట్లు భావించి ఆ సంతోషంలో.. శారీరక బాధల నుంచి విముక్తి కోరుకుని ఉరి వేసుకుందా!? అది కూడా ఖర్మకొద్దీ ఆ రోజునే.. ప్చ్! నీలాంబ మరణం కలిగించిన లోలోన ఘర్షణను మర్చిపోవడానికి అన్నట్లు ఈ పెళ్లిపనులు మీదికెత్తుకున్నాడు జాయచోడుడు. రాత్రింబవళ్లు మరో ఆలోచన రాకుండా అన్నీ తానై నిర్వహిస్తున్నాడు.కాకతీయ సామంత రాజ్యాలన్నీ కూడా గణపాంబ వివాహం తెచ్చిన ఉత్సవ వాతావరణంతో సంబరాలను జరుపుకొంటున్నాయి. సంబరాలతో పులకించిపోతోంది అనుమకొండ మహానగరం. నగరమంతా చలువ తాటాకులతో పెళ్లిపందిరులు వేస్తున్నారు. ఇక కాకతీయకోట, అందులో ఉన్న నియోగాలు, భవనాలు, రాజప్రాసాదాలు, రాజనగరి అన్నిటా సంతోష సందడులే. రాజనగరి మరీమరీ వెలిగిపోతోంది. రాజ్యమంతటా ఆనందసంద్రాలు పొంగి పొరలుతున్నాయి. పెళ్లి బరువు బాధ్యతల నడుమ కాబోయే కాకతీయ వారసులపై ఓ కన్నేసి ఉంచాడు జాయచోడుడు. ముఖ్యంగా పెద్ద మేనల్లుడు రుద్రమదేవుడు, రెండవ మేనల్లుడు మురారిదేవుడు.. వాళ్లిద్దరి కదలికలు, ఉత్సాహ ఉద్వేగాలు.. పెళ్లి సంబరాల్లో వాళ్ల ఆటపాటలు.. అన్నీ పరిశీలిస్తున్నాడు. హరిహరుడు, మురారి విసురునాడులోని గురుకులంలో యుద్ధవిద్యలు అభ్యసిస్తుండగా.. హరిహరుడు కాలధర్మం చెందాడు. మురారి అక్కడే చదువు కొనసాగిస్తున్నాడు. గణపాంబ పూర్తిగా రాజప్రాసాదంలోనే రాజగురువుల వద్ద చదువుకుంటుండగా.. రుద్రమదేవుడు త్రిపురాంతకం గోళకిమఠంలోని విద్యాకేంద్రంలో చదువుతున్నాడు. చదువుతోపాటు యుద్ధవిద్యల్లో కూడా నిష్ణాతుడని విన్నాడు. జాయచోడుని నాజూకు శరీరం రాలేదు గానీ.. అందంలో మేనమామకు తీసిపోడు మురారి. చుట్టూ పదిమంది మిత్రులను వెంటేసుకుని ఎప్పుడూ ఘళ్లుఘళ్లున నవ్వుతూ కేరింతలలో కనిపిస్తున్నాడు మురారి. రుద్రమదేవుడి పక్కన కూడా ఉన్నారు మిత్రులు.. కాదుకాదు అంతా మిత్రురాళ్లు! ఆశ్చర్యపోయాడు. రుద్రమదేవుడు.. గణపతి %-% సోమల దంపతుల ద్వితీయ సంతానం. చూపులకు ఏదో వింత శరీరుడిలా తోచాడు జాయచోడునికి. కాకతీయవంశానికి కాబోయే వారసుడు.. అతని ఆహార్యం వింతగా ఉంది. కంచుకంపై బంగారపు కవచం ధరించాడేమిటి? పరీక్షగా చూస్తే.. అది వక్షస్థలాన్ని నొక్కిపెడుతున్నట్లు! మరింత పరీక్షగా చూస్తే.. చూడకూడని యుక్తవయస్కురాలి యువ సమున్నతాలను దాచడానికి ప్రయత్నం చేస్తున్నట్లుగా తోచింది. సాధారణంగా యుద్ధవీరులైన మహిళలు అలాంటి కవచాలను ధరిస్తారు. కానీ యువ రారాజు, యుద్ధరంగంలో ఉన్నట్లు అక్క పెళ్లిసంబరాలలో దుస్తులపై కవచం ధరించడం ఏమిటి?! రుద్రమదేవుని జనన సమయంలో రాజ్యంలో చెలరేగిన వాద ప్రతివాదాలు గుర్తొచ్చాయి జాయచోడునికి. చతుష్పథం వద్ద మిత్రుల చర్చలు కళ్లముందు కదలాడాయి. ఇతనికోసమా అప్పట్లో రాజ్యమంతా అట్టుడికిపోయింది?! ఇతనా కాబోయే చక్రవర్తి? ఇతనా పరిణత రాజకీయవేత్త, రణరంగ నిపుణుడు, ఆయన కలలోకి వచ్చినా శత్రువు గుండె ఆగి మరణిస్తాడని కవులు కీర్తించే గణపతిదేవుని వారసుడు? అతణ్ని ఎగాదిగా చూసి జాయచోడుని ఆనందం ఆవిరైపోయింది. అప్పుడే రుద్రమదేవుడు కూడా జాయచోడుణ్ని పరిశీలనగా చూస్తున్నాడు. తననే చూస్తున్న రుద్రమదేవుణ్ని చూసి పలకరింపుగా నవ్వాడు జాయచోడుడు. అతను తిరస్కారంగా చూసి మూతి తిప్పుకొని వెళ్లిపోయాడు.

**దిమ్మెరపోయాడు జాయచోడుడు. వీరయువకుడు అలా మూతి తిప్పడం!??**

అభినయాలు ఎన్నిరకాలో, ప్రతి శరీరభాగ కదలికలు ఎలా ఉండాలో సప్రమాణంగా చెప్పగల మహానాట్యకారుడు జాయచోడుడు విభ్రాంతి చెందాడు. ఆ మూతి తిప్పడం?? ఎటువెళ్లినా.. ఏమి చేస్తున్నా.. ఆ మూతి తిప్పుడు దృశ్యమే మరీమరీ జాయచోడుని కళ్లముందు కదలాడుతోంది. అతనిపై దృష్టిపెట్టాడు జాయచోడుడు. అతడు ఎవ్వరితో కలవడంలేదు. పక్కన ఇద్దరు పరిచారికలు అన్నీ సమకూరుస్తూ అతని వెన్నంటి ఉన్నారు. 'వెన్నంటి ఉన్నారు' అనే కంటే.. ఎవ్వరినీ కలవకుండా కాపలా కాస్తున్నారు అనొచ్చు.వెలనాడు కార్యాలయంలోనే పనిచేస్తూ జాయచోడుడు అనుమకొండ వచ్చిన నాటినుంచి తిరిగి ఆయన ఆంతరంగిక వార్తాహరుడుగా వ్యవహరిస్తున్న వృద్ధుడైన అంకమరట్టని పిలిచి రుద్రమదేవుని కదలికలు పరిశీలించమన్నాడు. మరునాడు అంకమరట్ట చెప్పాడు చెవిలో.. "యువరాజుగారిలో అబ్బాయి కంటే అమ్మాయి లక్షణాలు ఎక్కువగా ఉన్నాయని యువకులే నవ్వుకుంటున్నారు. పైగా యువరాజుగారు యువకుల చెయ్యి తగిలినా చిరాకు పడిపోతున్నారట మహారాజా! ఇక భుజంపై చెయ్యి వేస్తే యుద్ధమేనట!". చలువపందిళ్లు వేస్తున్నచోట ఉన్నాడు రుద్రమదేవుడు. యువకులంతా కబుర్లు చెప్పుకొంటూ పనిచేస్తుంటే.. అతను మాత్రం ఇద్దరు చెలికత్తెల మధ్య చెంపకు చెయ్యి ఆన్చి విస్ఫారిత నేత్రాలతో చూస్తున్నాడు. చెలికత్తెలు ఏదో చెప్తున్నారు. ముగ్ధ మనోహరంగా అచ్చమైన తెలుగింటి ఆడపిల్లలా నవ్వుతున్నాడు. నవ్వుతున్నప్పుడు ఆ బుగ్గలపై బుజ్జిబుజ్జి చొట్టలు చూడముచ్చటగా కనిపించీ కనిపించకుండా వచ్చి పోతున్నాయి. జాయచోడుని మనసంతా విచారం అలుముకుంది. రుద్రమదేవుడు కేవలం స్త్రీ అయితే ఎంత కన్నులపండువగా ఉంటుంది! తల్లిలా ఛాయ తక్కువైనా.. అందానికి తిరుగులేదు!!

**భగవంతుడా.. బావగారికి ఎంత పెద్ద పరీక్ష పెట్టావయ్యా!!**

ప్చ్.. బావగారితో వీడి గురించి చర్చించాలి అనుకుంటూ గణపాంబ ఉన్న మందిరంలోకి ప్రవేశించాడు. ఎదురుగా గణపాంబను అలంకరిస్తున్నారు సైరంధ్రిలు, పుష్పలావికలు. సహకరిస్తూ హాస్యమాడుతున్న మిత్రురాళ్లు, బంధువుల్లోని యువతులు. అదొక యువ యవ్వన కెరటాలు ఎగసిపడుతున్న సంద్రం. ఆ మందిరమంతా విరిసిన నవ్వుల నవ సుమపరిమళంతో పల్లవించి ప్రవహిస్తోంది. 'తను ఆ యవ్వనప్రాయపు సవ్వడులను దాటిపోయాడేమో..' పలకరింపుగా నవ్వి వెనుదిరిగాడు. "మామా.." పిలిచింది గణపాంబ. ఆగి వెనుదిరిగి చూశాడు. గణపాంబ ఆత్మీయంగా పరిగెత్తుకు వచ్చింది. "వీడు.. నా తమ్ముడు. రుద్రమదేవుడు!". "ఆరోజు తండ్రిగారు పరిచయం చేశారుగా పెద్దతల్లి. కానీ, మాట్లాడలేదు" అన్నాడు రుద్రమదేవుణ్ని ఎగాదిగా చూస్తూ. "రుద్రా.. జాయచోడదేవుడు మామ. వినే ఉంటావు. దైవం ప్రసాదించిన మామ. ఎవరికోగానీ, ఇలాంటి మామ దొరుకడు. మహాయోధులు, మహానాట్యకారులు కూడా. అంతేకాదు తండ్రిగారికి అత్యంత నమ్మకస్తులు.." గొప్పగా చెప్పింది గణపాంబ. "విన్నాను. విన్నాను. పిఠాపుర యుద్ధంలో తండ్రిగారికి ఆయుధం అందించిన తీరు తండ్రిగారు ఎప్పుడూ చెబుతుంటారు. త్రిపురాంతకంలో మా యుద్ధగురువులు కూడా మామ ప్రతిభను పాఠాల వేళ ప్రస్తావిస్తుంటారు. ఇప్పుడు దగ్గరగా చూస్తున్నాను" అన్నాడు రుద్రమదేవుడు తిప్పుకొంటూ.అతని గొంతు.. హతవిధీ! ఎంత అన్యాయం చేశాడు దేవుడు. గొంతుకూడా స్త్రీలాలిత్యంతో ఎంత శ్రావ్యంగా ఉంది! రాత్రి ఆంతరంగిక మందిరంలో గణపతిదేవుడితో అన్నాడు జాయచోడుడు. "రుద్రమదేవుడి అంశంలో.. దేవుడు అన్యాయం చేశాడు బావగారు!". పెళ్లి ఏర్పాట్లలో చాలా అలసిపోయినట్లు ముఖం పెట్టాడు గణపతిదేవుడు. "వాడు.. అక్కడే ఇంకా బాగాచదివి ప్రవర్ధిష్ణువు కావాలి. కానీ, అక్కపెళ్లి చూడాల్సిందేనని పట్టుబట్టి మరీ వచ్చాడు. ప్చ్! నిద్ర వస్తోంది జాయా.." అన్నాడు ఆవులిస్తూ. ఆయన ముక్తసరిగా సంభాషణ ముగించి.. 'వెళ్లిపో!' అన్నట్లు మాట్లాడటం ఆశ్చర్యపరచింది. మరునాడు రాజనగరిలో వివాహనికొచ్చిన అతిథులకు నాట్య ప్రదర్శనలు ప్రారంభమయ్యాయి. మొదటి ప్రదర్శనే జాయచోడుని నృత్తం. తొలి ప్రదర్శన కావడం.. అదీ జాయచోడుడు నర్తించనుండటంతో రాజనగరి నాట్యమండపం కిక్కిరిసిపోయింది.అందరూ ఆయన నృత్త విన్యాసాన్ని శారీరక కదలికలను విభ్రాంతితో చూస్తున్నారు. సాక్షాత్తూ నటరాజు కైలాసం వీడి అనుమకొండ వచ్చినట్లు.. ఆడుతున్నాడు జాయచోడుడు. కానీ, అతనిలో ఏకాగ్రత లేదు. భావప్రకటన విరుద్ధంగా ఉంది. పాద ముద్రలు తడబడుతున్నాయి. హస్తముద్రలైతే ఘోరం. కానీ, ప్రేక్షకులు ఎప్పటిలాగే విస్మయంతో చప్పట్లు కొట్టి ఆయనను అభినందనలతో ముంచెత్తారు. తీవ్ర విషాదంలో కూరుకుపోయాడు జాయచోడుడు. మొదటిసారి తను నృత్తంలో తప్పటడుగులు వేశాడు. నటుని తాదాత్మ్యత కోల్పోయాడు. విన్యాస విచిత్రాలకు మాత్రమే సాధారణ ప్రేక్షకులు మైమరుస్తారు. కానీ నాట్య ప్రవీణులు చూస్తే ముఖాన ఊస్తారు. పూర్తిగా ఘోరమైన మార్గినృత్తం. దీనికంటే ఓ మారుమూల పల్లెటూరిలో దేశీ ప్రదర్శన ఉత్తమం. తల వంచుకుని రంగమండపం దిగిపోతున్న జాయచోడుడు.. ప్రేక్షకుల్లో ఓ యువతి తనను పరికించి చూడటం గుర్తించాడు. ఎవరీమె? ఎక్కడో చూచినట్లు తెలుస్తోంది. ఎవరీమె.. ఎవరై ఉంటారు?.. ఆమె చేతులు జోడించి అభినందనగా చప్పట్లు చరచి తిరిగి చేతులు జోడించి నమస్కరించి అభినందనగా చూసి మాయమైంది.ఆ పిల్లను చూశాక అతని నృత్త విఫలత తాత్కాలికంగా పక్కకుపోయింది. ఎవరీ పిల్ల?! ఎక్కడ చూశాను అనే ఆలోచన పెరిగిపోయింది. వివాహం క్రతువు పదిరోజులు. ముందువెనకా సంబరాలు మొత్తంగా నెలరోజులు. ఇటు వియ్యాలవారి ఆచార వ్యవహారాలను సమాదరిస్తూ, అటు గణపతిదేవునికి, సోమలదేవికి సహకరిస్తూ శాస్త్రీయ వివాహతంతులలోనూ జాయచోడుడే. యువకులతో చెడుగుడు, యువతులతో పాత్ర గొండ్లి, గుర్రం భంజలి.. అందరినీ కలిపి బిళ్లంగోడు.. అలాగే యువతీ యువకులకు లాస్యనాట్యం, దండరాసకం నేర్పించి, ఆడించి, ఆడి, నాట్యం చేసి నవ్వించి కవ్వించి పెళ్లి వేడుకలను మరపురాని మధుర సంఘటనగా లిఖించాడు. అప్పగింతల వేళ రాజ ప్రాసాదమంతా ఉద్వేగపు కన్నీటిలో తడిసి ముద్దయ్యింది. సహజంగా స్త్రీలందరూ తీవ్రంగా దుఃఖిస్తున్నారు కానీ కాస్త ఎక్కువగా ఏడ్చింది మాత్రం నారాంబతోపాటు రుద్రమదేవుడు! వెక్కివెక్కి ఏడ్చిన ఏకైక మగాడు!! కానీ, మరి కొన్నిరోజులలో ఓ వార్త రాజధానిలో పుట్టి పెద్దలను భయవిహ్వాలులను చేసింది. గణపతిదేవుని పెద్ద కుమారుడు.. యువరాజు రుద్రమదేవుడు ఆడమగ కానీ నపుంసకుడు!!

# ప్రొటీన్ ఎక్కువగా తీసుకుంటున్నారా.. ఈ సైడ్ ఎఫెక్ట్స్ తప్పవు



మనిషి ఆరోగ్యానికి ప్రొటీన్ ఎంతో మేలు చేస్తుంది. కానీ, మోతాదు మించితే రక్తంలో కలిసే ప్రొటీన్ విషంగా మారుతుంది. అందుకే మనిషి బరువును బట్టి అవసరమైన ప్రొటీన్ ను లెక్కగట్టి తీసుకోవాలంటున్నారు నిపుణులు. కిలో శరీరబరువుకు 0.8 గ్రాముల ప్రొటీన్ మాత్రమే అవసరం. కాబట్టి మీ బరువును బట్టి మీకెంత ప్రొటీన్ అవసరమో లెక్క వేసుకోవచ్చు. బరువు తగ్గేందుకు, కండరాల నిర్మాణానికి, కణాల రిపేర్ చేయడానికి ప్రొటీన్ చాలా అవసరం. అయితే ప్రొటీన్ అధికంగా ఆహారాన్ని అపరిమితంగా తింటే మాత్రం ఆరోగ్య సమస్యలు వస్తాయి.

**దాహం పెరుగుతుంది**

శరీరంలో ప్రొటీన్ ఎక్కువైతే శరీరం నీరసించి పోతుంది. తీవ్రమైన దాహం కలుగుతుంది. ఎందుకంటే.. అధిక ప్రొటీన్ వల్ల శరీరానికి ఎక్కువ నీరు కావాల్సి వస్తుంది. దాని వల్ల విపరీతమైన దాహం వేస్తుంది. దీనికి కారణం ప్రొటీన్లో ఉండే నత్రజని. ఇది అధికంగా రక్తంలో చేరడం వల్ల ఇలాంటి మార్పులు కలుగుతాయి. దీని వల్ల మూత్రపిండాలపై అధిక భారం పడుతుంది. వ్యర్థాలను బయటకు పంపేందుకు అధికంగా కష్టపడాల్సి వస్తుంది. ఎంత నీరు తాగిన శరీరానికి సరిపోదు. దీనివల్ల శరీరం బలహీనంగా మారిపోతుంది. తలనొప్పి ఎక్కువైపోతుంది. బరువు తగ్గి సన్నగా మారిపోతారు.

**నోటి దుర్వాసన దీని లక్షణమే..**

చాలా మంది నోటి దుర్వాసనతో బాధపడుతుంటారు. ఇందుకు ఆహారంలో అధిక ప్రొటీన్ కూడా కారణమేనంటున్నారు. ప్రొటీన్లో ఉండే రెండు ఆమ్లాల తీవ్రమైన దుర్గంధాన్ని కలిగిస్తాయి. ఇందుకోసం కూడా అధికంగా నీళ్లు తాగాల్సి వస్తుంది.

**మలబద్ధకం**

ప్రొటీన్ శరీరంలో అధికమైతే మలబద్ధకం సమస్య కూడా ఎక్కువవుతుంది. కార్బోహైడ్రేట్లు తగ్గి, ప్రొటీన్ పెరిగితే మాత్రం ఈ సమస్య మరీ తీవ్రంగా మారుతుంది. ప్రొటీన్ ఉండే ఆహారం అధికంగా తిన్నామనిపిస్తే, కార్బోహైడ్రేట్లు ఉండే ఆహారాన్ని అధికంగా తినాలి.

**ప్రొటీన్ అధికంగా ఉండే పదార్థాలు...**

కొన్ని ఆహారాల్లో ప్రొటీన్ అధికంగా దొరుకుతుంది. మటన్, చికెన్, గుడ్లు , చేపలు, రొయ్యలు, పాలు, పెరుగు, చీజ్, నట్స్ (బాదం, జీడిపప్పు,వాల్నట్స్, గుమ్మడి గింజలు, నువ్వులు, సన్ ఫ్లవర్ గింజలు, టోఫు, అన్ని రకాల బీన్స్, శెనగలు... వీటన్నింటిలో ప్రొటీన్ ఉంటుంది.

**ఒంటి నొప్పులు..**

ప్రొటీన్ ఎక్కువగా ఉండే ఆహారాలు శరీరంలో వేడిని కలిగిస్తాయి. ఉదాహరణకు చికెన్, గుడ్లు, రొయ్యలు వంటివి. వీటిని మోతాదుకు మించి తీస్కుంటే ఒంటి నొప్పులు వేధిస్తాయి.

# ప్రేమంటే ఏమిటంటే



'జనవరి జయం జయం.. ఫిబ్రవరి పెండ్లికి పిలుపు' అని చిన్నప్పటి గేయం. వాలంటైన్ పుణ్యమా అని ఫిబ్రవరి అంతా ప్రేమికుల మాసంగా మారిపోయింది. ఈ నెల కోసం యువత ఏడాదంతా ఎదురు చూస్తూ ఉంటుంది. ప్రేమను వ్యక్తం చేయడానికి, ప్రేమించిన వారితో సమయం గడపడానికి వాలెంటైన్ దేని చాలామంది ఓ ప్రత్యేకమైన సందర్భంగా భావిస్తారు. గిఫ్టులు, టూర్లు ప్లాన్ చేస్తారు. ఫిబ్రవరి 14వ తేదీ ఒక్కరోజులో ప్రపంచవ్యాప్తంగా కోట్ల రూపాయల వ్యాపారం జరుగుతుందంటే అతిశయోక్తి కాదు. గులాబీలు, చాక్లెట్లు, ఖరీదైన బహుమతుల కొనుగోళ్లతో అన్ని షాపులు బిజీ బిజీ. మనిషిని ఇంతలా వశపరచుకుంటున్న ఈ ప్రేమ ఎక్కడ మొదలవుతుంది? ఎన్ని రకాలుగా ఉంటుందో.. తెలుసుకుందాం.పరీక్షలఅప్పుడెప్పుడో గజినీ సినిమాలో సూర్య, అసిన్ 'హృదయం ఎక్కడున్నది.. హృదయం ఎక్కడున్నది..' అంటూ ప్రేమ గీతం పాడుకుంటే అందరూ ఫిదా అయ్యారు. ప్రేమ మనిషిలో ఎక్కడ ఉంటుందో తెలుసుకోవడానికి ఒక్కరూ ప్రయత్నించలేదు. సైకాలజిస్టులు మాత్రం ఈ అంశంపైన దృష్టి సారించారు. న్యూయార్క్‌లోని ఆల్బర్ట్ ఐన్‌స్టీన్ మెడికల్ కాలేజ్‌కి చెందిన బినాక అస్విడో రొమాంటిక్ లవ్‌పై పరిశోధనలో భాగంగా ప్రేమ మెదడులో ఎక్కడ ఉంటుందో తెలుసుకోవడానికి ప్రయత్నించారు. ప్రేమలో ఉన్నవారికి ప్రేయసి లేదా ప్రియురాలు ఫొటో చూపించినప్పుడు మెదడులోని వెంట్రల్ టెగ్మెంటల్ ఏరియా (వీటీఏ), న్యూక్లియస్ అకమ్బన్స్, వెంట్రల్ పల్లిడియం, రఫే న్యూక్లియస్ ప్రాంతాలు ఉత్తేజితమయ్యాయని ఎఫ్.మ్యాగ్నెటిక్ రెజోనెన్స్ ఇమేజింగ్ ద్వారా తెలుసుకున్నారు.

**తొలి రోజుల్లో..**

వెంట్రల్ టెగ్మెంటల్ ఏరియా రివార్డ్ సిస్టంలో కీలకమైన ప్రాంతం. నూతన ప్రేమికుల్లో ఈ ప్రాంతం బాగా ఉత్తేజితమవుతుందని పరిశోధనలో తేలింది. వెంట్రల్ పల్లీడియం, రఫే న్యూక్లియస్ ప్రాంతాలు 20 ఏళ్ల తర్వాత కూడా ఒకరి పట్ల ఒకరికి ప్రేమ ఉండటానికి కారణమని తెలుస్తుంది. వెంట్రల్ పల్లీడియం అటాచ్‌మెంట్ హార్మోన్లను విడుదల చేసి బంధం నిలబడేలా చేస్తుంది. దీర్ఘకాలిక ప్రేమికుల్లో రఫే న్యూక్లియస్ సెరటోనిన్ హార్మోన్ రిలీజ్ చేసి బంధంలో కుదురుకునేటట్టుగా చేస్తుంది. మనుషుల్లో ప్రేమ భావన పెంపొందడంలో మెదడులోని రివార్డ్ సిస్టం కీలక పాత్ర పోషిస్తుందని న్యూరోసైన్స్ చెబుతుంది. మెదడులోని హిప్పో క్యాంపస్, మీడియల్ ఇన్సుల, యాంటీరియర్ సింగ్లేట్ భాగాలు రివార్డ్ సిస్టంలో ప్రధాన పాత్ర పోషించి ప్రేమ అనే భావన వృద్ధి చెందేలా చేస్తాయని పరిశోధనలో తేలింది.

**కెమికల్ గడబిడ ..**

ప్రేమ అనే ఫీలింగ్ కలిగినప్పుడు మెదడులో ఏం జరుగుతుందనే దానిపై హార్వర్డ్ మెడికల్ కళాశాల శాస్త్రవేత్తలు పరిశోధనలు చేశారు. మెదడులో విడుదలయ్యే కొన్ని రసాయనాల ఫలితమే ప్రేమ అని తేల్చి చెప్పారు. ప్రియురాలితో చూపు కలవగానే మెదడులో ఫినెల్ తలామిన్ అనే రసాయనం విడుదలవుతుంది. అరచేతుల్లో చెమట పట్టడం.. మోకాళ్లు వణకడం ఈ హార్మోన్ ప్రభావమే. ఈ లవ్ మాలిక్యూల్ కొద్ది మోతాదులో చాక్లెట్‌లా ఉంటుంది. అందుకనే వాలంటైన్ రోజు చాక్లెట్ల అమ్మకాలు ఊపందుకుంటాయి. ఒక మనిషిపై వ్యామోహం కలగడానికి మెదడు విడుదల చేసే అడ్రినలిన్, డోపమైన్, నారెఫీనెఫ్రిన్ హార్మోన్లే కారణం. నచ్చినవారి చూడగానే శరీరంలో ఈ హార్మోన్లు విడుదలై అనేక స్పందనలు కలిగిస్తాయి. అందుకే ప్రేమికులు గంటల కొద్దీ కబుర్లు చెప్పుకొంటారు. ప్రపంచాన్ని మర్చిపోతారు. ఈ దశలో వీరిలో ఆక్సిటోసిన్ అనే హార్మోన్ రిలీజ్ అవుతుంది. దీని ప్రభావంతో ఒకరిని ఒకరు టచ్ చేయాలని, హగ్ చేసుకోవాలని అనిపిస్తుంది. ఈ హార్మోన్ల ప్రభావం 3 నెలల నుంచి 18 నెలల వరకూ ఉంటుంది. ఆ తర్వాత కూడా ప్రేమ ప్రయాణం దీర్ఘ కాలం కొనసాగితే వాసోప్రెసిన్ అనే హార్మోన్ విడుదల అవుతుంది. ఇది ఇద్దరి మధ్య బంధం మరింత బలపడటానికి దోహదపడుతుంది.


**ఏడు రంగుల వాన**

నేటి యువత ప్రేమ అని అనుకుంటున్నది ప్రేమ కాదు. కేవలం వ్యామోహం మాత్రమే. నిజమైన ప్రేమ అంటే ఏమిటో సైకాలజిస్ట్ స్టర్న్ బెర్గ్ తన త్రిముఖ ప్రేమ సిద్ధాంతంలో వివరించారు. ఇంద్రధనుస్సులో ఏడు రంగులు ఉన్నట్టే ప్రేమకు మౌలికాంశాలు అయిన సాన్నిహిత్యం, వ్యామోహం, నిబద్ధతల కలయికలతో ఏడు రకాల ప్రేమలు పుడతాయని ఆయన వివరించారు. లైకింగ్, ఇన్ ఫ్యాట్, లవ్, ఎంప్టీ లవ్, రొమాంటిక్ లవ్, కంపానియట్ లవ్, ఫటస్ లవ్, కంజుమేటివ్ లవ్ అని ఏడు రకాల ప్రేమలు ఉంటాయని వివరించారు. వీటన్నిటిలోనూ కంజుమెట్ లవ్ అనేది అతి ముఖ్యమైనది. నేటి యువత రొమాంటిక్ లవ్‌ను మాత్రమే పరిగణనలోకి తీసుకుంటుంది. అది పరిపూర్ణమైన ప్రేమ కాదు. సాన్నిహిత్యం, వ్యామోహం, నిబద్ధత కలగలిసిన ప్రేమే నిజమైనది, శాశ్వతమైనది. దాన్ని సాధించడం ఎంత కష్టమో, నిలుపుకోవడం కూడా అంతే కష్టం. ప్రేమ స్వరూపాన్ని, పరిపూర్ణత్వాన్ని అర్థం చేసుకున్న వారికి అది ఒక ఎమోషన్‌లా కాకుండా, మోటివేషన్‌లా పనిచేస్తుంది. ప్రేమ సఫలమైనా, విఫలమైనా జీవితంలో ముందుకు తీసుకువెళ్తుంది.

రమాయణం

# అమ్మగార్లు.. అయ్యగార్లు

మొదట్లో మా ఇంట్లో వంటకు అయ్యగారు ఉండేవారు. అయితే, మేము మిడిల్ స్కూల్‌కు వచ్చేసరికి అమ్మే వంట చేసేది. ఏరోజూ ఏడెనిమిది మందికి తక్కువ కాకుండా తను వండాల్సి ఉండేది. అయినా.. కొన్ని ప్రత్యేక సందర్భాల్లో వంటల కోసం అయ్యగార్లు, అమ్మగార్లూ వచ్చేవారు. 'ఆడ ఇక మా నాన్న తన అమ్మమ్మకూ, తాతయ్యకూ దత్తపుత్రుడు కనుక వాళ్లిద్దరికీ తద్దినాలు పెట్టేవాడు. అది చాలా ఖర్చు, శ్రమతో కూడిందైనా, నాన్న తన ఎనభై మూడో ఏట చనిపోయేదాకా.. సుమారు తన పద్నాలుగో ఏట నుంచీ.. అంటే డబ్బై ఏళ్లపాటు ఎంతో శ్రద్ధగా ఆబ్దికాలు పెట్టేవాడు. "ఎందుకు నానా ఈ తద్దినం పెట్టడం?!" అని ఓసారి అడిగాను. దానికి నాన్న ఎంతో ఓపిగ్గా.. "మనం రోజూ అన్నం తింటం గద! మరి పై లోకానికి పోయినోళ్లకు ఎవరు పెడతరు?! మనకు ఒక సంవత్సరం అయితె వాండ్లకు ఒకరోజు అన్నట్టు. అందుకోసం వాండ్లకు ఏడాదికొక్కసారి పిండాలు పెట్టాలె. దాన్ని కాకులకో, పక్షులకో పెడుతం. వాండ్లు పక్షుల రూపంల ఒచ్చి తినిపోతరని, అట్ల వాండ్ల దీవెనలు ఉంటయని పెద్దవాండ్ల నమ్మకం!"



అని చెప్పాడు. అట్లాగే ఇంకోమాట కూడా చెప్పాడు.. "పెద్దవాండ్ల విశ్వాసం కోసం అది చెయ్యాలె. ఆ పేరుతోటి ఆరోజు ఒక పదిమంది ఆకలితోటి ఉన్నవాండ్లకు భోజనం పెడితే బాగుంటదని నాకనిపిస్తది".. ఆ మాట నాకు ఇప్పటికీ గుర్తుంది. వారం ముందే ఓ జీతగాడిని వెంటపెట్టుకుని వెళ్లి కిరాణా సామాను తెచ్చేవాడు నాన్న. అప్పుడే కాదు.. నాన్న ఎప్పుడు ఇంట్లోకి సామాను తెచ్చినా నాకూ, అక్కకూ చెరో బిస్కట్ ప్యాకెట్ తెచ్చి ఇచ్చేవాడు. మేము వాటికోసమే ఎంతో ఆత్రంగా ఎదురు చూసేవాళ్లం. అదే మాకు చాలా గొప్ప ఔట్ సైడ్ ఫుడ్. అదికూడా తరచుగా ఉండేది కాదు. ఏదైనా ఇంట్లో చేసింది తినడమే! తద్దినం రోజు ఏడింటికల్లా మా పక్కఊరు చాగల్లు నుంచి సింహయ్యగారు, ఆయన కొడుకు కేశవయ్యగారు వచ్చేవారు. ఆరోజు వీళ్లైనంత వరకూ నేను బడి ఎగ్గొట్టడం తప్పనిసరి అని వేరే చెప్పక్కర్లేదుగా! వాళ్లు వస్తూనే మడిపంచెలు కట్టుకుని వంటింట్లో దూరేవారు. అమ్మకు ఒక్క వంట తప్పేది కానీ, మిగతా అన్ని పనులూ పెరిగేవి. ఓ పది రకాల వంటకాల కోసం బోలెడు కూరగాయలు కోసి, మిగతా వంట సామానంతా సిద్ధం చేసి ఉంచేది. వాళ్లు పిలిస్తే చాలు.. "ఏం గావాలె అయ్యగారూ!" అంటూ సిద్ధంగా ఉండేది. దగ్గరి మూడు కుటుంబాల బంధువులు భోజనాలకు వచ్చేవారు. ఇంకా పదిమంది దాకా పనివాళ్లకు, ఆరోజున ఎందరొస్తే అందరు బిచ్చగాళ్లకు భోజనాలు పెట్టడం అమ్మవంతే అయ్యేది. మేము కాస్త పెద్దయిం తరువాత వడ్డనలు చేసేవాళ్లం. అప్పుడు గ్రైండర్లు, మిక్సర్లు లేవు గనుక.. అయ్యగార్లు పెద్దరోటి ముందు కూచుని పప్పు రుబ్బేవారు. వాళ్లు చేసే గారెలు భలే రుచిగా ఉండేవి. మమ్మల్ని వంట చేసేటప్పుడు ఆ దరిదాపులక్కూడా రానిచ్చేవారు కాదు. మాకేమో మగవాళ్లు ఎలా వండుతారో చూద్దామని కుతూహలం. "ఇటు దిక్కు రావొద్దు.. మడి!" అనేవారు. ఇంకొక బ్యాచ్ బ్రాహ్మలు వచ్చి ఏవో మంత్రాలు చదివి నాన్నచేత తద్దినం పెట్టించేవారు. తరువాత అందరం వరుసగా కింద చిన్న చాపల మీద కూచొని.. ముందు విస్తర్లు పరుచుకుని ఉంటే, వాళ్లే వడ్డన చేసేవారు. సింహయ్య గారు అప్పటికే చాలా పెద్దాయన. ఆయనకు వంగడం వచ్చేది కాదు. అన్నిటినీ నిలబడే అంతెత్తునుంచి తపుక్కున విస్తట్లో వేసేవాడు. అయినా మేము భయంతో ఏమీ అనేవాళ్లం కాదు. ఆ తరువాత చాలా ఏళ్లపాటు కేశవయ్యగారు కూడా వచ్చేవాడు. నాన్న చనిపోయాక ఇక మా పుట్టింట్లో తద్దినాలు పెట్టడం ఆగిపోయింది. కొన్నాళ్లకు కేశవయ్యగారు మంచాన పడ్డాడని తెలిసి వెళ్లి చూసొచ్చాను. ఆయన పోయినా ఇప్పటికీ ఆ కుటుంబంతో టచ్‌లోనే ఉన్నాం. మా చిన్నప్పుడు కూనూరు నుంచి లక్ష్మయ్యగారు, వాళ్లన్నయ్య మత్స్యయ్యగారు మా ఇంటికి వచ్చి పోతుండేవారు. "గీ మత్స్యయ్య ఏం పేరు? గీయిన మనిషే గద.. చేప పేరు పెట్టుకున్నడేంది?!" అని అమ్మను అడిగాను. "నీకు కోతి మాటలు బాగ ఎక్కువయినయ్! శ్రీ మహావిష్ణువు దశావతారాలల్ల మొదటిది ఏంది?!" అన్నది అమ్మ. నాకు ఠక్కున గుర్తొచ్చింది. "తిరుపతి, యాదగిరి, సింహాచలం.. అని దేవుని గుళ్లుండే ఊరి పేర్లు పెట్టుకున్నట్టే.. మత్స్యగిరి, వరాహగిరి, కూర్మనాథం అని కూడా పెట్టుకుంటరు" అన్నది అమ్మ. అప్పుడర్థమైంది. ఇంతకూ ఈ మత్స్యయ్యగారి గురించి చెప్పొచ్చేదేంటంటే.. ఈయన ఎప్పుడూ మా అక్కాచెల్లెళ్లిద్దరి మధ్యలో ఏదోఒక గొడవో, పోటీనో పెట్టి తమాషా చూద్దామనుకునేవాడు. మేమేం తక్కువా?! ఆదర్శ అక్కాచెల్లెళ్లం మరి! మాకు పెద్దగా కొట్లాటలే వచ్చేవి కావు. ఆయన మా పుట్టినరోజులు గుర్తు పెట్టుకుని ఒకరోజు ముందుగానే వచ్చేవాడు. పుట్టినరోజంటే పెద్దగా కేక్ కట్‌చేయడం, స్నేహితుల్ని పిలవడం, సెలెబ్రేట్ చేయడం లాంటివి మాకు తెలియదు. ఆరోజు తలంటు పోసుకోవడం, ఉన్నంతలో కొత్త బట్టలు వేసుకోవడం చేసేవాళ్లం. అమ్మ ఏదైనా స్వీట్ చేసేది. ఈ మత్స్యయ్యగారు రాగానే.. "పోయినేడు మీ చెల్లె పుట్టినరోజుకు లడ్డూలు చేయించింది అమ్మ. మరి నీ పుట్టినరోజుకు ఏం చెయ్యాలె చెప్పు?! మీ అమ్మను అడుగు" అంటూ అక్కను రెచ్చగొట్టేవాడు. ఇక అక్క లడ్డూలు చేయించమని అమ్మ వెంటపడేది. ఆ తరువాత వచ్చే నా పుట్టినరోజు కూడా అంతే! "మీ అక్క పుట్టినరోజుకు లడ్డూలు చేసిన్రు. నీకు గూడ గవ్వే అయితె ఏం బావుంటది?! మంచిగ మైసూర్ పాక్ చేయించుకో.. అమ్మ తోటి చెప్పుపో!" అనేవాడు. "ఏం జెయ్యాల్నో అమ్మకు తెల్సు" అనేదాన్ని నేను. ఈయన కథ ఇలా ఉంటే.. అప్పుడప్పుడూ మా ఇంటికి కూనూరు నుంచి అండమ్మగారూ, లక్ష్మయ్యగారూ వచ్చేవారు. వాళ్ల ముచ్చట్ల గురించి వచ్చేవారం చెప్పుకొందాం!

# జాయ సేనాపతి.. చారిత్రక కాల్పనిక నవల

జరిగిన కథ : మఠియవాడలో మురారి దేవుడు, అతని మిత్రులు చేసిన గొడవ గురించి జాయ సేనానితో చెబుతున్నాడు శుక్ర. మిత్రులను, కొందరు సైనికులు, గూఢచారులను కూడగట్టి ఆ మఠియదారుడి కుటుంబం కోసం వెదికిస్తున్నాడు మురారి. అనుమకొండ మొత్తం జల్లెడపట్టి వెతికినా.. వాళ్ల ఆచూకీ లభించలేదు. ఇలా ఉండగా.. ఓ రోజు ఉదయం మురారి బృందంలోని ఓ మిత్రుడు పరుగున వచ్చి మురారి ముందు సాగిలబడ్డాడు. రాత్రి తమ ఇంటికి ఆ మఠియ మహిళ ఓ బృందంతో వచ్చిందనీ, వాళ్లపై దాడి చేసినందుకు తన కాలో చెయ్యో.. తీసేస్తామని బెదిరించినట్లు చెప్పాడు. 'నువ్వే రక్షించాలి మురారిదేవా..' అంటూ బావురుమన్నాడు.

"ఆలోచనలో పడ్డాడు మురారిదేవుడు. ఇళ్లకు వెళ్లి బెదిరించడమే కాదు.. 'పోయి మురారికి చెప్పుకోండి!'

అనడమేంటి..? ఆ మఠియదారు యుద్ధవీరుడు, అతని భార్యకూడా అలాంటిదే. బాగా ధైర్యస్తురాలుగా కనిపించింది. కానీ, వీళ్లు కనిపించకుండా దాక్కోవడం.. తన మిత్రుల ఇళ్లకు వెళ్లి కాలో చెయ్యో తీసేస్తామని హెచ్చరించడం.. ఆమె ఒక్కరివల్ల కాదు. ఎవరో మంచి యుద్ధ తంత్రజ్ఞులే వాళ్లకు సహాయంగా నిలబడ్డారు.

అక్క! రుద్రమదేవి!!

మురారి ఆలోచనలన్నీ రుద్రమదేవి చుట్టూనే పరిభ్రమిస్తున్నాయి. అంతఃపురంలో ఆమెను వదలకుండా తిరిగాడు. ఆమె ఎప్పటిలాగే తమ్ముడితో తను చదువుకున్న గోళకీమఠ మిత్రురాళ్ల ముచ్చట్లు చెబుతోంది. పగలు %-% రాత్రి ఇల్లువిడిచి వెళ్లలేదు. నిద్ర మానుకుని మరీ కాపలా కాశాడు. మురారి ఎంత ప్రయత్నించినా రుద్రమ వాళ్లను రక్షిస్తోంది అనడానికి లేశమైనా సాక్ష్యం దొరకబుచ్చుకోలేక పోయాడు. కానీ జాయా.. మరో వారం రోజుల్లో అతని మిత్రులందరికీ ఆమె కాలో, చెయ్యో తీయించి వేసింది. ఆ రోజున ఆ మఠియ కుటుంబంపై దాడి చేసిన మురారి మిత్రులకు ఇప్పుడు ఒక్కొక్కరికీ కాలో, చెయ్యో ఒకటి లేదు! ఇది వాస్తవం!" చెబుతూ ఆగాడు శుక్ర. దిగ్గున లేచాడు జాయచోడుడు.

ఏమనాలో తెలియక కూర్చుండిపోయాడు. మళ్లా లేచాడు. అటూఇటూ తిరిగాడు. అప్పుడు మళ్లీ చెప్పాడు శుక్ర.. మంద్రస్వరంతో.

"ఇదొక దురదృష్టకర సంఘటన జాయా. ఇది.."

గబుక్కున అడిగాడు జాయచోడుడు.

"ఇది.. ఇది బావగారికి తెలిసే ఉంటుందా..??"

శుక్ర చెప్పేలోగా మళ్లీ ఆయనే అన్నాడు..

"తెలిసే ఉంటుంది. తెలియకుండా ఎలా ఉంటుంది? వేగులు అనుమకొండలో ఆకు కదిలినా ఆయన చెవిన వేస్తారు. కాబట్టి తెలిసే ఉంటుంది.. తెలిసే ఉంటుంది.."


తనలో తాను అనుకుంటున్నట్లు బాహాటంగా అనేశాడు. గణపతిదేవుని స్పందన ఏమిటోనని జాయచోడుని ఆందోళన.

జీవితంలో ఎన్నో మిట్టపల్లాలు చూశాడు జాయపుడు. ఎన్నో దెబ్బలు.. సుడిగుండాలు.. వడిసెల రాళ్లు.. కానీకానీ.. అవన్నీ తన జీవితాన్ని ప్రభావితం చేశాయి. ఇది దేవుడైన బావగారిని, కల్లాకపటం తెలియని అక్కను తీవ్రంగా ప్రభావితం చేస్తుంది. అంతేకాదు.. ఈ ధోరణి కాకతీయ సామ్రాజ్యానికి వేరుపురుగు. సందేహం లేదు. ఇది పెరిగిపెరిగి.. చ ఛ్చ.. పెరగదు. పెరగకూడదు. లేచి నిలబడ్డాడు. ఓ ఆలోచన అతణ్ని ఆహ్లాదపరిచింది. శుక్రతో అన్నాడు.

"ఏది ఏమైనా.. రుద్రమదేవికి పెళ్లి చేసి పంపిస్తే గొడవలు ఉండవు. ఉండవు కదూ శుక్రా! ఏమంటావ్??"

శుక్ర అవునని చెప్పాలని జాయచోడుని ఆరాటం. కానీ, శుక్ర అలా చెప్పలేదు.

"కానీ కానీ ప్రజల్లో ఓ వర్గం.. ముఖ్యంగా మఠియవాడ నివాసులు.. వణిజులు.. ముందు మగపిల్లవాడిగా ప్రకటించినట్లు రుద్రమదేవుడుగా ఆమె.. అయితేనే రాజ్యం బాగుంటుంది అని.." మళ్లీ కూలబడ్డాడు జాయచోడుడు.



"మీరు ఆందోళన చెందవద్దు జాయా! భావి వారసుని గురించి తగిన ఆలోచన చేస్తారని మీకు విన్నవిద్దామని వచ్చాను.."

జాయచోడుడు నిశ్శబ్దంగా శూన్యంలోకి చూస్తున్నాడు. అప్పటికే రాత్రి రెండవజాము దాటుతోంది. రాత్రి మగతగా చీకటి దుప్పటిని మీదికి లాక్కుంటోంది. పహరా సైనికులు లయబద్ధంగా హెచ్చరికగా అరుస్తున్నారు. ఘటికలో గంటల శబ్దాలు వినవస్తున్నాయి. జాయచోడునికి నమస్కరించి వెనుదిరిగాడు శుక్ర.

ఆయన గుమ్మం దాటుతుండగా అరిచినట్లు అన్నాడు జాయచోడుడు.

"శుక్రా.. ఓ సందేహం.."

వెనుదిరిగి ఆగాడు శుక్ర.

"ఇంతకీ ఆమె.. రుద్రమదేవి ఆ ముగ్గురిని ఎక్కడ దాచినట్లు?"

అప్పుడు నవ్వాడు శుక్ర.

"చెప్పలేదు కదూ. ఇదే భవంతిలో. మీ ఈ పురనివాసం వెనుక జంతుకోష్టంలో.."

నోరు తెరిచాడు.

'ఎంత తెలివి చిన్నతల్లి.. ఇక్కడ ఉంటే మురారికి సందేహం రాదుగాక రాదు!'

"రుద్రమ.. నిజంగా.. అంత తెలివైనదా శుక్ర??"

"నిస్సందేహంగా! ఆమె ప్రతిభే కాకతీయ రాజ్యానికి మంచో చెడో అవుతుంది. అది కాలమే నిర్ణయిస్తుంది జాయా.."

నిష్క్రమించాడు శుక్ర. రాత్రంతా అలాగే ఉండిపోయాడు జాయచోడుడు. ఇదంతా తను యాత్రలో ఉన్నప్పుడు.. కొలని యుద్ధానికి ముందు జరిగింది. కొలని యుద్ధానికి మురారి రాలేదు. రుద్రమ అడిగిమరీ వచ్చింది. తన శక్తియుక్తులను నిరూపించుకుంది. వచ్చాకకూడా వాళ్లిద్దరూ ఎప్పటిలాగే ఆత్మీయుల్లా కలసిమెలసి కబురు చెప్పుకొంటూ కనిపిస్తున్నారు. కొలని యుద్ధ విశేషాలు రుద్రమ చెబుతుంటే.. అక్క శౌర్యప్రతాపాలను మెచ్చుకుంటూ మురారి వినడం.. చూసినప్పుడల్లా ఒళ్లు ఝల్లుమంటోంది జాయచోడునికి.

తండ్రిలా కూతురు! గుంభనంగా ఉంటుంది. ముఖంలో ఏ భావమూ కనిపించదు. వాడు తల్లి కొడుకు!

ఆమెలాగే ఎప్పుడూ నవ్వుతూనే ఉంటాడు. కానీ, ఆమె అమాయకురాలు.. వీడు మాయకుడు!!

మరి తన సంగతి ఏమిటి.. మాటాపాటా లేని దేశీయ చిందు.. లేకుంటే నృత్తం! ఉద్వేగపు నటరాజనృత్తం!!

మరి ముయలకుడు ఎవరో?!

ఉన్నపళంగా రావాల్సిందిగా గణపతిదేవుని పిలుపు. 'ఇటీవల ఆయన అన్నీ కొంపలంటుకు పోయేలా చేస్తున్నారు. అన్నిటికీ జాయ.. జాయ..' రాస్తున్న తాళపత్ర రేఖను, గంటాన్ని పక్కకు విసిరేసి సణుక్కుంటూ బట్టలు సరిచూసుకుని కిందికి పరిగెత్తాడు జాయచోడుడు. వేగంగా విక్రమ తీసుకుపోగా, వెళ్లి ఆంతరంగిక మందిరంలో ఆయన ముందు నిలిచాడు. అక్కడున్న అతిథులు లేచి గౌరవంగా నిలబడ్డారు. నిడదవ్రోలు పాలకుడు ఇందుశేఖరుడు, ఆయన ధర్మపత్ని ఉదయాంబిక.. వారి రాజపురోహితుడు కాబోలు.. మరో పదిమంది.. బంధువులో బాంధవులో.. పూవులు పళ్లు నగలు బట్టలు వగైరా వగైరా..

విభ్రమగా చూశాడు జాయచోడుడు. ఎదురేగి ఇందుశేఖరుణ్ని హత్తుకున్నాడు.

"మిత్రమా! ఎన్నాళ్లకెన్నాళ్లకు.. నమస్కారం మహారాజ్ఞీ.. అంతా క్షేమమే కదా.."

గణపతిదేవుని ముఖంలో ఉవ్వెత్తున ఎగసిపడుతున్న ఆనందకెరటాల ఉద్వేగం.. జాయచోడుడు ఎప్పుడూ చూడలేదు. నారాంబ కూడా పైనుంచి కిందివరకు కెరటాలపై పడవలా ఆనందంలో తేలియాడుతోంది.

ఏమిటి సంగతి?!!

ఇందుశేఖరుడు తన కుమారుడు రుద్ర భూపతికి గణపతిదేవుని రెండవ కుమార్తె రుద్రమదేవిని ధర్మపత్నిగా అభ్యర్థించడానికి వచ్చారు.. సకల లాంఛనాలతో!!

అందరిలో ఒకటే భావన.. కేవలం అంగీకారపు విస్మయానందం!

ఓ అంశంపై అందరిలో ఏకీభావం ఉంటుంది. కానీ గుర్తించడం జరగదు. ఎవరోఒకరు గుర్తించి ప్రకటిస్తే అందరూ తుళ్లిపడతారు..

'అరె.. ఇది నేనెందుకు ప్రతిపాదించలేదు' అని.

రుద్రమదేవిని యుద్ధభూమిలో క్లిష్టసమయంలో కాపాడి రక్షించిన వీరభద్రుడు.. రుద్రమకు చెబితే రెప్పలు బరువెక్కి కళ్లపై కూలిపోయాయి. అందరి చూపులూ ఆమె బుగ్గలపైకి వెళ్లగా.. అవి విరగపూచిన ఎర్రెర్రని పూలతోటల్లా ఉన్నాయి. రుద్రమ, రుద్రభూపతుల వివాహమా.. లిప్తకాలం కూడా ఆలస్యం లేదు. అంతా ఏకగ్రీవమే!!

ఈ వివాహ ప్రతిపాదన జాయచోడుణ్ని మరోవిధంగా కూడా ఆనందపరచింది. రుద్రమ అత్తారింటికి వెళ్లిపోతే మురారికి పోటీ అన్న భయమే ఉండదు. కాబట్టి ఎలాంటి రాద్ధాంతాలు చేయకుండా వినయవంతుడిలా పెద్దలమాట వింటాడు!

ఈ వివాహ ప్రతిపాదన రాజవార్తాసంబంధి చతుష్పథాల వద్ద ప్రకటించినప్పుడు పురవాసులలో కూడా విశేష స్పందన లభించింది. కాకతీయ సామ్రాజ్య సమస్త ప్రజల, మండలీశ్వరుల, గోళకీ శైవగురువుల ఆమోదంతో రుద్రమదేవి, వీరభద్రుల వివాహం రంగరంగ వైభవంగా జరిగింది.

అక్క వివాహం అన్నీ తానై నిర్వహించాడు మురారి. అంతిమఘట్టం అప్పగింతలవేళ వెక్కివెక్కి ఏడ్చాడు. అప్పుడొక మురారి స్నేహితుడు అన్నాడు.

"చాలు. ఏడుపు ఆపు మురారి! నువ్వు ఆనందించాల్సిన సమయం ఇది. ఇక నువ్వే కాకతీయ సామ్రాజ్యానికి భావి సామ్రాట్టువి.."

మురారి మరింత ఆనందంగా దుఃఖించాడు!

తొమ్మిదవ అధ్యాయం : మన భరతముని!

పగలు మూడవ ఝామువేళ.. అనుమకొండ చల్లచల్లగా ఉల్లాసంగా అట్టహాసంగా ఉంది. అటూఇటూ కదులుతున్న జనవాహినితో ప్రధానవీధులన్నీ ప్రవహిస్తున్న మహానదుల్లా ఉన్నాయి. జాయచోడుని పురనివాసం. మొదటి అంతర్వులోని గవాక్షంవద్ద నిలబడి వీధులను పరికిస్తున్నాడు. అప్పుడే భోజనం ముగించాడు. రాస్తున్న 'వాద్యరత్నావళి' అంశాలు మదిలో తాళ లయగతుల్లో నృత్తిస్తున్నాయి. దగ్గరగా కుబుక్.. కుబుక్.. శబ్దాలు చేస్తోన్న కపోతాలు. కపోత పాలికలలో మెల్లగా కదలుతూ రెక్కలు విదుల్చుతూ తిరుగాడుతున్నాయి. వీధిలో మత్తగజాలపైనున్న అంబారీలు ఏనుగుల నడకకు అనుగుణంగా జాయచోడుని కంటిముందు ఊగుతూ పోతున్నాయి.

ఎంతగా ఎదిగింది అనుమకొండ?!

ఎటు చూసినా బహుళ అంతర్వుల భవనాలు. ఇటుక గోడలపై దూలాలు, దంతెలు వేసి కట్టిన.. ఒకటి, రెండు, మూడు, నాలుగు మిద్దెటింట్లు.. దూరంగా ఉన్నతంగా కొత్త కోట నిర్మాణాలు.. ఆకాశానికి తాకుతున్నట్లుండి జగద్విఖ్యాతి పొందుతున్న ద్వారతోరణాలు.. వీటిని దర్శించడానికే విదేశీయులు బృందాలుగా వస్తున్నారట. ఇటీవల స్థపతి రామప చెప్పాడు.

ఎవరో తన భుజానికి తాకుతూ నిలబడినట్లు.. కాకతి! గ్రంథరచనకు కూర్చున్నప్పుడు గంటం కదిలితే చాలు! కాకతి కనపడుతుంది. రాస్తూ ఉంటే ఎదురుగా నృత్తం ప్రారంభిస్తుంది.. ఆమె కోసం గజ్జె కడతాడు. ఆమెతో ఆడుతున్నట్లు మైమరచి ఆడతాడు. ఆ రసాస్వాదనతో మైమరుస్తాడు. అదే ఆమెతో కామకేళీ విలాస విభ్రమ సంగమ భాస్వంతం.. సముత్పన్న సమాగమ స్వయంతృప్తి! కనులు మూసుకున్నాడు తృప్తో అసంతృప్తో తెలియని ఆర్తితో.. ఇప్పటికీ దేవాలయాల్లో కాకతి కోసం వేయికళ్లతో వెదుకుతాడు. ప్చ్! ఆశ.. నిరాశ! కాదుకాదు.. నిరాశ కాదు కేవలం ఆశ! తప్పకుండా ఏదోరోజున ఎక్కడో ఏదో గుడిలో కనబడుతుంది నా కాకతి!! దీర్ఘంగా నిట్టూర్చాడు. వయస్సు పడమటికి మళ్లింది. ఒంటరి జీవితం. 'తిన్నావా తినలేదా?' అని అడిగే వారెవ్వరు.. పిల్లల కోసం హడావుడి పడిపోయే ఓ అమాయకురాలైన అక్క.. తెలుగు రాజ్యస్థాపనమే జీవనపరమావధిగా బతికే బావ.. వెనక అలికిడి.. చటుక్కున చేతులు మహావేగంగా కదిపి వెనుక దగ్గరగా వచ్చిన ఆ వ్యక్తిని పట్టి ఎత్తి గిర్రున తిప్పి దూరంగా విసిరివేయబోయాడు.

# జాయ సేనాపతి



చారిత్రక కాల్పనిక నవల

జరిగిన కథ : మఠియవాడలో మురారి దేవుడు, అతని మిత్రులు చేసిన గొడవ గురించి జాయ సేనానితో చెబుతున్నాడు శుక్ర. మిత్రులను, కొందరు సైనికులు, గూఢచారులను కూడగట్టి ఆ మఠియదారుడి కుటుంబం కోసం వెదికిస్తున్నాడు మురారి. అనుమకొండ మొత్తం జల్లెడపట్టి వెతికినా.. వాళ్ల ఆచూకీ లభించలేదు. ఇలా ఉండగా.. ఓ రోజు ఉదయం మురారి బృందంలోని ఓ మిత్రుడు పరుగున వచ్చి మురారి ముందు సాగిలబడ్డాడు. రాత్రి తమ ఇంటికి ఆ మఠియ మహిళ ఓ బృందంతో వచ్చిందనీ, వాళ్లపై దాడి చేసినందుకు తన కాలో చెయ్యో.. తీసేస్తామని బెదిరించినట్లు చెప్పాడు. 'నువ్వే రక్షించాలి మురారిదేవా..' అంటూ బావురుమన్నాడు.

"ఆలోచనలో పడ్డాడు మురారిదేవుడు.

ఇళ్లకు వెళ్లి బెదిరించడమే కాదు.. 'పోయి మురారికి చెప్పుకోండి!'

అనడమేంటి..?

ఆ మఠియదారు యుద్ధవీరుడు, అతని భార్యకూడా అలాంటిదే. బాగా ధైర్యస్తురాలుగా కనిపించింది. కానీ, వీళ్లు కనిపించకుండా దాక్కోవడం.. తన మిత్రుల ఇళ్లకు వెళ్లి కాలో చెయ్యో తీసేస్తామని హెచ్చరించడం.. ఆమె ఒక్కరివల్ల కాదు. ఎవరో మంచి యుద్ధ తంత్రజ్ఞులే వాళ్లకు సహాయంగా నిలబడ్డారు.

అక్క! రుద్రమదేవి!! మురారి ఆలోచనలన్నీ రుద్రమదేవి చుట్టూనే పరిభ్రమిస్తున్నాయి.

అంతఃపురంలో ఆమెను వదలకుండా తిరిగాడు. ఆమె ఎప్పటిలాగే తమ్ముడితో తను చదువుకున్న గోళకీమఠ మిత్రురాళ్ల ముచ్చట్లు చెబుతోంది.

పగలు %-% రాత్రి ఇల్లువిడిచి వెళ్లలేదు.

నిద్ర మానుకుని మరీ కాపలా కాశాడు.

మురారి ఎంత ప్రయత్నించినా రుద్రమ వాళ్లను రక్షిస్తోంది అనడానికి లేశమైనా సాక్ష్యం దొరకబుచ్చుకోలేక పోయాడు. కానీ జాయా.. మరో వారం రోజుల్లో అతని మిత్రులందరికీ ఆమె కాలో, చెయ్యో తీయించి వేసింది. ఆ రోజున ఆ మఠియ కుటుంబంపై దాడి చేసిన మురారి మిత్రులకు ఇప్పుడు ఒక్కొక్కరికీ కాలో, చెయ్యో ఒకటి లేదు! ఇది వాస్తవం!" చెబుతూ ఆగాడు శుక్ర.

దిగ్గున లేచాడు జాయచోడుడు.

ఏమనాలో తెలియక కూర్చుండిపోయాడు.

మళ్లా లేచాడు. అటూఇటూ తిరిగాడు.

అప్పుడు మళ్లీ చెప్పాడు శుక్ర.. మంద్రస్వరంతో.

"ఇదొక దురదృష్టకర సంఘటన జాయా. ఇది.."

గబుక్కున అడిగాడు జాయచోడుడు.

"ఇది.. ఇది బావగారికి తెలిసే ఉంటుందా..??"

శుక్ర చెప్పేలోగా మళ్లీ ఆయనే అన్నాడు..

"తెలిసే ఉంటుంది. తెలియకుండా ఎలా ఉంటుంది? వేగులు అనుమకొండలో ఆకు కదిలినా ఆయన చెవిన వేస్తారు. కాబట్టి తెలిసే ఉంటుంది.. తెలిసే ఉంటుంది.."

తనలో తాను అనుకుంటున్నట్లు బాహాటంగా అనేశాడు. గణపతిదేవుని స్పందన ఏమిటోనని జాయచోడుని ఆందోళన.

జీవితంలో ఎన్నో మిట్టపల్లాలు చూశాడు జాయపుడు. ఎన్నో దెబ్బలు.. సుడిగుండాలు.. వడిసెల రాళ్లు.. కానీకానీ.. అవన్నీ తన జీవితాన్ని ప్రభావితం చేశాయి. ఇది దేవుడైన బావగారిని, కల్లాకపటం తెలియని అక్కను తీవ్రంగా ప్రభావితం చేస్తుంది. అంతేకాదు.. ఈ ధోరణి కాకతీయ సామ్రాజ్యానికి వేరుపురుగు. సందేహం లేదు. ఇది పెరిగిపెరిగి.. చ ఛ్చ.. పెరగదు. పెరగకూడదు.

లేచి నిలబడ్డాడు. ఓ ఆలోచన అతణ్ని ఆహ్లాదపరిచింది. శుక్రతో అన్నాడు.

"ఏది ఏమైనా.. రుద్రమదేవికి పెళ్లి చేసి పంపిస్తే గొడవలు ఉండవు. ఉండవు కదూ శుక్రా! ఏమంటావ్??"

శుక్ర అవునని చెప్పాలని జాయచోడుని ఆరాటం. కానీ, శుక్ర అలా చెప్పలేదు.

"కానీ కానీ ప్రజల్లో ఓ వర్గం.. ముఖ్యంగా మఠియవాడ నివాసులు.. వణిజులు.. ముందు మగపిల్లవాడిగా ప్రకటించినట్లు రుద్రమదేవుడుగా ఆమె.. అయితేనే రాజ్యం బాగుంటుంది అని.."

మళ్లీ కూలబడ్డాడు జాయచోడుడు.

"మీరు ఆందోళన చెందవద్దు జాయా! భావి వారసుని గురించి తగిన ఆలోచన చేస్తారని మీకు విన్నవిద్దామని వచ్చాను.."

జాయచోడుడు నిశ్శబ్దంగా శూన్యంలోకి చూస్తున్నాడు. అప్పటికే రాత్రి రెండవజాము దాటుతోంది. రాత్రి మగతగా చీకటి దుప్పటిని మీదికి లాక్కుంటోంది. పహరా సైనికులు లయబద్ధంగా హెచ్చరికగా అరుస్తున్నారు. ఘటికలో గంటల శబ్దాలు వినవస్తున్నాయి. జాయచోడునికి నమస్కరించి వెనుదిరిగాడు శుక్ర.

ఆయన గుమ్మం దాటుతుండగా అరిచినట్లు అన్నాడు జాయచోడుడు.

"శుక్రా.. ఓ సందేహం.."

వెనుదిరిగి ఆగాడు శుక్ర.

"ఇంతకీ ఆమె.. రుద్రమదేవి ఆ ముగ్గురిని ఎక్కడ దాచినట్లు?"

అప్పుడు నవ్వాడు శుక్ర.

"చెప్పలేదు కదూ. ఇదే భవంతిలో. మీ ఈ పురనివాసం వెనుక జంతుకోష్టంలో.."

నోరు తెరిచాడు.

'ఎంత తెలివి చిన్నతల్లి.. ఇక్కడ ఉంటే మురారికి సందేహం రాదుగాక రాదు!'

"రుద్రమ.. నిజంగా.. అంత తెలివైనదా శుక్ర??"

"నిస్సందేహంగా! ఆమె ప్రతిభే కాకతీయ రాజ్యానికి మంచో చెడో అవుతుంది. అది కాలమే నిర్ణయిస్తుంది జాయా.."

నిష్క్రమించాడు శుక్ర.

రాత్రంతా అలాగే ఉండిపోయాడు జాయచోడుడు.

ఇదంతా తను యాత్రలో ఉన్నప్పుడు.. కొలని యుద్ధానికి ముందు జరిగింది. కొలని యుద్ధానికి మురారి రాలేదు. రుద్రమ అడిగిమరీ వచ్చింది. తన శక్తియుక్తులను నిరూపించుకుంది.

వచ్చాకకూడా వాళ్లిద్దరూ ఎప్పటిలాగే ఆత్మీయుల్లా కలసిమెలసి కబురు చెప్పుకొంటూ కనిపిస్తున్నారు. కొలని యుద్ధ విశేషాలు రుద్రమ చెబుతుంటే.. అక్క శౌర్యప్రతాపాలను మెచ్చుకుంటూ మురారి వినడం.. చూసినప్పుడల్లా ఒళు ల్లు ఝల్లుమంటోంది జాయచోడునికి.

తండ్రిలా కూతురు! గుంభనంగా ఉంటుంది. ముఖంలో ఏ భావమూ కనిపించదు. వాడు తల్లి కొడుకు!

ఆమెలాగే ఎప్పుడూ నవ్వుతూనే ఉంటాడు. కానీ, ఆమె అమాయకురాలు.. వీడు మాయకుడు!!

మరి తన సంగతి ఏమిటి.. మాటాపాటా లేని దేశీయ చిందు.. లేకుంటే నృత్తం! ఉద్వేగపు నటరాజనృత్తం!!

మరి ముయలకుడు ఎవరో?!

ఉన్నపళంగా రావాల్సిందిగా గణపతిదేవుని పిలుపు.

'ఇటీవల ఆయన అన్నీ కొంపలంటుకు పోయేలా చేస్తున్నారు. అన్నిటికీ జాయ.. జాయ..'

రాస్తున్న తాళపత్ర రేఖను, గంటాన్ని పక్కకు విసిరేసి సణుక్కుంటూ బట్టలు సరిచూసుకుని కిందికి పరిగెత్తాడు జాయచోడుడు.

వేగంగా విక్రమ తీసుకుపోగా, వెళ్లి ఆంతరంగిక మందిరంలో ఆయన ముందు నిలిచాడు.

అక్కడున్న అతిథులు లేచి గౌరవంగా నిలబడ్డారు.

నిడదవ్రోలు పాలకుడు ఇందుశేఖరుడు, ఆయన ధర్మపత్ని ఉదయాంబిక.. వారి రాజపురోహితుడు కాబోలు..

మరో పదిమంది.. బంధువులో బాంధవులో.. పూవులు పళ్లు నగలు బట్టలు వగైరా వగైరా..

విభ్రమగా చూశాడు జాయచోడుడు. ఎదురేగి ఇందుశేఖరుణ్ని హత్తుకున్నాడు.

"మిత్రమా! ఎన్నాళ్లకెన్నాళ్లకు.. నమస్కారం మహారాజ్ఞీ.. అంతా క్షేమమే కదా.."

గణపతిదేవుని ముఖంలో ఉవ్వెత్తున ఎగసిపడుతున్న ఆనందకెరటాల ఉద్వేగం.. జాయచోడుడు ఎప్పుడూ చూడలేదు. నారాంబ కూడా పైనుంచి కిందివరకు కెరటాలపై పడవలా ఆనందంలో తేలియాడుతోంది.

ఏమిటి సంగతి?!!

ఇందుశేఖరుడు తన కుమారుడు రుద్ర భూపతికి గణపతిదేవుని రెండవ కుమార్తె రుద్రమదేవిని ధర్మపత్నిగా అభ్యర్థించడానికి వచ్చారు.. సకల లాంఛనాలతో!!

అందరిలో ఒకటే భావన.. కేవలం అంగీకారపు విస్మయానందం!

ఓ అంశంపై అందరిలో ఏకీభావం ఉంటుంది. కానీ గుర్తించడం జరగదు. ఎవరోఒకరు గుర్తించి ప్రకటిస్తే అందరూ తుళ్లిపడతారు..

'అరె.. ఇది నేనెందుకు ప్రతిపాదించలేదు' అని.

రుద్రమదేవి %-% వీరభద్రుల వివాహ ప్రతిపాదన రాజవార్తాసంబంధి చతుష్పథాల వద్ద ప్రకటించినప్పుడు పురవాసులలో కూడా విశేష స్పందన లభించింది. కాకతీయ సామ్రాజ్య సమస్త ప్రజల, మండలీశ్వరుల, గోళకీ శైవగురువుల ఆమోదంతో వారి వివాహం రంగరంగ వైభవంగా జరిగింది.

రుద్రమదేవిని యుద్ధభూమిలో క్లిష్టసమయంలో కాపాడి రక్షించిన వీరభద్రుడు..

రుద్రమకు చెబితే రెప్పలు బరువెక్కి కళ్లపై కూలిపోయాయి. అందరి చూపులూ ఆమె బుగ్గలపైకి వెళ్లగా.. అవి విరగపూచిన ఎర్రెర్రని పూలతోటల్లా ఉన్నాయి.

రుద్రమ, రుద్రభూపతుల వివాహమా.. లిప్తకాలం కూడా ఆలస్యం లేదు. అంతా ఏకగ్రీవమే!!

ఈ వివాహ ప్రతిపాదన జాయచోడుణ్ని మరోవిధంగా కూడా ఆనందపరచింది. రుద్రమ అత్తారింటికి వెళ్లిపోతే మురారికి పోటీ అన్న భయమే ఉండదు. కాబట్టి ఎలాంటి రాద్ధాంతాలు చేయకుండా వినయవంతుడిలా పెద్దలమాట వింటాడు!

ఈ వివాహ ప్రతిపాదన రాజవార్తాసంబంధి చతుష్పథాల వద్ద ప్రకటించినప్పుడు పురవాసులలో కూడా విశేష స్పందన లభించింది. కాకతీయ సామ్రాజ్య సమస్త ప్రజల, మండలీశ్వరుల, గోళకీ శైవగురువుల ఆమోదంతో రుద్రమదేవి, వీరభద్రుల వివాహం రంగరంగ వైభవంగా జరిగింది.

అక్క వివాహం అన్నీ తానై నిర్వహించాడు మురారి. అంతిమఘట్టం అప్పగింతలవేళ వెక్కివెక్కి ఏడ్చాడు.

అప్పుడొక మురారి స్నేహితుడు అన్నాడు.

"చాలు. ఏడుపు ఆపు మురారి! నువ్వు ఆనందించాల్సిన సమయం ఇది. ఇక నువ్వే కాకతీయ సామ్రాజ్యానికి భావి సామ్రాట్టువి.."

మురారి మరింత ఆనందంగా దుఃఖించాడు!

తొమ్మిదవ అధ్యాయం : మన భరతముని!

పగలు మూడవ ఝామువేళ.. అనుమకొండ చల్లచల్లగా ఉల్లాసంగా అట్టహాసంగా ఉంది.

అటూఇటూ కదులుతున్న జనవాహినితో ప్రధానవీధులన్నీ ప్రవహిస్తున్న మహానదుల్లా ఉన్నాయి. జాయచోడుని పురనివాసం. మొదటి అంతర్వులోని గవాక్షంవద్ద నిలబడి వీధులను పరికిస్తున్నాడు. అప్పుడే భోజనం ముగించాడు. రాస్తున్న 'వాద్యరత్నావళి' అంశాలు మదిలో తాళ లయగతుల్లో నృత్తిస్తున్నాయి.

దగ్గరగా కుబుక్.. కుబుక్.. శబ్దాలు చేస్తోన్న కపోతాలు. కపోత పాలికలలో మెల్లగా కదలుతూ రెక్కలు విదుల్చుతూ తిరుగాడుతున్నాయి. వీధిలో మత్తగజాలపైనున్న అంబారీలు ఏనుగుల నడకకు అనుగుణంగా జాయచోడుని కంటిముందు ఊగుతూ పోతున్నాయి.

ఎంతగా ఎదిగింది అనుమకొండ?!

ఎటు చూసినా బహుళ అంతర్వుల భవనాలు. ఇటుక గోడలపై దూలాలు, దంతెలు వేసి కట్టిన.. ఒకటి, రెండు, మూడు, నాలుగు మిద్దెటింట్లు.. దూరంగా ఉన్నతంగా కొత్త కోట నిర్మాణాలు.. ఆకాశానికి తాకుతున్నట్లుండి జగద్విఖ్యాతి పొందుతున్న ద్వారతోరణాలు.. వీటిని దర్శించడానికే విదేశీయులు బృందాలుగా వస్తున్నారట. ఇటీవల స్థపతి రామప చెప్పాడు.

ఎవరో తన భుజానికి తాకుతూ నిలబడినట్లు.. కాకతి! గ్రంథరచనకు కూర్చున్నప్పుడు గంటం కదిలితే చాలు! కాకతి కనపడుతుంది. రాస్తూ ఉంటే ఎదురుగా నృత్తం ప్రారంభిస్తుంది.. ఆమె కోసం గజ్జె కడతాడు. ఆమెతో ఆడుతున్నట్లు మైమరచి ఆడతాడు. ఆ రసాస్వాదనతో మైమరుస్తాడు. అదే ఆమెతో కామకేళీ విలాస విభ్రమ సంగమ భాస్వంతం.. సముత్పన్న సమాగమ స్వయంతృప్తి!

కనులు మూసుకున్నాడు తృప్తో అసంతృప్తో తెలియని ఆర్తితో..

ఇప్పటికీ దేవాలయాల్లో కాకతి కోసం వేయికళ్లతో వెదుకుతాడు. ప్చ్! ఆశ.. నిరాశ! కాదుకాదు.. నిరాశ కాదు కేవలం ఆశ! తప్పకుండా ఏదోరోజున ఎక్కడో ఏదో గుడిలో కనబడుతుంది నా కాకతి!! దీర్ఘంగా నిట్టూర్చాడు.

వయస్సు పడమటికి మళ్లింది. ఒంటరి జీవితం. 'తిన్నావా తినలేదా?' అని అడిగే వారెవ్వరు.. పిల్లల కోసం హడావుడి పడిపోయే ఓ అమాయకురాలైన అక్క.. తెలుగు రాజ్యస్థాపనమే జీవనపరమావధిగా బతికే బావ..

**వెనక అలికిడి..**

చటుక్కున చేతులు మహావేగంగా కదిపి వెనుక దగ్గరగా వచ్చిన ఆ వ్యక్తిని పట్టి ఎత్తి గిర్రున తిప్పి దూరంగా విసిరివేయబోయాడు.

తెలంగాణ సేన
TELANGANA SENA TELUGU DAILY
తెలుగు దినపత్రిక
గురువారం 10 - 04 - 2025

### వరుసగా ఐదురోజు బంగారం ధర ధమాల్..

## హైదరాబాద్‌లో ఎంత తగ్గిందంటే..?



ఇటీవల రికార్డు స్థాయిలో పెరిగిన బంగారం ధరలు దిగివస్తున్నాయి. వరుసగా ఐదోరోజు పసిడి ధరలు దిగివచ్చాయి. డిమాండ్ పడిపోవడంతో మంగళవారం దేశ రాజధాని ఢిల్లీ నగరంలో 99.9 ప్యూరిటీ గోల్డ్ ధర రూ.200 వరకు తగ్గింది. దాంతో తులం బంగారం ధర రూ.91,250కి తగ్గిందని ఆల్ ఇండియా సరాఫా అసోసియేషన్ పేర్కొంది. 99.5 ప్యూరిటీ గోల్డ్ ధర సైతం రూ.200 తగ్గి తులానికి 90,800కి చేరుకుంది. మరో వైపు ఇటీవల దిగివచ్చిన వెండి ధరలు మాత్రం మంగళవారం పెరిగాయి. రూ.200 పెరిగి కిలో.. రూ.92.700కి పెరిగింది. విదేశీ మార్కెట్లలో స్పాట్ బంగారం 0.82 శాతం పెరిగి ఔన్సుకు 3,007.60 డాలర్లకు పెరిగింది. ఎల్‌కేపీ సెక్యూరిటీస్ కమోడిటీ అండ్ కరెన్సీ రీసెర్చ్ అనలిస్ట్ వైస్ ప్రెసిడెంట్ జతిన్ త్రివేది మాట్లాడుతూ రూపాయి బలహీనత కారణంగా వెండి ధర పెరిగిందన్నారు. పెట్టుబడిదారులు పరిస్థితిని నిశితంగా పరిశీలిస్తున్నారని.. డాలర్ ఇండెక్స్ 102 వద్ద స్థిరంగా ఉందన్నారు. ఇది బులియన్ ధరలపై పెద్దగా ప్రభావం చూపలేదన్నారు. హెచ్‌డీఎఫ్‌సీ సెక్యూరిటీస్‌లోని సీనియర్ కమోడిటీ విశ్లేషకుడు సౌమిల్ గాంధీ మాట్లాడుతూ మార్కెట్‌లో పాల్గొనే వారంతా యూఎస్ ఫెడరల్ రిజర్వ్ తాజా పాలసీ సమావేశం నిర్ణయాలతో పాటు స్థూల ఆర్థిక డేటా కోసం నిరీక్షిస్తున్నారన్నారు. ఆసియా ట్రేడింగ్ స్పాట్ సిల్వర్ ఔన్స్‌కు 0.69శాతం పెరిగి 30.29 డాలర్లకు చేరింది. ఇక హైదరాబాద్‌లో బంగారం ధరలను పరిశీలిస్తే.. 22 క్యారెట్స్ గోల్డ్ తులానికి రూ.82,250 ఉండగా.. 24 క్యారెట్ల పసిడి రూ.89,730కి చేరింది. మరో వైపు వెండి ధర కిలోకు రూ.1.03లక్షలు పలుకుతున్నది.

## నష్టాల నుంచి కోలుకున్న స్టాక్ మార్కెట్లు 74వేల ఎగువన సెన్సెక్స్..!




దేశీయ స్టాక్ మార్కెట్లు సోమవారం నాటి నష్టాల నుంచి కోలుకున్నాయి. అమెరికా అధ్యక్షుడు డొనాల్డ్ ట్రంప్ ప్రతీకార సుంకాలను ప్రకటించిన విషయం తెలిసిందే. చైనా సైతం ప్రతీకార సుంకాలను ప్రకటించడంతో వాణిజ్య యుద్ధం భయాల మధ్య మార్కెట్లు ఒక్కసారిగా భారీగా పతనమయ్యాయి. గ్లోబల్ మార్కెట్‌లో సానుకూల పవనాలతో మార్కెట్లు.. దేశీయ మార్కెట్లు సైతం లాభాల్లో మొదలయ్యాయి. కిందటి సెషన్‌తో పోలిస్తే సెన్సెక్స్ 74,013.73 పాయింట్ల వద్ద లాభాల్లో మొదలైంది. ఇంట్రాడేలో 73,424.92 పాయింట్ల కనిష్ఠానికి చేరిన సెన్సెక్స్.. 74,859.39 పాయింట్ల వద్ద గరిష్ఠానికి చేరింది. చివరకు 1,089.18 పాయింట్లు లాభంతో 74,227.08 వద్ద ముగిసింది. నిఫ్టీ సైతం నిఫ్టీ 374.25 పాయింట్లు పెరిగి 22,535.85 వద్ద స్థిరపడింది. ట్రేడింగ్‌లో దాదాపు 2,968 షేర్లు లాభపడ్డాయి. మరో 843 షేర్లు పతనం కాగా.. మరో 115 షేర్లు మాత్రం మారలేదు. నిఫ్టీలో జియో ఫైనాన్షియల్, శ్రీరామ్ ఫైనాన్స్, టైటాన్ కంపెనీ, సిప్లా, భారత్ ఎలక్ట్రానిక్స్ ప్రధానంగా లాభపడ్డాయి. పవర్ గ్రిడ్ నష్టపోయింది. క్యాపిటల్ గూడ్స్, కన్స్యూమర్ డ్యూరబుల్స్, ఎఫ్ఎంసీజీ, ఆయిల్ అండ్ గ్యాస్, పీఎస్‌యూ, రియాల్టీ, టెలికాం, మీడియా రెండు నుంచి 4శాతం వరకు పెరగడంతో అన్ని రంగాల సూచీలు లాభాల్లో ముగిశాయి. బీఎస్ఈ మిడ్‌క్యాప్ ఇండెక్స్ 1.8 శాతం, స్మాల్ క్యాప్ ఇండెక్స్ రెండుశాతం వరకు పెరిగాయి.

## కుప్పకూలిన భారత స్టాక్ మార్కెట్లు.. 2020 తర్వాత తొలిసారి భారీగా పతనమైన నిఫ్టీ



భారత స్టాక్ మార్కెట్లు సోమవారం కుప్పకూలాయి. ప్రపంచ మార్కెట్‌లో ప్రతికూల పవనాల నేపథ్యంలో మార్కెట్లు కుదేలయ్యాయి. ట్రంప్ ప్రతీకార సుంకాలపై చైనా సైతం పన్నులు ప్రకటించింది. ప్రపంచ వాణిజ్య యుద్ధం తప్పదనే సంకేతాల మధ్య భయాందోళనలు పెరిగాయి. దానికి తోడు అమెరికాలో మాంద్యం భయాలు ఎక్కువయ్యాయి. దాంతో పెట్టుబడిదారుల సెంటిమెంట్ దెబ్బతిన్నది. ఫలితంగా మార్కెట్‌లో భారీగా అమ్మకాలు జరిగాయి. సెన్సెక్స్ మూడుశాతానికిపైగా నష్టపోయింది. సెన్సెక్స్. నిఫ్టీ దాదాపు పదినెలల కనిష్ఠానికి చేరాయి. నిఫ్టీలో లిస్టయిన కంపెనీల విలువ రూ.20లక్షల కోట్ల వరకు పతనమైంది. క్రితం సెషన్ (శుక్రవారం ముగింపు 75,364.69) తో పోలిస్తే సెన్సెక్స్ 71,449.94 పాయింట్ల వద్ద నష్టాల్లో మొదలైంది. మార్కెట్ ప్రారంభంలోనే సెన్సెక్స్ దాదాపు 4వేల పాయింట్ల దాకా పతనమైంది. కేవలం పది సెకన్లలోనే మార్కెట్‌లో రూ.18లక్షల కోట్ల మదుపరుల సంపద ఆవిరైంది. ఇంట్రాడేలో 73,403.99 పాయింట్ల గరిష్ఠానికి చేరిన సెన్సెక్స్.. అత్యల్పంగా 71,425.01 పాయింట్ల కనిష్ఠానికి చేరుకుంది. చివరకు 2,226.79 పాయింట్ల నష్టంతో 73,137.90 వద్ద ముగిసింది. నిఫ్టీ సైతం ఇదే బాటలో కొనసాగింది. ప్రారంభంలోనే వెయ్యి పాయింట్లకుపైగా పతనమైంది. చివరకు 742.85 పాయింట్ల నష్టంతో 22,161.60 వద్ద స్థిరపడింది. సెన్సెక్స్, నిఫ్టీ దాదాపు పది నెలల తర్వాత కనిష్ఠానికి చేరుకున్నాయి. ముఖ్యంగా నిఫ్టీ 2020 మార్చి తర్వాత భారీగా పతనమైంది. మార్కెట్‌లో దాదాపు 559 షేర్లు పురోగమించగా, 3,372 షేర్లు కుప్పకూలాయి. నిఫ్టీ అత్యధికంగా ట్రెంట్, టాటా స్టీల్, జేఎస్‌డబ్ల్యూ స్టీల్, హిందాల్కో ఇండస్ట్రీస్, శ్రీరామ్ ఫైనాన్స్, ఎల్అండ్‌టీ నష్టపోయాయి. హిందుస్థాన్ యూనిలీవర్ లాభపడింది. ఇక మార్కెట్‌లో మెటల్ ఇండెక్స్ 6.7 శాతం, రియల్టీ ఇండెక్స్ 5.6 శాతం, మీడియా, పీఎస్‌యూ బ్యాంక్, ఆటో, ఎనర్జీ, ఐటీ 2.5 నుంచి 4 శాతం తగ్గడంతో అన్ని రంగాల సూచీలు నష్టాల్లో ముగిశాయి. బీఎస్ఈ మిడ్‌క్యాప్, స్మాల్ క్యాప్ సూచీలు వరుసగా 3.4 శాతం నుంచి 4 శాతం చొప్పున తగ్గాయి. మరో వైపు ఆసియా మార్కెట్లు సైతం భారీ నష్టాల్లో కొనసాగాయి. 2008 తర్వాత ఆసియా మార్కెట్లు భారీగా నష్టపోయాయి. మాంద్యం భయాలు మెటల్ కంపెనీల షేర్లు భారీగా నష్టాలను చవిచూశాయి.

# బ్లాక్ మండే.. ట్రంప్ సృష్టించిన బీభత్సానికి కుప్పకూలిన స్టాక్ మార్కెట్లు

- వెంటాడిన వాణిజ్య యుద్ధం, ఆర్థిక మందగమనం భయాలు
- భారత్‌సహా ప్రపంచవ్యాప్తంగా భీకర నష్టాల్లో సూచీలు
- 14.10 లక్షల కోట్లు కరిగిపోయిన మదుపరుల సంపద
- ఒక్కరోజే సెన్సెక్స్ 2,227, నిఫ్టీ 743 పాయింట్లు క్షీణత
- ఇంట్రా-డేలో 3,940.. 1,161 పాయింట్లు పతనం
- రూ.14.10 లక్షల కోట్లు కరిగిపోయిన మదుపరుల సంపద
- ఒకానొక దశలో రూ.20.16 లక్షల కోట్లు ఆవిరి
- మెటల్, రియల్టీ, కమోడిటీ, ఇండస్ట్రియల్ షేర్లు కుదేలు






### ప్రధాన ఆసియా మార్కెట్లలో..

| సూచీ | దేశం | నష్టం |
|---|---|---|
| హ్యాంగ్‌సెంగ్ | హాంకాంగ్ | 13.22% |
| నికీ | జపాన్ | 7.83% |
| ఎస్ఎస్ఈ | చైనా | 7.34% |
| కోస్పీ | ద.కొరియా | 5.57% |
| టీఏఐఈఎక్స్ | తైవాన్ | 9.70% |
| ఎస్‌జీఎక్స్ | సింగపూర్ | 9.45% |






స్టాక్ మార్కెట్లలో నష్టాలు ఏరులై పారాయి. అమెరికా అధ్యక్షుడు డొనాల్డ్ ట్రంప్ తెరతీసిన ప్రతీకార సుంకాలు.. సోమవారం భారత్‌సహా ప్రధాన ఆసియా దేశాల మార్కెట్లను బలితీసుకున్నాయి. ఇప్పటికే ఐరోపా, అమెరికా మార్కెట్లు టారిఫ్‌ల దెబ్బకు కుదేలైపోగా.. వరుస నష్టాలతో మదుపరులు బెంబేలెత్తిపోతున్నారు. ఈ ఒక్కరోజే లక్షల కోట్ల రూపాయల్లో మదుపరుల సంపద ఆవిరైపోయింది. అగ్రరాజ్యం దూకుడుకు దీటుగా చైనా, మరికొన్ని దేశాలు స్పందిస్తున్నాయి. దీంతో ఈక్విటీలు ఉక్కిరిబిక్కిరి అవుతున్నాయి. సెన్సెక్స్ 2,227, నిఫ్టీ 743 పాయింట్లు పతనమైపోయాయి. ఆ రంగం.. ఈ రంగం అన్న తేడా లేకుండా అన్ని రంగాల షేర్లు నష్టాలకే పరిమితమైపోయాయి. ట్రంప్ దూకుడుకు దీటుగా చైనా, మరికొన్ని దేశాలు స్పందిస్తున్నాయి. దీంతో స్టాక్ మార్కెట్లు ఉక్కిరిబిక్కిరి అవుతున్నాయి. ఫలితంగా అమెరికా, ఆసియా, ఐరోపా సూచీల్లో భారీ అలజడే నెలకొంటున్నది. వాణిజ్య యుద్ధం భయాల నడుమ మదుపరులు అమ్మకాలకు తెగబడుతున్నారు. సోమవారం భారతీయ సూచీలు భీకర నష్టాలను చవిచూడగా.. ఈ ఒక్కరోజే సెన్సెక్స్ 2,227, నిఫ్టీ 743 పాయింట్లు పతనమైపోయాయి. మదుపరుల సంపద కూడా లక్షల కోట్ల రూపాయల్లో ఆవిరైపోయింది. దేశీయ స్టాక్ మార్కెట్లు సోమవారం భీకర నష్టాలను చవిచూశాయి. అమెరికా అధ్యక్షుడు డొనాల్డ్ ట్రంప్ సృష్టించిన టారిఫ్ ప్రకంపనలు యావత్తు ప్రపంచ మార్కెట్లను కుదిపేస్తున్నాయి. ఈ ప్రభావం భారతీయ సూచీలపైనా పడింది. ఈ క్రమంలోనే బాంబే స్టాక్ ఎక్స్ఛేంజ్ (బీఎస్ఈ) ప్రధాన సూచీ సెన్సెక్స్ 2,226.79 పాయింట్లు లేదా 2.95 శాతం నష్టపోయి 73,137.90 వద్ద ముగిసింది. ట్రేడింగ్ ఆరంభంలోనైతే ఏకంగా 3,939.68 పాయింట్లు (5.22 శాతం) కోల్పోవడం గమనార్హం. నేషనల్ స్టాక్ ఎక్స్ఛేంజ్ (ఎన్ఎస్ఈ) సూచీ కూడా 742.85 పాయింట్లు లేదా 3.24 శాతం పడిపోయి 22,161.60 వద్ద నిలిచింది. ఒకానొక దశలో 1,160.80 పాయింట్లు (5.06 శాతం) క్షీణించింది. దీంతో గత ఏడాది జూన్ 4 (10 నెలలు) తర్వాత ఈ స్థాయిలో సూచీలు కుదేలవడం ఇదే తొలిసారైంది. ఉదయం ఆరంభం నుంచే భారీ నష్టాల్లో కదలాడిన సూచీలు.. ఏ దశలోనూ లాభాల్లోకి రాలేకపోయాయి. అయితే సమయం గడుస్తున్నకొద్దీ నష్టాల తీవ్రత మాత్రం తగ్గింది. కాగా, ఈ నెల 2న ఆయా దేశాలపై ప్రతీకార సుంకాలను ట్రంప్ ప్రకటించిన సంగతి విదితమే. అయితే దీనికి బదులిస్తూ చైనా కూడా దీటుగా స్పందించింది. దీంతో ఆర్థిక మందగమనం భయాలు ఒక్కసారిగా గ్లోబల్ మార్కెట్‌ను హీటెక్కించాయి. ఇదే సమయంలో ఇన్వెస్టర్లను ట్రేడ్‌వార్ భయాలూ చుట్టుముట్టాయి. అలా చెలరేగిన అమ్మకాల ఒత్తిడే మండే మార్కెట్లను ముంచేసింది.

### ఏడాది కనిష్ఠానికి 775 సూచీలు

టారిఫ్‌ల దెబ్బకు దేశీయ స్టాక్ మార్కెట్లు అతలాకుతలం అవుతున్నాయి. 775 షేర్లు అయితే ఏడాది కనిష్ఠానికి జారుకున్నాయి. వీటిలో దేశీయ అగ్రగామి సంస్థయైన రిలయన్స్ ఇండస్ట్రీస్ కూడా ఉన్నది. ఇంట్రాడేలో ఏడాది కనిష్ఠ స్థాయి రూ.1,115.55కి పడిపోయిన ఆర్ఐఎల్ షేరు చివరకు 4.13 శాతం నష్టంతో రూ.1,155 వద్ద ముగిసింది. అలాగే టీసీఎస్ 52 వారాల కనిష్ఠ స్థాయి రూ.3,060.25కి జారుకోగా, ఇన్ఫోసిస్ షేరుకూడా రూ.1,307.10కి పడిపోయింది. వీటితోపాటు లార్సెన్ అండ్ టుబ్రో, టాటా గ్రూపునకు చెందిన టైటాన్, టాటా మోటర్స్ షేర్లు భారీగా నష్టపోవడంతో వీటి మార్కెట్ విలువ రూ.41.81 లక్షల కోట్లు ఆవిరైంది. అయినప్పటికీ 59 కంపెనీల షేర్లు 52 వారాల గరిష్ఠ స్థాయికి చేరుకోవడం విశేషం.

### స్వయంగా చేసుకున్న గాయాలు: జైరాం రమేశ్

స్టాక్ మార్కెట్లు భారీగా పతనం కావడానికి మోదీ ప్రభుత్వమే కారణమని కాంగ్రెస్ విమర్శించింది. మార్కెట్లు నష్టపోవటం చూసి తనకు ఎలాంటి ఆశ్చర్యం కలగలేదని కాంగ్రెస్ సీనియర్ నేత జైరాం రమేశ్ అన్నారు. ఆర్థిక వ్యవస్థల పతనం.. స్వయంగా చేసుకున్న గాయాలుగా ఆయన అభివర్ణించారు. అమెరికా అధ్యక్షుడు డొనాల్డ్ ట్రంప్, భారత ప్రధాని మోదీ చర్యల కారణంగా మార్కెట్లు తీవ్రంగా నష్టాలు చవిచూస్తున్నాయని ఆరోపించారు. టారిఫ్‌లకు తగ్గట్టుగానే మార్కెట్లు స్పందిస్తున్నాయని అన్నారు. 'ప్రధాని మోదీ, డొనాల్డ్ ట్రంప్ మంచి స్నేహితులుగా అభివర్ణించటంలో ఆశ్చర్యం లేదు. ఎందుకంటే.. ఇద్దరూ తమ ఆర్థిక వ్యవస్థలు పతనం కావడానికి స్వయంగా సమస్యలు సృష్టించుకోవటంలో నిపుణులు.

### చేదుగా ఉన్నా మందు వేసుకోవాల్సిందే: ట్రంప్

వ్యాధి నయం కావాలంటే మందు చేదుగా ఉన్నప్పటికీ, తీసుకోవలిసిందేనని అమెరికా అధ్యక్షుడు డొనాల్డ్ ట్రంప్ అన్నారు. ఆయన ఇటీవల వివిధ దేశాల దిగుమతులపై సుంకాలను విధించడంతో అమెరికా సహా ప్రపంచ దేశాల మార్కెట్లు కుదేలవుతున్నాయి. ఈ నేపథ్యంలో ఆయన ఈ వ్యాఖ్యలు చేశారు. వాణిజ్యలోటు గాడిలో పడే వరకు సుంకాలను తగ్గించే ప్రసక్తే లేదని ఆయన స్పష్టం చేశారు. ప్రపంచ మార్కెట్ల పతనాన్ని తాను కోరుకోలేదని, భారీ అమ్మకాల గురించి ఆందోళనకు గురికావడం లేదని చెప్పారు. తాను ఐరోపా, ఆసియా దేశాల అధినేతలతో చర్చించానని, ఇప్పుడు వారంతా అమెరికాతో ఒప్పందాల కోసం ఆత్రుతపడుతున్నారని తెలిపారు.

### రంగాల వారీగా నష్టాలు..

మెటల్ షేర్లు మటాష్ మెటల్ షేర్లను మదుపరులు గట్టిగానే దూరం పెట్టారు. దీంతో బీఎస్ఈలో మెటల్ సూచీ గరిష్ఠంగా 6.22 శాతం నష్టపోయింది. నేషనల్ అల్యూమినియం కంపెనీ లిమిటెడ్ షేర్ విలువ అత్యధికంగా 8.18 శాతం పడిపోగా, ఆ తర్వాత టాటా స్టీల్ 7.73 శాతం, జేఎస్‌డబ్ల్యూ స్టీల్ 7.58 శాతం, సెయిల్ 7.06 శాతం, జిందాల్ స్టీల్ అండ్ పవర్ లిమిటెడ్ 6.90 శాతం చొప్పున క్షీణించాయి. వేదాంత, జిందాల్ స్టెయిన్‌లెస్, హిందాల్కో, ఎన్ఎండీసీ, హిందుస్థాన్ జింక్ షేర్లూ నిరాశపర్చాయి. అలాగే ఐటీ షేర్లలో ఆన్‌వర్డ్ టెక్నాలజీస్ లిమిటెడ్ షేర్ విలువ గరిష్ఠంగా 13.99 శాతం పడిపోయింది. జెన్సెస్ ఇంటర్నేషనల్ కార్పొరేషన్ షేర్ కూడా 10.80 శాతం నష్టాలను చవిచూసింది. టాటా టెక్నాలజీస్ (6.19 శాతం), ఎంఫసిస్ (5.76 శాతం) షేర్లూ కుదేలయ్యాయి. సెన్సెక్స్‌లో ఇన్ఫోసిస్ 3.75 శాతం, హెచ్‌సీఎల్ టెక్ 3.27 శాతం, టెక్ మహీంద్రా 2.47 శాతం, ఎల్‌టీఐమైండ్‌ట్రీ 1.72 శాతం, విప్రో 1.38 శాతం, టీసీఎస్ 0.69 శాతం చొప్పున క్షీణించాయి.

### ట్రంప్ వచ్చిన తర్వాత లక్షల కోట్లు ధమాల్

దేశీయ మదుపరులకు గడ్డుకాలం ఇది. అమెరికా అధ్యక్షుడిగా డొనాల్డ్ ట్రంప్ పదవీ బాధ్యతలు చేపట్టిననాటి నుంచి ఇప్పటి వరకు మదుపరులకు నిరాశనే మిగిల్చింది. ఈ ఏడాది జనవరి 20 నుంచి ఇప్పటి వరకు సూచీలు భీకరనష్టాల్లోకి జారుకోవడంతో మదుపరులు ఏకంగా రూ.45 లక్షల కోట్ల సంపదను కోల్పోయారు. జనవరి 20న బీఎస్ఈ మార్కెట్ క్యాపిటలైజేషన్ విలువ రూ.4,31,59,726 కోట్లుగా ఉండగా, ప్రస్తుతం ఇది రూ.3,86,01,961 కోట్లకు పడిపోయింది. నికరంగారూ.45 లక్షల కోట్లకు పైగా తగ్గిపోయింది. ట్రంప్ అమెరికా అధ్యక్ష బాధ్యతలు చేపట్టడం స్టాక్ మార్కెట్లకు రుచించడం లేదు. ఆయన వివాదాస్పద నిర్ణయాలు ఒక్కొక్కటి తీసుకుంటుండటం ప్రపంచ ఈక్విటీ మార్కెట్లను అతలాకుతలం చేస్తున్నది. హెచ్1-బీ వీసాలపై కఠిన నిబంధనలు విధించడంతోపాటు ప్రపంచ వాణిజ్య యుద్ధానికి తెరలేపడం, మరోసారి అమెరికా ఆర్థిక మాంద్యంలోకి వెళ్లే అవకాశాలున్నట్లు వస్తున్న వార్తలు అంతర్జాతీయ ఈక్విటీ మార్కెట్లను షేక్ చేస్తున్నది.

### రూ.14 లక్షల కోట్లు ఆవిరి

దేశీయ ఈక్విటీ మార్కెట్లు కుప్పకూలడంతో మదుపరులు లబోదిబోమంటున్నారు. ఇప్పటికే లక్షల కోట్ల సంపదను కోల్పోయిన ఇన్వెస్టర్లకు సోమవారం మరో రూ.14 లక్షల కోట్ల సంపదను కోల్పోయారు. సూచీల ప్రారంభంలోనే రూ.20 లక్షల కోట్లకు పైగా సంపదను కోల్పోయిన మదుపరులు చివరకు మార్కెట్ ముగిసే సమయానికి బీఎస్ఈలో లిట్కస్టైన కంపెనీల మార్కెట్ క్యాపిటలైజేషన్ విలువ రూ.14,09,225.71 కోట్లు కరిగిపోయి రూ.3,89,25,660.75 కోట్ల(4.54 ట్రిలియన్ డాలర్లు)కు పరిమితమైంది.

### సెన్సెక్స్ టాప్-10 నష్టాలు

2024 జూన్ 4న మునుపెన్నడూ లేనివిధంగా సెన్సెక్స్ 4,389.73 పాయింట్లు (5.74 శాతం), నిఫ్టీ 1,379.40 పాయింట్లు (5.93 శాతం) క్షీణించాయి. ఒక్కరోజే ఈ స్థాయిలో నష్టాలు మళ్లీ ఇప్పటిదాకా ఎప్పుడూ వాటిల్లలేదు. ఇదే రోజున ఒకానొక దశలో సెన్సెక్స్ ఏకంగా 6,234.35 పాయింట్లు (8.15 శాతం), నిఫ్టీ 1,982.45 (8.52 శాతం) పాయింట్లు పడిపోయాయి. ఇప్పటికీ ఇవే ఇంట్రా-డే లో రికార్డులు. 2024 జూన్ 4న బీఎస్ఈ నమోదిత సంస్థల మార్కెట్ విలువ రికార్డు స్థాయిలో రూ.31,07,806.27 కోట్లు క్షీణించింది. లోక్‌సభ ఎన్నికల ఫలితాల్లో బీజేపీకి సొంతంగా మెజారిటీ రాకపోవడం మదుపరులను తీవ్రంగా నిరాశపర్చింది. ఆ క్రమంలో నెలకొన్న అమ్మకాల ఒత్తిడే పీకల్లోతు నష్టాల్లో మార్కెట్లను ముంచేసింది. 2020 మార్చి 23న కరోనా కారణంగా లాక్‌డౌన్ విధించడంతో తొలిసారి 13 శాతానికిపైగా సెన్సెక్స్, నిఫ్టీ దిగజారాయి. ఈ ఏడాది మొదలు ఇప్పటిదాకా సెన్సెక్స్ 5,001.11, నిఫ్టీ 1,483.20 పాయింట్లు దిగజారాయి. బీఎస్ఈ నమోదిత కంపెనీల మార్కెట్ విలువ రూ.52,69,445.69 కోట్లు కరిగిపోయింది. సోమవారం ట్రేడింగ్‌లో హిందుస్థాన్ యునీలివర్ మినహా నష్టాల్లోనే ముగిసిన అన్ని సెన్సెక్స్ షేర్లు. టాటా స్టీల్ షేర్ విలువ గరిష్ఠంగా 7.33 శాతం నష్టపోయింది. ఆ తర్వాత ఎల్అండ్‌టీ షేర్ 5.78 శాతం పడిపోయింది. టాటా మోటర్స్, కొటక్ మహీంద్రా బ్యాంక్, మహీంద్రా అండ్ మహీంద్రా, ఇన్ఫోసిస్, యాక్సిస్ బ్యాంక్, ఐసీఐసీఐ బ్యాంక్, హెచ్‌సీఎల్ టెక్నాలజీస్, హెచ్‌డీఎఫ్‌సీ బ్యాంక్ షేర్లు పెద్ద ఎత్తున నష్టాలను మూటగట్టుకున్నాయి. బీఎస్ఈలో నమోదైన స్టాక్స్‌లో 3,515 నష్టపోయాయి. 570 పెరిగితే, 140 యథాతథంగా ఉన్నాయి. ఇక 775 షేర్ల విలువ 52 వారాల కనిష్ఠ స్థాయిని తాకింది. బీఎస్ఈ స్మాల్‌క్యాప్ సూచీ 4.13 శాతం, మిడ్‌క్యాప్ సూచీ 3.46 శాతం చొప్పున నష్టపోయాయి. విదేశీ సంస్థాగత మదుపరులు (ఎఫ్ఐఐ) వేల కోట్ల రూపాయల్లో పెట్టుబడులను వెనుకకు తీసుకుంటున్నారు. చైనా పెంచిన సుంకాలను వెనక్కి తీసుకోకుంటే బుధవారంనుంచి అదనంగా మరో 50 శాతం ప్రతీకార సుంకాలుంటాయని ఆ దేశాన్ని అమెరికా అధ్యక్షుడు ట్రంప్ హెచ్చరించారు.

### శ్రీమంతులకూ తప్పని తిప్పలు

దేశీయ కుబేరులకు 2025 అచ్చిరావడం లేదు. గతేడాది రికార్డు స్థాయిలో దూసుకుపోయిన స్టాక్ మార్కెట్లు నూతన సంవత్సరంలో పాతాళంలోకి పడిపోయాయి. అమెరికా అధ్యక్షుడు డొనాల్డ్ ట్రంప్ వచ్చిన నాటి నుంచి సూచీలు అల్లకల్లోలానికి గురయ్యాయి. ఫలితంగా దేశీయ కుబేరులు లక్ష కోట్లకు పైగా సంపదను కోల్పోయినట్లు బ్లూంబర్గ్ బిలియనీర్ల ఇండెక్స్‌లో వెల్లడించింది. దేశీయ శ్రీమంతుల జాబితాలో అగ్రగామిగా వెలుగొందుతున్న ముకేశ్ అంబానీ, గౌతమ్ అదానీ, శివ్ నాడర్‌ల వేలాది కోట్ల సంపద హరించుకుపోయింది. వీరిలో హెచ్‌సీఎల్ టెక్నాలజీ అధినేత శివ్ నాడర్ అత్యధికంగా రూ.80 వేల కోట్ల పైగా సంపదను కోల్పోయారు. దీంతో ఆయన సంపద 33.4 బిలియన్ డాలర్లకు పరిమితమైంది. అదానీ గ్రూపు చైర్మన్ గౌతమ్ అదానీ 4.45 బిలియన్ డాలర్ల సంప ద హరించుకుపోగా, ముకేశ్ అంబానీ 3.77 బిలియన్ డాలర్ల సంపదను కోల్పోయారు.

# ట్రంప్ టారిఫ్‌తో భారీ నష్టాల్లో భారత స్టాక్ మార్కెట్లు రంగంలోకి దిగిన కేంద్ర ప్రభుత్వం..!



గ్లోబల్ మార్కెట్‌లో ప్రతికూల పవనాలతో దేశీయ మార్కెట్లు భారీ నష్టాల్లో ట్రేడవుతున్నాయి. ఈ క్రమంలో సోమవారం స్టాక్ మార్కెట్‌కు బ్లాక్ మండేగా పేర్కొంటున్నారు. 180కిపైగా దేశాలపై అమెరికా అధ్యక్షుడు డొనాల్డ్ ట్రంప్ ప్రతీకార సుంకాలు ప్రకటించిన విషయం తెలిసిందే. దీనికి ప్రతిగా చైనా.. అమెరికా ఉత్పత్తులపై 34శాతం సుంకాలను విధిస్తున్నట్లు ప్రకటించింది. దాంతో ప్రపంచ దేశాల మధ్య వాణిజ్య యుద్ధం జరుగనుందనే భయాందోళన వ్యక్తమయ్యాయి. దీనికి తోడు విదేశీ ఇన్వెస్టర్లు తమ పెట్టుబడులను భారీగా ఉపసంహరించుకుంటున్నారు. దాంతో మార్కెట్లో భారీగా అమ్మకాలు సాగుతున్నాయి. ట్రంప్ టారిఫ్ తర్వాత కేంద్ర ప్రభుత్వం కూడా యాక్షన్ మోడ్‌లోకి వచ్చింది. ఈ అంశంపై పీఎంవో, పరిశ్రమలు, విదేశాంగ, ఆర్థిక మంత్రిత్వ శాఖల మధ్య చర్చలు జరుగుతున్నాయని సంబంధిత వర్గాలు తెలిపాయి. ఈ అంశంపై ప్రభుత్వం బుధవారం కీలక సమావేశం నిర్వహించబోతున్నది. ఎగుమతిదారులతో పరిశ్రమ మంత్రిత్వ శాఖ ఓ ముఖ్యమైన సమావేశం నిర్వహించే అవకాశం ఉన్నది. ఎగుమతిదారులతో చర్చించిన తర్వాత ప్రభుత్వం కీలక చర్యలు తీసుకునే అవకాశం ఉన్నది. ప్రభుత్వం త్వరలోనే ఎగుమతులకు ప్రోత్సాహక పథకాన్ని అమలు చేసే అవకాశం ఉందని సంబంధిత వర్గాలు పేర్కొంటున్నాయి. బడ్జెట్‌లో ప్రభుత్వం ఈ పథకాన్ని ప్రకటించిన విషయం తెలిసిందే. ఏప్రిల్ 2న ట్రంప్ పలు దేశాలపై ప్రతీకార సుంకాలను ప్రకటించిన తర్వాత.. దాని ప్రభావంపై అంచనా వేసేందుకు కేంద్రం ఓ కమిటీని ఏర్పాటు చేసింది. కేంద్ర వాణిజ్య, పరిశ్రమల శాఖ మంత్రి పీయూష్ గోయల్ నేతృత్వంలో కమిటీ ఏర్పాటైంది. ఈ కమిటీలో నలుగురు మంత్రులు కూడా ఉన్నారు. అమెరికా మార్కెట్‌లోకి వెళ్లే భారతీయ వస్తువులపై ట్రంప్ 26 శాతం సుంకం విధిస్తున్నట్లు ట్రంప్ ప్రకటించారు. కేంద్ర ప్రభుత్వానికి చెందిన ఈ కమిటీ భారత మార్కెట్లపై అమెరికా సుంకాల ప్రభావాన్ని కూడా అంచనా వేయనుంది. టారిఫ్‌ను ఎలా తగ్గించాలనే దానిపై కమిటీ పరిశీలిస్తున్నది. ఇక సోమవారం సెన్సెక్స్ దాదాపు 4వేల పాయింట్ల వరకు పతనమైంది. సెన్సెక్స్ ఉదయం 71,449.94 వద్ద ప్రారంభమైంది. గత సెషన్‌లో 75,364.69 పాయింట్ల ముగిన విషయం తెలిసిందే. సోమవారం మధ్యాహ్నం 12.30 గంటలకు సెన్సెక్స్ 4.28 శాతం వరకు పతనమైంది. నిఫ్టీ సైతం ఒక దశలో వెయ్యి పాయింట్ల వరకు తగ్గింది. సోమవారం భారత స్టాక్ మార్కెట్ భారీ పతనం కారణంగా ఇన్వెస్టర్లు భారీగా నష్టాలను చవిచూశారు. మార్కెట్ ప్రారంభమైన వెంటనే బీఎస్ఈలో లిస్టయిన కంపెనీల మార్కెట్ క్యాప్ రూ.3,86,01,961 లక్షల కోట్లకు పడిపోయింది. శుక్రవారం నాటికి రూ.404,09,600 లక్షల కోట్లుగా ఉండగా.. మార్కెట్ ప్రారంభమైన 10 నిమిషాల్లోనే ఇన్వెస్టర్ల సంపద రూ.18,07,639 కోట్లు ఆవిరైంది.

